సింద్‌బాద్ సాహసయాత్రలు
చిత్రవిచిత్రమైన అనుభవాలు
ఏమా అనుభవాలు? ఏమా సాహసయాత్ర?
వెంటనే కొని చదవండి...
బాలల మనోరంజని బాలరంజని

ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరశంఖారావాలు, ఆంధ్రుల ఆత్మగౌరవ దినపత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

322298

ANDHRA PATRIKA | Simultaneously Published From VIJAYAWADA & HYDERABAD | Regd. H/VJ No. 49

సంపుటం: 77; సంచిక: 121 ఉదయం *** | విజయవాడ బుధవారం 1-8-90 | పుటలు: 8, వెల: రు.1-30 పైసలు

త్వరలో మరో సస్పెన్సు సీరియల్
డా. కొత్త రవీంద్రబాబు
మోహినీ తాండవం!
ఆంధ్రపత్రిక లో
ప్రారంభం

త్వరలో 10 మందికి మంత్రిపదవులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 31 : ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఆగస్టు 7, 8 తేదీల్లో తమ మంత్రివర్గాన్ని విస్తరిస్తారని అభిజ్ఞవర్గాల ద్వారా తెలిసింది. డాక్టర్ రెడ్డి మంత్రివర్గం ఏర్పడి అప్పుడే ఎనిమిది నెలలు ముగిసింది. కాంగ్రెస్ (ఐ) అధిష్టానవర్గం ఆమోదం లాంఛనం కావడం, ఇంతలో తుఫాన్ బీభత్సం, తరువాత ముఖ్యమంత్రి అమెరికా పర్యటన వల్ల మంత్రివర్గ విస్తరణ జరగలేదు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఇప్పుడు రెండు దఫాలుగా మంత్రివర్గాన్ని విస్తరించగలరని తెలుస్తోంది. ప్రస్తుతం మంత్రుల పనిభారం తగ్గించడానికి వారికి కేటాయించిన శాఖలను డాక్టర్ చెన్నారెడ్డి అమెరికా నుండి తిరిగి వచ్చిన వెంటనే తమ అధీనం చేసుకున్నారు. అందువల్ల కార్యభారాన్ని మరికొంతమందికి అప్పగించటానికి ప్రస్తుతం మరో పదిమంది కొత్తవారికి మంత్రివర్గంలో స్థానం కల్పించగలరని రాజకీయ వర్గాలలో చెప్పుకుంటున్నారు.

శాసనమండలి ఏర్పడిన తర్వాత జిల్లాలకు చెందిన కొందరు ప్రముఖ నాయకులకు అందులో ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా మంత్రివర్గాన్ని మరోసారి విస్తరించగలరని తెలుస్తున్నది. రాష్ట్ర శాసనమండలిని ఏర్పాటుకు ఉద్దేశించిన బిల్లు రాజ్యసభ ఇదివరకే ఆమోదించింది. పార్లమెంటు వరాకాల సమావేశాల్లో లోక్‌సభ కూడా ఆ బిల్లును ఆమోదిస్తే శాసన మండలి ఏర్పాటుకు వీలు ఏర్పడుతుంది.

రాష్ట్రంలోని మూడు ప్రాంతాలను అన్ని వర్గాలను సంతృప్తిపరిచే విధంగా ముఖ్యమంత్రి కొత్త వారికి మంత్రివర్గంలో స్థానం కల్పించగలరని అనుకుంటున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలోని వివిధ మురాలను కూడా ఆయన సంతృప్తి పరచవలసి వుంటుంది. అసంతృప్తివాదుల పట్ల కూడా ముఖ్యమంత్రి కఠినవైఖరిని అవలంభించకపోవచ్చని, అందరిని కలుపుకొనిపోయే వైఖరిని అవలంభించగలరని అనుకుంటున్నారు.

డాక్టర్ చెన్నారెడ్డి ఆగస్టు 4, 5 తేదీల్లో బెంగుళూరులో జరిగే జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో పాల్గొన్న అనంతరం కొత్త ఢిల్లీ వెళ్లగలరని, అప్పుడు రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ గురించి ఎ.ఐ.సి.సి. అధ్యక్షుడు శ్రీ రాజీవ్ గాంధితో చర్చించగలరని తెలుస్తోంది.

ఇదిలా వుండగా ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) అధ్యక్ష పదవి కూడా ఖాళీగా వుంది. ముఖ్యమంత్రి స్వదేశానికి తిరిగివచ్చాక ఈ పదవిని భర్తీ చేస్తామని అధిష్టానవర్గం ఇదివరకే ప్రకటించింది.

పి.సి.సి. కొత్త అధ్యక్షుని నియామకం ఆగస్టు 2వ తేదీన జరగగలదని అనుకుంటున్నారు. ముఖ్యమంత్రిని సంప్రదించిన పిదపే ఈనియామకం జరుగుతుంది. ప్రభుత్వం, పి.సి.సి.ల మధ్య సమన్వయం పెంపొందించడానికి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభీష్టం ప్రకారం అధిష్టానవర్గం నడుచుకోగలదని ఇక్కడ రాజకీయ వర్గాలవారు అంటున్నారు.

పి.సి.సి. కొత్త అధ్యక్షుని నియామకంతోపాటు పి.సి.సి. మహిళా విభాగం యువజన విభాగం, అధ్యక్షుల్లో కూడా మార్పు చేయాలని ఎ.ఐ.సి.సి. తలపెట్టినట్లు తెలుస్తోంది. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె. రాజ్యలక్ష్మి పి.సి.సి. మహిళా విభాగం అధ్యక్షురాలిగా నియమించబడటం వివాదాస్పదంగా తయారైంది. పార్టీకి చిరకాలంగా సేవ చేస్తున్న వారికి ఆ పదవి లభించాలని మహిళా కార్యకర్తలు కోరుతున్నారు.

అదే విధంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ పి. సుధీర్‌కుమార్‌పై కూడా ఒక వర్గం అధిష్టానవర్గానికి ఇదివరకే ఫిర్యాదులు చేసింది. ప్రస్తుత ఎన్.ఎస్. యు.ఐ. రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ మహేష్‌కుమార్‌తో సహా పి.సి.సి. అన్ని విభాగాల్లోను, తెలంగాణా ప్రాంతానికి ముఖ్యంగా జంట నగరానికి చెందిన వారు ఎక్కువ మంది నియమించబడటంవల్ల, జిల్లాల్లో వున్నవారు అసంతృప్తి చెందుతున్నారు.

పంజాబ్‌లో 11 మంది వధ

చండీగఢ్, జూలై 31: గతరాత్రి నుండి పంజాబ్‌లో పదకొండు మంది వ్యక్తులు హత్యకు గురయ్యారు. వీరిలో ఇద్దరు ఉగ్రవాదులు, ముగ్గురు రక్షక భటులు ఉన్నారు. వివిధ కాల్పుల సంఘటనల్లో మొత్తం ఏడుగురు పోలీసులు గాయపడ్డారు.

తరన్ తరన్ ప్రాంతంలో ఇద్దరు ఉగ్రవాదులు ఒక గుర్తు తెలియని వ్యక్తిని వధించారు. గతరాత్రి అమర్‌కోట్ ప్రాంతంలో పోలీసుల వాహనంపై ఉగ్రవాదులు దాడి జరిపారు. అయితే పోలీసులు ఎదురుకాల్పులు జరపడంతో వారు పరారయ్యారు. ఈ కాల్పులలో ఎవరూ మరణించలేదు.

ఈ జిల్లాలోనే చాలా గ్రామం వద్ద పోలీసులు ఒక చేతి బాంబును మరొక రాకెట్ ప్రయోగసాధనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

బియ్యం పథకంపై కయ్యానికి సిద్ధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 31: తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు నిర్దేశించి అమలు జరిపిన కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సమాధి చేయాలనే ప్రతిపాదనను తాము తీవ్రంగా ప్రతిఘటిస్తామని, ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోకపోతే ప్రజలను సమీకరించి రాజకీయపరమైన పర్యవసాన్నాలతామని తెలుగుదేశం పార్టీకి చెందిన ముగ్గురు శాసనసభ్యులు హెచ్చరించారు.

శాసనసభలో తెలుగుదేశం పార్టీ ఉన్నత నాయకుడు శ్రీ పి. అశోకగజపతిరాజు, పార్టీ కార్యదర్శి శ్రీ పి. ఇంద్రారెడ్డి, ఎమ్.ఎల్.ఏ. శ్రీ బి. గోపాల కృష్ణారెడ్డి ప్రభృతులు ఈరోజు పత్రికల వారితో మాట్లాడుతూ కిలో రెండు రూపాయల బియ్యం అమలు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

సబ్సిడీ బియ్యం విషయంలో ప్రభుత్వ ప్రతిపాదనను తాము రాజకీయంచేసి లబ్ధిపొందాలనే దురుద్దేశం తమ పార్టీకి లేదని వారు తెలిపారు.

సబ్సిడీ బియ్యం పథకాన్ని నీరుకార్చే విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోకపోతే పేదప్రజలే తగిన విధంగా

(మిగతా 2వ పేజీలో)

పోలీసు కాల్పులపై విచారణ జరపాలి

ఫిబ్లి, జూలై 31: సోర్రూరులో జరిగిన పోలీసు కాల్పులపై ప్రస్తుత హైకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించాలని కర్నాటక అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ డి.బి. చంద్రగౌడ నేడిక్కడ డిమాండ్ చేసారు.

ఖమ్మంజిల్లా కాంగ్రెస్ నాయకులఢిల్లీయాత్ర

ఖమ్మం, జూలై 31 (నవవార్త): మంత్రివర్గ విస్తరణలో ఖమ్మం జిల్లా నుండి శ్రీ జలగం ప్రసాదరావుకు స్థానం కల్పించాలని కాంగ్రెస్ అధిష్టానవర్గాన్ని కోరేవారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జక్కంపూడి సీతారామయ్య నాయకత్వంలో పెక్కు మంది కాంగ్రెస్ నాయకులు బుధవారం నయనమై ఢిల్లీకి వెళుతున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి ప్రజాసన్మాన కార్యక్రమానికి వచ్చిన ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్.కె.ఎల్. భగత్‌ను ఖమ్మంజిల్లా కాంగ్రెస్ నాయకులు కలిసినప్పుడు అక్కడి నుండి ఇతమిద్దమైన సమాధానం రాకపోవడంతో నేరుగా ఎ.ఐ.సి.సి. సి. అధ్యక్షుడు శ్రీ రాజీవ్ గాంధీనే స్వయంగా కలిసి తమ వాణిని విన్పించేందుకు వారు నిర్ణయించుకున్నారు.

జిల్లా కాంగ్రెస్ వాదుల ఢిల్లీ యాత్రలో కొత్తగూడెం శాసనసభ్యుడు శ్రీ వనమా వెంకటేశ్వరరావు కూడా పాల్గొంటున్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో లేనప్పుడు పి.సి.సి. అధ్యక్షునిగా శ్రీ వెంగళరావు పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాతనే పార్టీకి నైరాశ్యం వదిలి పునరుజ్జీవం ప్రారంభమయిందని, ఎన్.టి.ఆర్. ప్రభంజనాన్ని త్రిప్పికొట్టడానికి శ్రీ వెంగళరావు ఆనాడు పూరించిన సమరశంఖమే నిన్నటి పార్లమెంటు, శాసనసభ్యుల ఎన్నికల్లో ఘన విజయానికి నాంది అని, నేడు క్రొత్తగా అధికారంలోకి వచ్చిన శక్తులు స్థానిక సంస్థలు, మున్సిపాలిటీ సహకార ఎన్నికలలో పార్టీని ఉక్కుపిడికిలిలో ఎదిరించి ఓటమిపాలు చేసిన శ్రీ వెంగళరావు, ఆయన తనయుడు శ్రీ ప్రసాదరావు కృషి దేశంలోనే కీర్తిం పబడిందని వారు శ్రీ రాజీవ్ గాంధీకి విన్నవించుకున్నారు.

శాసనసభలో కమ్యూనిస్టు నేతనాయకులిరువురు ఖమ్మంజిల్లా వారే అయినందన, పెరుగుతున్న వారి ప్రాబల్యానికి ఢీటుగా యువ నాయకుడు శ్రీ జలగం ప్రసాదరావుకు మంత్రిపదవి కట్టబెట్టాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు అభిష్టానవర్గాన్ని కోరనున్నారు.

వేతన సవరణలపై మోసగిస్తున్నప్రభుత్వం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 31: ప్రభుత్వం ఉద్యోగులకు గతంలో ఇచ్చిన వేతన స్కేళ్ల సవరణ పథకాలను సక్రమంగా అమలుపరచకుండా, సవ్యంగా ప్రకటించకుండా మోసగిస్తోందని అయితే ఉద్యోగులు ఈ ధోరణికి వ్యతిరేకించి తీరుతారని హైదరాబాద్ ఉద్యోగుల కార్మికుల సమన్వయ సంఘం నైర్మల్య, శ్రీ ఎన్. హరివాధరావు ఒక పత్రికా ప్రకటనలో హెచ్చరించారు. 1986 డిసెంబర్ 27న ఉద్యోగుల సంఘాలు ప్రభుత్వంతో వేతన స్కేళ్ల సవరణలకు సంబంధించి ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోవటం జరిగిందని ఈ ఒప్పందం ప్రకారం 1986 జూలై 1లోపు ఉద్యోగులకు రావలసిన 'బకాయిలు' చెల్లించడంతోపాటు గతంలో ఇచ్చిన పథకాలను మూడునెలల్లో పూర్తిచేయవలసి ఉంటుందని అయితే ఇచ్చిన పథకాలను తీర్చడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమయిందని సమన్వయ సంఘం నాయకులు విమర్శించారు. 1990 ఏప్రిల్ 1నుండి బకాయిలు చెల్లింపులకై జి.ఓ.ను విడుదల చేయటంతో ఉద్యోగులు నాలుగు సంవత్సరాల బకాయిలను వస్తోతారని ఈ విధాన భంగానికి ఉద్యోగులు క్షమించరని సంఘం నాయకులు దుయ్యబట్టారు.

తమ సమస్యల గురించి నర్వీసు వ్యవహారాల కార్యదర్శితో చర్చలు జరిపామని డి.ఎ. బకాయిలను చెల్లించాలని కోరామని సంఘం ప్రకటనలో పేర్కొన్నది.

1970 సంవత్సరంలో 56 రోజుల పాటు ఉద్యోగులు డి.ఎ.చెల్లింపులకోసం పోరాటం జరిపామని అయితే 20ఏళ్ళ తరువాత కూడా డి.ఎ. బకాయిల కొరకు ఉద్యోగులు రోడ్లపై ఉద్యమాలకు దిగాల్సి వస్తోందని ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.

గతంలో 53రోజుల సమ్మె కాలంలో 23 రోజులను స్పెషల్ క్యాజువల్ లీవు క్రింద పరిగణించే విషయంలో గతంలోని ఈ తరహా కొన్ని సంఘటనలను ఉటంకించినప్పటికీ ప్రభుత్వం సమస్యా పరిష్కారానికి ముందుకు రాకపోవటం శోచనీయమని ప్రకటన విమర్శించింది.

కార్యాచరణ సంఘం ఆగస్టు మొదటివారంలో సమావేశమై ఆందోళనా కార్యక్రమాన్ని రూపొందిస్తుందని ప్రకటనలో తెలిపారు.

మాఫీ భారం చెరిసగం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 31: రైతాంగానికి పదిపేలోపు పనాకారరుణాలను కేంద్రంతోపాటు రాష్ట్రం కూడా 50 శాతం ఖర్చును భరించి మాఫీ చేయడానికి సూత్రప్రాయంగా అంగీకరించినట్లు తెలిపింది.

వీరమవ తెలుపుతూనే మాఫీ చేయడానికి కేరళ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రప్రభుత్వాలు అంగీకారం తెలిపినప్పుడు ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అంగీకరించాల్సిన అవసరం ఏర్పడింది.

ఈ రుణాల మాఫీకి సంబంధించి ఖచ్చితమైన నిర్ణయాన్ని తీసుకునేందుకు రాష్ట్రప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. అది ఆరవ తేదీనాటికి ఒక నిర్ణయాన్ని తీసుకుంటుందని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఆ నిర్ణయం మాత్రం రుణాలను మాఫీ చేయలనేదే అయిఉంటుందని తెలిపింది.

వాబార్డ్ నివేదిక మేరకు దక్షిణాదిరాష్ట్రాలయిన తమిళనాడు, కర్నాటక, కేరళ ప్రభుత్వాలు రుణాలను మాఫీ చేయడానికి అంగీకరించినప్పుడు ఇక మాఫీ చేయకుండా ఉంటామా అని ఒక మంత్రి చేసిన వ్యాఖ్య ఇక్కడ గమనార్హం

మాఫీఅదనపుభారం పైచెంగాబాధ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 31 : రైతాంగానికి పదిపేల రూపాయలలోపు రుణాలను కేంద్రంతో కలిసి 50శాతాన్ని భరించి మాఫీ చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడుతుందని, దానిని ఎలాపూడ్చుకోవాలో అర్థం కావడంలేదని సహకారశాఖ మంత్రి శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పచివాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఈ విధంగా అన్నారు.

50 శాతాన్ని భరించి రుణాలను మాఫీ చేసే విషయంపై ఆగస్టు 6వ ఒక నిర్ణయం తీసుకుంటామని శ్రీ రెడ్డి తెలిపారు. బడ్జెట్‌లో దీనికోసం ఎలాంటి కేటాయింపులు లేవని, ఎలా వీటిని సమకూర్చాలనే విషయాన్ని యోచిస్తున్నామని ఆయన చెప్పారు. 1991 మార్చి నెలాఖరులోగా మొదటి వాయిదా కింద 50కోట్ల రూపాయలు రిజర్వ్ బ్యాంకుకు చెల్లించాల్సి వుందని, తెలిపారు. దానిని ఎలా చెల్లించాలో తెలియకుండా వుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం విధించిన మినరల్ సెస్సు కారణంగా ప్రభుత్వానికి రు. 28 కోట్ల ఆదాయం వచ్చేదని, అయితే సిమెంటు పారిశ్రామికవేత్తలు కోర్టుకు వెళ్లి విజయాన్ని సాధించడంతో ఆ ఆదాయం కూడా పోయిందని మంత్రి చెప్పారు. దీనికితోడు తుఫాను వహాయక చర్యలు చేపట్టడంతో ప్రభుత్వంపై భారం మోపెడయిందని ఆయన చెప్పారు. ఇలాంటి పరిస్థితులు ఎదురయినప్పుడు, పొరుగు రాష్ట్రాలు ఎలా ఎదుర్కొంటున్నాయో అధ్యయనం చేసి 6 వ తేదీనాటికి ఒక నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

ఒక ప్రశ్నకు సమాధానం చెపుతూ, దక్షిణాది రాష్ట్రాలయిన కేరళ, తమిళనాడు, కర్నాటకలు రుణాలు మాఫీ విషయంలో నిరసన తెలుపుతూ, మాఫీకి అంగీకరించాయని నాబార్డ్ ఈ విషయాలను పేర్కొన్నదని శ్రీ చెంగారెడ్డి చెప్పారు. ఒరిస్సా, ఆంధ్ర ప్రభుత్వాలు ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆయన తెలిపారు. ఖరీఫ్ పంటలకు గాను రుణాలిచ్చేందుకు సహకార బ్యాంకు నాబార్డ్ నుండి రు. 150 కోట్లు అందాయని, ఖరీఫ్, రబీ సీజన్‌లో రు. 400కోట్లు అందజేయాలనేది తమ లక్ష్యమని ఆయన చెప్పారు. సహకార పదవులను రద్దు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌పై కోర్టులో విచారణ ఇంకా కొనసాగుతున్నదని మంత్రి తెలిపారు.

నన్స్‌నుపరామర్శించిన ములాయం సింగ్

లక్నో, జూలై 31 : ఈనెల 12వ ఇక్కడ ఇద్దరు నన్స్‌పై జరిగిన అత్యాచారానికి నిరసనగా మూసేసిన సెయింట్ మేరీ కాన్వెంట్ స్కూల్‌ను మంగళవారం తెరచినట్లు అధికార్లు ఒక ప్రకటనమ విడుదల చేశారు.

రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ ములాయం సింగ్ యాదవ్ నేడు ఆ పాఠశాలను సందర్శించి ఈ సంఘటనలో నిందితులను పెంటనే అరెస్టు చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో పాఠశాలను తెరవాలనే నిర్ణయం తీసుకున్నారు.

ఇదిలా వుండగా కేసులో నిందితుడైన యమర్‌పాల్ అనే వ్యక్తి కోర్టులో లొంగిపోయాడని మొరాదాబాద్ నుండి వార్తలందాయి.

కర్నాటకలో నేడు క్రైస్తవ విద్యాసంస్థల మూసివేత

బెంగుళూరు, జూలై 31: ఉత్తర ప్రదేశ్‌లోని గుజ్రాలలో ఇద్దరు నన్స్‌ను మానభంగం చేసిన సంఘటనకు నిరసనగా రేపు క్రైస్తవ విద్యాసంస్థలన్నింటినీ మూసివేయాలన్న పిలుపును పాటించి కర్నాటకలోని క్రైస్తవ విద్యాసంస్థలు కూడా రేపు మూసివేయాలని ప్రదేశ్ కాంగ్రెస్(ఐ)లోని మైనారిటీ విభాగం ఒక ప్రకటనలో కోరింది.

గుజ్రాలా సంఘటనకు బాధ్యులైన వారిని పదవులనుంచి తొలగించాలని ఈ కమిటీ యు.పి. ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

'దళ్ సంక్షోభంలో తలదూర్చను'

కరుణానిధి

మద్రాసు, జూలై 31 : ఉపప్రధాని శ్రీ దేవీలాల్ మంత్రివర్గ కేబినెట్ నుండి వైదొలగించాలనే డిమాండు వల్ల జనతాదళ్‌లో ఏర్పడ్డ పరిణామాలు సంక్షోభాన్ని పరిష్కరించడానికి తాను చొరవ ప్రదర్శించదల్చుకోలేదని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. కరుణానిధి మంగళవారం ఇక్కడ విలేకర్లకు తెలియజేశారు.

ఈ సంక్షోభాన్ని పరిష్కరించే సమర్థత ప్రధాని శ్రీ వి.పి.సింగ్‌కు వుందని తాను విశ్వసిస్తున్నట్లు ఆయన తెలిపారు.

రాష్ట్రానికి సంబంధించిన కొన్ని అంశాలపై ప్రధాని శ్రీ సింగ్‌తో చర్చలు జరపడానికి శ్రీ కరుణానిధి మంగళవారం ఢిల్లీ వెళ్లాల్సి వుండగా జనతాదళ్‌లో తలెత్తిన ప్రస్తుత పరిణామాలు దృష్ట్యా తన పర్యటనను రద్దు చేసుకున్నారు.

ఈ అంశాలపై చర్చించడానికి శ్రీ సింగ్‌కు వ్యవధి వుండదని, అంతేకాకుండా తనకు ఆరోగ్యం బాగోలేదని శ్రీ కరుణానిధి తెలిపారు.

ఎల్.టి.టి.ఇ.కి, సైన్యానికి మధ్య జరుగుతున్న ఘర్షణను ఆపడానికి ఎల్.టి.టి.ఇ. అగ్రనాయకుడు వి. ప్రభాకరన్ తనకు లేఖ రాసినట్లు, తాను శ్రీలంక ప్రభుత్వానికి తమిళ జాతీయోద్యమ అధ్యక్షుడు వెదుమరన్‌మ దూతగా పంపడానికి అంగీకరించినట్లు కొలంబో వారపత్రికలో వచ్చిన వార్త అబద్ధమని శ్రీ కరుణానిధి అన్నారు.

'బియ్యం కుంభకోణం' అంటూ ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. నాయకురాలు జయలలిత చేసిన ఆరోపణలు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడానికి కాదని ఆమె వ్రాతపూర్వకంగా చెప్పినంత వరకు ఆమెపై పరువునష్టం దావాను ఉపసంహరించుకునే ప్రసక్తి లేదని ఆయన మరో ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు.

చౌకధర డిపోల ద్వారా రేషన్‌కార్డులు కుటుంబాలకు ఎలా నెలా ఇచ్చే బియ్యం కోటాను పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.

నేరం-నిర్ణయం

బుధవారం

శ్రీ ప్రమోదనామ సం. శ్రావణమాసం శు. దశమి: ప. 1-18, అనూ: సా. 4-28, వర్జ్యం: రా. 10-42 మొదలు 12-29 వరకు

ఒక్కక్షణం

పురోగతిలేని ప్రకాశంజిల్లా రైతాంగం

ఒంగోలు, జూలై 31 (నవ వార్త): ప్రతి ఏటా క్షామ దేవత ఆగ్రహానికి గురయ్యే, ప్రకాశంజిల్లా రైతాంగం ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ప్రతి ఏటా కరువు, కాటకాలతోకొట్టుమిట్టాడే ప్రకాశం జిల్లారైతాంగం వ్యవసాయంపై పెట్టిన పెట్టుబడులకు, ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించక ఆర్థికంగా కృంగిపోతూ, పురోభివృద్ధి సాధించలేకపోతోంది.

జిల్లాలో ప్రధాన ఆహారపంటలు వరి, రాగి, సజ్జ, తొన్న, పొగాకు, మిర్చి, ప్రత్తి, వేరుశెనగలాంటి వ్యాపార పంటలు 50వేల హెక్టార్లలో పండిస్తారు. మొత్తం 26 రకాల పంటలు జిల్లాలో సాగులోఉన్నాయి. 45వేల హెక్టార్ల భూమిలో పశుగ్రాసం పెంచడం పరిపాటి.

ప్రకాశం జిల్లా రైతాంగం పండించే వ్యాపార పంటలలో 'పొగాకు' ప్రధానమైంది. జిల్లాలో 38వేల హెక్టార్ల భూమిలో 32వేల మెట్రిక్ టన్నుల పొగాకును ఉత్పత్తి చేస్తున్నారు. 15వేల మంది పొగాకు రైతులు 11,700 పైగా 'బ్యారెన్లు' కలిగి ఉన్నారు. రాష్ట్రం మొత్తం మీద ఉత్పత్తి కాబడే పొగాకు పంటలో సగభాగం ప్రకాశం జిల్లా నుండే ఉత్పత్తి అవుతోంది.

జిల్లాలోని పొగాకు రైతుల సమస్యలు పరిష్కరించడంలో పాలకవర్గాలు విఫలమయ్యాయి. పొగాకు పంటకు సరైన గిట్టుబాటు ధర లభించక, కనీసం పెట్టుబడి కూడా రాని కారణంగా ఈ ఏడాది పొగాకు రైతు బ్యారన్‌కు రు. 10వేల వరకూ నష్టపోయినట్లు తెలుస్తోంది. గుత్త వ్యాపార వర్గాల వల్లే తాము అప్పులపాలయ్యామంటూ పొగాకు రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రకాశం జిల్లాలో సుమారు 90వేల హెక్టార్ల భూమిలో 19వేల మెట్రిక్ టన్నుల ప్రత్తి ఉత్పత్తి చేస్తున్నారు. ఈ పంట ప్రారంభ దశలో లాభాల బాటలో నడిచినా, గత 6సంవత్సరాలుగా ఉత్పత్తుల శాతం బాగాతగ్గి, గిట్టుబాటు ధరలు కూడా రాని పరిస్థితులను నేడు ప్రత్తి రైతులు ఎదుర్కొంటున్నారు.

తెల్లదోమ, లద్దె పురుగు, ఆకుపచ్చ, శెనగపచ్చ పురుగులు లాంటి క్రిమి, కీటకాలు, ప్రత్తి పంటను ఆశించి, నాశనం చేస్తున్నాయి. అప్పులు చేసి అధికధరలు హెచ్చించి, తెచ్చిన స్వదేశీ, విదేశీ మందులు సైతం క్రిమి కీటకాలను ఏమీ చేయలేకపోవటంతో, ప్రత్తి రైతులు అప్పులపాలై ఆర్థికంగా దివాళ తీస్తున్నారు. గతంలో అప్పుల బాధలు తట్టుకోలేక జిల్లాలో ప్రత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి.

ప్రకృతి ప్రళయ తాండవానికి పండ్ల తోటలు కూడా నష్టం వాటిల్లుతోంది. ప్రతి ఏటా వదిలిపెట్టకుండా వెంటాడే తుఫాన్ తాకిడికి పూత, పిందె, కాయలు రాలిపోతూ పండ్ల తోటలకు తీవ్ర నష్టం సంభవిస్తోంది. ఇటీవల సంభవించిన తుఫాన్ కారణంగా 4 సంవత్సరాల పాటు పెంచిన పండ్లతోటలు పైతం నేలమట్టమయ్యాయి.

ప్రతి ఏటా ఆర్థిక సమస్యలతో సతమతమయ్యే ఈ జిల్లా రైతాంగానికి

(మిగతా 8వ పేజీలో)



చెరువులమరమ్మతులకు 11 లక్షలు అంచనా

ఎర్రగొండపాలెం, జూలై 31: (నవ వార్త): ఇటీవల వచ్చిన తుఫాన్ మూలంగా త్రివురాంతకం, యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాలలోని పంచాయితీరాజ్ చెరువులలో 9 చెరువులకు గండ్లుపడగా, 8 చెరువులు దెబ్బతిన్నాయని వాటి మరమ్మతులకు 11 లక్షల రూపాయల ఆంజనాలతో ప్రతిపాదనలు పంపామని పంచాయితీ రాజ్ డివ్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ నతనారాయణ తెలిపారు.

మండల ప్రజాపరిషత్ కార్యాలయం, కృత్తివెన్ను

ఆర్.సి.నెం.6/87-డి.,తేది20-7-90

టెండరు నోటీసు

కృత్తివెన్ను మండల ప్రజాపరిషత్ యాజమాన్యములోని ప్రాథమిక పాఠశాలలకు మరియు ప్రాథమికోన్నత పాఠశాలలకు కావలసిన ఫర్నీచరు సరఫరా చేయుటకు గాను మండల అభివృద్ధి అధికారి, మండల ప్రజాపరిషత్, కృత్తివెన్ను వారిచే పిలువబడిన టెండర్లు ది. 8-8-1990వ తేది సాయంత్రం 3-00 గంటల లోగా తీసుకొనబడి అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండరు షెడ్యూలు మండల ప్రజాపరిషత్ కార్యాలయం నుండి తేది 7-8-1990న కార్యాలయపు పనివేళలలో పొందవచ్చును.

(సం.) ఐ. జగన్నాధరాజు,
మండల అభివృద్ధి అధికారి.

మండల ప్రజాపరిషత్, బంటుమిల్లి

ఆర్.సి.నెం.228/90, ది.14-7-90

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా, బంటుమిల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయమునకు మరియు వివిధ పాఠశాలలకు కావలసిన స్టేషనరీ సామానులు సరఫరా చేయుటకు పిలువబడిన టెండర్లు ఈ దిగువ సంతకము చేసినవారిచే గాని లేదా వారి అనుమతి పొందిన మరియొకరిచేగాని 8-8-90 మధ్యాహ్నం గం. 4-00 వరకు స్వీకరించబడి అన్నటివరకు హాజరైన టెండర్దారుల సమక్షములో తెరువబడును.

టెండరు డిపాజిట్ రు. 200టు టెండరు షెడ్యూలు ఖరీదు మండల సాధారణ నిధులకు జమచేయవలెను. సేల్స్‌టాక్స్ 1-00 చలానా టెండరు షెడ్యూలుతో జమచేయవలెను. టెండరు నిర్కారణము తెలుపకనే రద్దు చేయుటకు మండల అభివృద్ధి అధికారి వారికి అధికారము కలదు.

ఉత్తర్వులు ఇచ్చిన 10 దినములలో సదరు స్టేషనరీ సరఫరా చేయవలెను. టెండరు షెడ్యూలు ది. 8-8-90 సాయంత్రం గం. 5 వరకు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అమ్మబడును.

(సం.) బొర్రా వెంకటరత్నం,
మండల అభివృద్ధి అధికారి

ఏజంట్లు కావలెను

1991 డీలక్స్ పిరీన్ క్యాలెండర్లు, కీచైయిన్లు, డైరీలకు ఆర్డర్లు సేకరించు ఏజెంట్లు కావలెను. ఆకర్షణీయమైన కమీషన్ Parasakthi Picture Mart, P.B No. 191, Sivakasi-626 189.

ఏజెంట్లు కావలెను

1991 బొమ్మల క్యాలెండర్లు, కీచెయిన్లు, స్టిక్కర్లకు ఆర్డర్లు సేకరించు ఏజంట్లు కావలెను. హెచ్చు కమీషన్, బోనస్. SURESH CALENDARS Post Box No. 230. Sivakasi-626123

వధువు కావలెను

రు.3300/-సంపాదన,165 సెం.మీ.ఎత్తు 34 సం.ల గల అందమైన యెల్లపు కాపు వరునకు అందమైన వధువు కావాలి. కట్నం, కుల ప్రసక్తి లేదు. వివరములకు బాక్స్ నెం. 24 c/o ఆంధ్రపత్రిక, విజయవాడ-3కి వ్రాయండి.

మిలిటరి ఇంజనీరు సర్వీసెస్

ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకై టెండర్లు జారీ చేయుటకు తగిన తరగతికి చెందిన కంట్రాక్టర్ల నుండి గారిసన్ ఇంజనీరు (ఇండెపె) (డాక్ యార్డు మెయింటెనెన్స్) నావల్ డాక్ యార్డు, విశాఖపట్నం-14 వారిచే కోరబడుచున్నది. 1. విశాఖపట్నం, నావల్ డాక్ యార్డు వద్ద బెర్తింగ్ సౌకర్యములు అభివృద్ధిపర్చుటకు 300 KW మొబైల్ రెక్టిఫైర్ సరఫరా చేసి, బిగించి, పరీక్షించి, పని చేయించుటకు 7 ఆగస్టు 90 లోగా దరఖాస్తులు కోరబడుచున్నవి. అంచనా విలువ రు. 9.50 లక్షలు. ధరావత్తు సొమ్ము రు. 12,500/-. 2. విశాఖపట్నం, నావల్ డాక్‌యార్డు వద్ద బెర్తింగ్ సౌకర్యములు అభివృద్ధి పర్చుటకుపుడెన్ కాటమార్న్స్ మరియు స్టీల్ బ్రోవ్సు బిగించి, పరీక్షించి డలివరి యిచ్చుటకు 7 ఆగస్టు 90 లోగా దరఖాస్తులు కొరబడుచున్నవి. అంచనా విలువ రు. 5.00 లక్షలు ధరావత్తు సొమ్ము రు. 7,500/-. వివరములకు 1 ఆగస్టు 1990 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడగలరు.

uavp 683 (904) 90

లైబీరియాలో సైనికరాక్షసానికి 600మంది బలి

మన్రోవియా, జూలై 31: లైబీరియా రాజధాని మన్రోవియాలోని ఒక శరణార్థి శిబిరంపై ప్రభుత్వ దళాలు జరిపిన కాల్పులలో 600మంది మరణించారు. వీరిలో పాచుమంది మహిళలు, బాలలు ఉన్నారు.

గియో, మవో తెగలకు చెందిన దాదాపు 2000మంది శరణార్థులపై సైన్యం కాల్పులు జరిపినట్లు ఈ దాడి నుండి తప్పించుకున్నవారు తెలిపారు. రాజధానిని చుట్టుముట్టిన తిరుగుబాటుదారులలో ఈ రెండు తెగలవారే పాచుమంది ప్రభుత్వ దళాల దాడిలో వందలసంఖ్యలో హతులయింది, వీరే.

చర్చిలో తలదాచుకున్న వారిని బయటికి రానివ్వకుండా సైన్యం చుట్టుముట్టి బుల్లెట్ల వర్షం కురిపించింది ఈ దాడి నుండి బయటపడినవారు చెప్పారు.

ఏవో ప్రశ్నలడగడానికి వారు వచ్చారనుకున్నాం. తీరా వచ్చాక ఊచకోత మొదలుపెట్టారు. జనమంతా ప్రాణభీతితో కేకలు వేస్తూ దాగుకొనడానికి ప్రయత్నించారు. అని ప్రత్యక్ష సాక్షి ఒకరు చెప్పారు ఈ హత్యాకాండ జరిగినప్పుడు తాను చర్చి సైకప్పులలో దాగుకున్నానని అతడు చెప్పారు.

లైబీరియా అధ్యక్షుడు శామ్యూల్ డోక్రాన్ తెగకు చెందిన వ్యక్తి. హత్యాకాండ జరిపిన సైనికులు ఈ తెగకు చెందిన వారే. చర్చి చేలంతా రక్తసిక్తమైపోయింది. శవాలు గుట్టలుగా చిందరవందరగా పడి ఉన్నాయి. రక్తపు మడుగులో మహిళల శవాలు, వారి శవాలమీద పడి ఉన్న బాలల శవాలు ఆ చర్చిలో కనిపించే హృదయవిదారక దృశ్యం. చర్చిపై కప్పు కూడా బుల్లెట్లతో తూట్లు పడిపోయింది.

'రక్షించండి. నా కుమారుడెక్కడ? ప్రజలారా! దయచూపండి. వెళ్ళకండి' అని ఒక స్త్రీ చర్చి మెట్ల మీద పడిపోయి విలపిస్తున్నది. చర్చి అవరణంతా శవాలగుట్టలే. ఈ దృశ్యాన్ని చూసి ప్రజలు నిర్ఘాంతపోతున్నారు.

గాయపడినవారు జాన్ కెన్నెడీ ఆసుపత్రిలో చేరగా సైనికులు వారివెంటే వెళ్లారు. రెడ్‌క్రాస్ నిర్వహణలో ఉన్న ఆరు శిబిరాలలో ఈ చర్చి కూడా ఒకటి. పోయిన సంవత్సరం శరణార్థి శిబిరాలను నిర్వాసులు చేశారేగాని, రక్షణ కల్పించలేకపోతున్నారు.

అమెరికా విమర్శ

వాషింగ్టన్, జూలై 31: వందలాది మంది శరణార్థులను హతమార్చిన లైబీరియా ప్రభుత్వ దళాలను అమెరికా ప్రభుత్వం విమర్శించింది.

అయితే పొరుగున కాపాడటానికి అమెరికా తన సేవలను పంపలేదని ప్రభుత్వం ప్రకటించింది.

లైబీరియా దళాల ఈ ఘాతుకచర్యను అమెరికా తీవ్రంగా ఖండిస్తోందని వైట్‌హౌస్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ స్టీవెన్ పాట్ పేర్కొన్నారు.

పర్వతాలరావు పదవీ విరమణ

హైదరాబాద్, జూలై 31: సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ శ్రీ పర్వతాలరావు వ్యవస్థంలో పదవీ విరమణ చేశారు. ఆయన స్థానంలో ఢిల్లీకి చెందిన ఒక ఉన్నతాధికారిని ప్రెస్లో అసిస్టర్‌గా నియమించడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

చీలికదిశగా అన్నాడిఎమ్‌కె

మద్రాసు, జూలై 31 : ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. లో బహిష్కరణల పర్వం వల్ల చీలిక తప్పనివరయినట్లు కనిపిస్తోంది. కుమారి జయలలితను పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి నుండి తొలగించేందుకు బహిష్కరణకు గురయిన వాయకులంతా మాజీ మంత్రి శ్రీ ఎస్. తిరునవక్కరసు వాయకత్వంలో ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. సాధారణ సంఘ సమావేశాన్ని నిర్వాటుచేయాలని నిర్ణయించారు. తమదే అసలైన ఎ.ఐ.ఎ.డి.ఎం. కె. అని శ్రీ తిరునవక్కరసు ప్రకటించారు. కుమారి జయతో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. పార్టీ పదవిని ఏ ఇతర సీనియర్ వాయకుడు చేపట్టినా తామంగీకరిస్తామని చెప్పారు. పార్టీ సమావేశాన్ని నగరంలోని ఒక హోటల్‌లో నిర్వాటు చేస్తున్నారు. శ్రీ తిరునవక్కరసు, శ్రీ కె. కె. ఎస్. ఎస్. ఆర్. రామచంద్రన్, శ్రీ పి. కుళందవేలుల రాష్ట్రగవర్నర్ శ్రీ ఎస్. ఎస్. బర్నాలను కలిసి సమావేశానికి తగిన రక్షణ కల్పించాలని కోరారు. కిరాయిగుండాలతో సమావేశాన్ని భగ్నం చేయాలని కుమారి జయవర్గం చేసినట్లు తమకు తెలిసిందని గవర్నర్‌కు తెలిపామని శ్రీ తిరునవక్కరసు చెప్పారు.

ఇదిలా ఉండగా, సాధారణ సంఘ సమావేశం పేరుతో బుధవారం పార్టీ ప్రధాన కార్యాలయాన్ని స్వాధీనం చేసుకోవాలని శ్రీ తిరునవక్కరసు ఉద్దేశమని కుమారి జయ ఆరోపించారు. సమావేశం నిర్వాటు చేయడానికి ఆయనకు అధికారమెక్కడిదని ఆమె ప్రశ్నించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి మాత్రమే సమావేశం నిర్వాటుచేస్తారని ఆమె చెప్పారు. బహిష్కృతులకు డబ్బు, మద్దతు నిస్తూ ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ఎ. ఐ. ఎ. డి. ఎం. కె. లో గొడవ సృష్టిస్తున్నారని కుమారి జయ ఆరోపించారు. ఈనెల మొదట్లో పార్టీలోని అసమ్మతివాదులకు కుమారి జయ ఉద్వాసన తెలికారు.

పార్టీ వర్గాలు చేతిలోకి తీసుకోవాలని సీనియర్ నాయకులు శ్రీ తిరునవక్కరసు బహిరంగంగా ఆహ్వానం పంపినా, ఎవరూ ముద్దరు తెలపలేదు. అంతేకాకుండా కుమారి జయలలిత వాయకత్వం నట్ల మళ్లి తమ విశ్వాసాన్ని తెలుపుతూ ప్రకటనలు చేశారు. ప్రత్యక్ష వర్గం నిర్వాటుచేస్తున్న సాధారణ సంఘ సమావేశ స్థలానికి దగ్గర్లో వున్న పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎ. ఐ. ఎ. డి. ఎం. కె. బుధవారం సమావేశాన్ని నిర్వాటుచేసింది.

ప్రజలచే హంతకుని హతం

కావలి, జూలై 31 [నవవార్త] : హత్య చేసి పరారవుతున్న వ్యక్తిని గ్రామస్థులు చుట్టుముట్టి తీవ్రంగా కొట్టడంతో అతడు మరణించాడు.

కావలిమీపంలో జలదంకి గ్రామంలో శుక్రవారం సాయంత్రం రమణయ్య (50) అనే వ్యక్తి హత్యకు గురి అయ్యాడు. కాగా రమణయ్యను కత్తితో పొడిచి లారీ ఎక్కి పారిపోవడానికి ప్రయత్నిస్తున్న కొండయ్య (25)ను కావలి బస్టాండు వద్ద గ్రామస్థులు కొందరు చుట్టుముట్టి చితకబాదడంతో కొండయ్య మరణించినట్లు కావలి డి.ఎస్.పి. శ్రీ హరిరావు శనివారం తెలిపారు. తొలుత కత్తిపోట్లకు గురై మరణించిన రమణయ్య జలదంకి మండలం బ్రాహ్మణక్రాక గ్రామంలో సైన్కాలోలో అటెండర్‌గా పని చేస్తున్నాడు. గ్రామస్థుల చేతిలో మరణించిన కొండయ్య గత కొన్నేళ్ళ క్రితం జలదంకి నుంచి బాపట్ల వెళ్ళి కూలి చేసుకొని జీవించేవాడని తెలిసింది. ఉమ్మడి ఆస్తి విషయంలో చెలరేగిన వివాదమే రమణయ్య హత్యకు కారణమని పోలీసులు తెలిపారు. కావలి డి.ఎస్.పి. శ్రీ వాసుదేవరెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రక్షిత మంచినీటి పథకానికి ప్రతిపాదనలు

కందుకూరు, జూలై 31 (నవవార్త): కందుకూరు డివిజన్ పంచాయతీరాజ్ విభాగంలో సింగరాయకొండ పరిసర 22 గ్రామాలలో బృహత్తర రక్షిత మంచినీటి పథకంక్రింద, మంచినీటి సరఫరా చేయుటకుగాను రు. 36 లక్షల అంచనాలతో ప్రతిపాదనలను వున్నతాధికారులకు పంపినట్లు డివ్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ జి. వెంకటేశ్వర్లు తెలిపారు.

కోడిగ్రుడ్ల ధరలు

విజయవాడ, జూలై 31:

విజయవాడ	56-00
కాకినాడ	58-00
విశాఖపట్నం	58-00

నకిలీ విత్తనాలతో నష్టపోతున్నరైతాంగం

పరుచూరు, జూలై 31 [నవవార్త]: ఈ వంవత్సరం వ్రత్తి, వరి మొదలైన పంటలు బాగా పండగలవని వ్యవసాయ శాస్త్రవేత్తలు అంచనాలు వేస్తుండగా, ప్రముఖ కంపెనీల పేరుతో నకిలీ విత్తనాలు రావటంవల్ల రైతాంగం ఆవేదన పడుతోంది.

గత ఏడాది వ్రత్తి దిగుబడి అధికంగా ఉండటంతో రైతాంగం, వ్రత్తి పంటపై మోజుచూపుతున్నాయి. దీన్ని ఆసరాగా చేసుకొని ప్రముఖ కంపెనీల పేరుతో వ్యాపారస్థులు నకిలీ విత్తనాలు అమ్ముతున్నారు.

ఈ నకిలీ విత్తనాల బెడదను తొలగించాలని రైతాంగం కోరుతోంది.

ఇదిలా వుండగా మాగాణి భూములు వీళ్ళుగా మారటంతో అన్నదాతలు అయోమయంలో పడిపోయారు. పరిమైన మురుగునీటి పారుదల సౌకర్యం లేనందువల్ల వర్షాకాలంలో పొలాలన్నీ ముంపునకు గురి అవుతున్నాయి. దీనికి తోడు గత మే నెలలోని తుఫాను పొలాలను పీడు భూములుగా మార్చివేసింది.

మండలంలోని వాగులుపాలెం, మాతులపాడు, చింతాలగుంటపాలెం, ఉప్పటూరు, పీరన్నపాలెం, పోతుకట్ల రమదాయపాలెం, చెరుకూరు తదితర గ్రామాల్లో మాగాణి భూముల సాగు జరుగుతోంది.

నారుమళ్ళుపోసి వ్యవసాయానికి పనులు ప్రారంభించినప్పటికీ, సాగర్ కాల్వకు మరమ్మత్తు పనులు చేయకపోవటం వల్ల ఆయకట్టు రైతులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో అధికారులు నిమ్మకుమీరినట్లు ఉండటం వల్ల రైతాంగం తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తోంది.

రైతులకు నాణ్యమైన వంగడాలు, సరఫరా చేయాలని పీట్ పొరుదల విషయంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని రైతాంగం విజ్ఞప్తి చేస్తోంది.

వైద్యరంగానికి అధిక మొత్తం కేటాయించాలి

చీరాల, జూలై 31 [నవవార్త] : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్రశాఖ సభ్యులకు ఫ్యామిలీ బెనిఫిట్ పథకాన్ని ప్రవేశపెట్టిందని సంస్థలోని ఆరువేల మంది సభ్యులు దానిలో చేరాలని సంస్థ అధ్యక్షుడు డా. జి. నమరం విజ్ఞప్తి చేశారు.

శ్రీ నమరం చీరాల శాఖ వారు రు. 4.5 లక్షల ఖర్చుతో నిర్మించిన మాతవ ఐ.ఎం. పీ. భవానాన్ని ప్రారంభించారు. భవనానికి ప్రస్తుతం అమెరికాలో ఉంటున్న డా. బి. రాధాకృష్ణ, వారి సతీమణి లక్షరూపాయల విరాళం ఇచ్చారు.

రాష్ట్రప్రభుత్వం వైద్య, ఆరోగ్యం మీద బడ్జెట్‌లో కేవలం 2 శాతం మాత్రమే ఖర్చు చేస్తున్నదని, దక్షిణాది రాష్ట్రమైన కేరళలో ఈ మొత్తం 11 శాతంగా ఉన్నదని, అందుచేత బడ్జెట్‌లో ఎక్కువ మొత్తాలను ఈ వద్దు క్రింద కేటాయించాలని వారు కోరారు. రాష్ట్రంలో 27 వేల మంది డాక్టర్లుంటే 6 వేల మంది మాత్రమే తమ సంఘంలో చేరారని, మిగిలిన వారు కూడా చేరి సంస్థను పటిష్టం చేయాలని ఆయన కోరారు.

సభకు చీరాల శాఖ అధ్యక్షుడు డా. గోరంట్ల మల్బారావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి డా. పుల్లారావు నివేదిక సమర్పించారు.

కంటిమ్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం క్రింద 7గురు డాక్టర్లు వివిధ స్పెషాలిటీల మీద ప్రసంగాలు చేశారు. (వి).

జూదరులకు జరిమానా

పరుచూరు, జూలై 31 (నవవార్త): దేవరపల్లి, పెదగర్లమూడి, పెద్దివారిపాలెం, కొల్లావారిపాలెం, పరుచూరు గ్రామాల్లో ఆకస్మికదాడులను జరిపి 31 మంది జూదరులను కోర్టులో హాజరుపరచినట్లు ఎస్.ఐ. శ్రీ పి.హెచ్. వెంకటేశ్వరరావు తెలిపారు.

గూడెం కౌన్సిల్‌లో వాగ్వివాదం

తాడేపల్లిగూడెం, జూలై 31: (నవవార్త) : అధ్యక్షస్థానంలో వున్న మున్సిపల్ వైస్-చైర్మన్ శ్రీ పాలోలు సత్యనారాయణను అదే పార్టీ (కాంగ్రెస్)కి చెందిన కౌన్సిలర్ వీవీ వీవీ శ్రీ రావుల రామారావు వైస్-చైర్మన్‌ను మాటిమాటికి ప్రశ్నించడంతో కౌన్సిలర్స్ పలు రకాల వ్యాఖ్యానాలు చేశారు. దీనికి వైస్-చైర్మన్ శ్రీ పాలోలు సమాధానమిస్తూ సభ్యులు అనుమతి మేరకు పదవిలో కొనసాగుతున్నాను, చైర్మన్ అనుగ్రహం వల్ల, మీకు చేతనైతే దింపి వేయండి అని అన్నారు. "వస్తే దింపివేసే ఏర్పాటు చేస్తాం" అని రావుల అన్నారు. ఈ వాగ్వివాదంలో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ శ్రీ కరణం అప్పారావు జోక్యం చేసుకొంటూ, అధ్యక్ష స్థానంలో ఉన్న వైస్-చైర్మన్‌ను ఎప్పుడు మీరు దిగిపోతారు అని అడగడం సభా సంప్రదాయం కాదని అన్నారు.

తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ 14, శ్రీ పాలోలు సత్యనారాయణ సూచనకి అధ్యక్షత వహించారు.

సమావేశంలో ఎజెండా చదవడం పూర్తికాగానే వీవీ వీవీ శ్రీ రావుల రామారావు వైస్-చైర్మన్‌ను మాటిమాటి ప్రశ్నించడంతో కౌన్సిలర్స్ పలు రకాల వ్యాఖ్యానాలు చేశారు. దీనికి వైస్-చైర్మన్ శ్రీ పాలోలు సమాధానమిస్తూ సభ్యులు అనుమతి మేరకు పదవిలో కొనసాగుతున్నాను, చైర్మన్ అనుగ్రహం వల్ల, మీకు చేతనైతే దింపి వేయండి అని అన్నారు. "వస్తే దింపివేసే ఏర్పాటు చేస్తాం" అని రావుల అన్నారు. ఈ వాగ్వివాదంలో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ శ్రీ కరణం అప్పారావు జోక్యం చేసుకొంటూ, అధ్యక్ష స్థానంలో ఉన్న వైస్-చైర్మన్‌ను ఎప్పుడు మీరు దిగిపోతారు అని అడగడం సభా సంప్రదాయం కాదని అన్నారు.

తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ 14, 15 అంశాలపై శ్రీ ముదుమారి రామసీత మాట్లాడుతూ, మున్సిపల్ నిధులు లేవంటూనే, మున్సిపల్ గెస్టుహౌస్‌కు ఎయిర్ కండిషన్‌డ్‌కు పదివేలు రూపాయలు ఖర్చు పెట్టడంపై వివరణ అడగగా, తనకు ఆ విషయం తెలియదని, చైర్మన్‌గారు పెట్టారని అందువల్ల ఆమోదిస్తున్నాం అని సమాధానం ఇచ్చారు.

కౌన్సిల్‌లో ప్రతిపక్ష నాయకులు శ్రీ గొర్రెల తాతయ్య మాట్లాడుతూ, రెండవ టౌన్‌లో డ్రెయిన్‌లు త్రవ్వాలని, చెత్త కూడా ఎత్తి వేయాలని చెప్పారు.

కమీషనర్ శ్రీ ఎ.వి. సుబ్బారావు డ్రెయిన్స్ త్రవ్విస్తామని హామీ నిచ్చారు. సమావేశంలో ఎజెండాలోని అన్ని అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది.

రక్తపు మడుగులో యువజంట మృతదేహాలు

రాజమండ్రి, జూలై 31:: మూడు సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్న కోరుకొండకు చెందిన యువజంట మృతదేహాలు ఆదివారం రక్తపుమడుగులో వగ్నంగా పడివున్నాయి.

వారి ఇంటి తలుపును పొలమనిషి ఎంతసేపు కొట్టినా ఎవరూ తీయకపోవడంతో అతనికి అనుమానం వచ్చి పోలీసులకు తెలియపరిచాడు. పోలీసులు తలుపులు పగులగొట్టి లోపలకు వచ్చి చూడగా ఆ యువజంట రక్తపు మడుగులో నిర్జీవంగా పడి ఉండటం గమనించారు.

భర్త మల్లిఖార్జునరావు ఛాతిపై, కత్తిపోట్లు, భార్య పార్వతి శరీరంపై 37 కత్తిపోట్లు ఉన్నాయి. హత్య చేయడానికి ఉపయోగించబడిన కత్తి కూడా అక్కడే పడి ఉంది. భర్త మల్లిఖార్జునరావే తన భార్య పార్వతిని హత్యచేసి ఆ తరువాత కత్తితోపొడుచుకుని ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు.

జగన్నాధపురంలో అగ్నిప్రమాదం

తాడేపల్లిగూడెం, జూలై 31: (నవవార్త) : రూరల్ మండలంలోని జగన్నాధపురం గ్రామంలో 53 ఇళ్లు దగ్ధం అయి, 103 కుటుంబాలు నిరాశ్రయులైనారు. రు. 3 లక్షల మేరకు ఆస్తినష్టం సంభవించినట్లు అగ్నిమాపక అధికారి శ్రీ పి. వేంకటేశ్వరరావు తెలిపారు. దగ్ధం అయిన ఇళ్లలో 2 పెంకుటిళ్లు కూడా వున్నాయి.

సూతన బస్సుసర్వీస్

రాజంపేట, జూలై 31: రాజంపేట పరిసరాలలోని పల్లెవాసుల సౌకర్యార్థం, రాజంపేట నుండి పత్తిబాడుకు ఒక అర్టీసి మాతవ బస్సు సర్వీసును ప్రారంభించామని రాజంపేట డిపో అధికారులు తెలిపారు. (కం)

ప్రజాపత్రిక

బుధవారం
1-8-1990
గంటల పంచాంగం

శ్రీ ప్రమోదనామ సం. శ్రావణమాసం, శు. దశమి : బుధవారం.

1990 సంవత్సరం ఆగస్టు 1, బుధవారం. బుధ: శు. దశమి : వ. 1-18, అమా : సా. 4-28, వర్జ్యం : రా. 10-42 మొదలు 12-29 వరకు.

1990 సంవత్సరం ఆగస్టు 2, గురువారం, గురు: శు.ఏకాదశి: వ. 3-28, జ్యేష్ఠ, సా. 7-11.

వర్జ్యం: రా. 3-58 మొదలు 5-43 వరకు.

మేషం : పత్రికాధిపతులకు, రాజకీయవాదులకు, పెద్ద వ్యాపారమందు నిమగ్నులగువారికి సదవకాశాలు, ఆరోగ్యలోపం రాదు.

వృషభం : పత్రికా రంగాన అనుభవమున్నదా? పత్రికాధినేతలా? వుత్తక విక్రేతలా? ధన లబ్ధిగల దినం. గ్రహించాలి. ఆదాయ లోపంలేదు.

మిధునం : కళాసాహితి రంగాభివృద్ధికై చేసిన యత్నాలు సానుకూలమవుతాయి. ధనలబ్ధి చెప్పదగిన ముఖ్యాంశం. ఆరోగ్య వృద్ధి.

కర్కాటకం : రాశియందు స్థితులైన గ్రహాలు, ముఖ్యంగా 'గురు'ని గమనించాలి. అనవసరపు చిక్కులుంటాయి, గ్రహించి మెలగటం లోకన్యాయం.

సింహం : విరోధి వర్గమున్నది. గమనించాలి. బహు జాగరూకత వహించటం శ్రేయం. కళారంగాన, చలనచిత్రరంగాన సదవకాశాలు.

కన్య : ధనవంతుల స్నేహం లాభప్రదం. ముఖ్యంగా ఈ దినాన మీనరాశి వారికి ఆరోగ్యమందు జాగరూకత వహించాలి. 'శని' గ్రహపూజ మేలు.

తుల : పదిమందిలో ప్రతిష్ఠ, కళాసాహితి రంగానుకూలం, సహకారంగాన అనుకూలం. వ్యవహార రీత్యా అనుకూలం. ధనవృద్ధి, గ్రహించాలి.

వృశ్చికం : అధికంగా చేసిన యత్నాలు సఫలం కాగలవు. బంధుమిత్ర సమాగమున్నది. ఇంట శుభ వ్యవహారాల గూర్చి చర్చలు, ఏమైనా 'శని' బాధ తప్పదు.

ధనుస్సు : అధికారుల సహాయమున్నది. సభా గౌరవమున్నది. రాజకీయాలందు అనుకూలం. విద్యావేత్తల సహాయం, కళారంగాన ప్రసిద్ధి. ఆరోగ్య సిద్ధి. ధనాగమనం, గ్రహించాలి.

మకరం : గురుడు అనుకూలుడు. ధనరీత్యా లోపం లేదు. ఆరోగ్య లోపాన్ని మాత్రం ఎలా సర్దుబాటు చేసుకుంటారు. విద్యావిషయంగా చేసిన యత్నాలు లాభదాయకం.

కుంభం : పెద్దల వలన ఏదో మేలు చేకూరనున్నది. ఆదాయ వృద్ధి, ఆరోగ్య వృద్ధి, అనేక మార్గాల పోయిగా ఉండటం గమనింపదగిన అంశం. గ్రహించాలి. రాజకీయరంగాన సదవకాశాలు.

మీనం : బహాదూరాన్నుండిగాని, విదేశాలనుండిగాని బంధుమిత్రులు రానున్నారు. అతిథి అభ్యాగతులను ఆదరించవలసిన సమయం, గ్రహించండి.

-విద్వాన్ కోటనత్యరంగయ్యశాస్త్రి

వ్యవసాయధరలవిధానంపునర్వ్యవస్థీకరణ

న్యూఢిల్లీ, జూలై 31 (నవవార్త): వ్యవసాయ ధరల విధానం పునర్వ్యవస్థీకరించమన్నట్టు ఉపప్రధాని శ్రీ దేవీలాల్ నేడు ఇక్కడ వ్యవసాయ పరిశోధన భారతీయ మండలి సమావేశంలో తెలియజేశారు.

పండ్లు, వ్యవసాయోత్పత్తుల ధరల స్థిరీకరణ ద్వారా ఇది సాధ్యం కాగలదని ఆయన వివరించారు.

వ్యవసాయ పరిశోధనా భారతీయ మండలి ప్రత్యేక తపాలా బిళ్ల, ప్రచురణలను శ్రీ దేవీలాల్ ఆవిష్కరించారు.

వ్యవసాయానికి పరిశ్రమల ప్రతిపత్తి

వ్యవసాయరంగానికి వ్యతిరేకమైన పక్షపాత వైఖరి, తరిగిపోవాలి అంటే వ్యవసాయానికి లాంఛనంగా పరిశ్రమ ప్రతిపత్తిని కల్పించాలని కర్నాటక గవర్నరు శ్రీ రామకృష్ణహెగ్డే అధ్యక్షతను, వ్యవసాయం గురించి నిర్వాటయిన ఉన్నత అధికార కమిటీ నిన్న సిఫార్సు చేసింది.

పరిశ్రమకు కల్పించే సౌకర్యాలు, ప్రోత్సాహాలు వ్యవసాయానికి సమకూర్చటం జరిగితే "అటువంటి ప్రతిపత్తిని, వ్యవసాయానికి లాంఛనప్రాయంగా ఇచ్చినా ఇవ్వకపోయినా బాధలేదు" అని కూడా ఆ కమిటీ తన ఆరారు పేజీల నివేదికలో పేర్కొన్నది. ఈ నివేదిక సోమవారంనాడు ఉపప్రధాని, వ్యవసాయమంత్రి అయిన శ్రీ దేవీలాల్‌కు శ్రీ సింగ్ అందచేశారు.

రాగల పదిహేను నిళ్ళలో భారత వ్యవసాయ ఉత్పత్తిని ద్విగుణీకృతం చేయాలని, "చెప్పతగిన మేరకు గ్రామీణ జనసామాన్యం పేదరికాన్ని తగ్గించాలి అంటే ఇది చాలా అగత్యం" అని కమిటీ సూచించింది.

భారత్‌లో పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక వ్యత్యాసాలు తగ్గించటానికి, అత్యధిక నిశ్చయం, శీఘ్రం, అతిక్కువ వ్యయంతో అత్యంత ప్రయోజనం సాధించగల్గుటకు అనువైన మార్గం ఇంతవరకు సమగ్రంగా ప్రయోజనం రాబట్టకుండా వుంచిన విస్తారమైన వ్యవసాయ వనరులను ఉపయోగంలోని తేవటం మాత్రమే అని ఆ కమిటీ వివరం చేసింది.

సిఫార్సు చేసినట్లు 15 నిళ్ళలో వ్యవసాయోత్పత్తి ద్విగుణీకృతం కావాలి అంటే వ్యవసాయంలో సగటు వార్షిక పెరుగుదల రేటు, 4.7 శాతం పెంచాలని అంచనా వేయబడింది.

ఇందు నిమిత్తం వ్యవసాయరంగంలో సమకూర్చటం జరుగవలసిన పెట్టుబడిని చెప్పతగినంతగా పెంచవలసి వుందని, కమిటీ పేర్కొన్నది. "ఈ లక్ష్యం నెరవేరక పోతే, మిగతా ప్రణాళిక అంతా గ్రామాలలో మన జనాభాలో మూడు వంతుల మందికి ఏ మాత్రం ప్రయోజనం కల్గించలేదు" అని కమిటీ స్పష్టీకరించింది.

కయ్యానికి సిద్ధం

(1వ పేజీ తరువాయి)

బుద్ధి చెబుతారని వారు తెలిపారు.

పేదప్రజలకు ప్రధానంగా పారిజనులు, గిరిజనులు, అల్పాదాయవర్గాలవారికి ప్రవేశపెట్టిన రెండు రూపాయల సబ్సిడీ బియ్యం పథకం యథావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు.

పేదాదికి ఆరువేల రూపాయిల లోపు ఆదాయం గల వారికి ఈ పథకాన్ని తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, రాష్ట్రంలో దాదాపు 96 లక్షల కుటుంబాల వారు ఈ పథకంవల్ల ప్రయోజనం పొందుతున్నారనీ వారు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ గత సవంబరులో జరిగిన ఎన్నికలలో కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని అమలు జరుపుతామని ప్రకటించిందని, ఎన్నికల ప్రణాళికలో కూడా ఈ అంశాన్ని ఆ పార్టీ పేర్కొన్నదని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు.

జులై 25న తాష్కెంట్‌లోని శాస్త్రి పీఠిలోగల స్వర్గీయ లాల్‌బహదూర్‌శాస్త్రి విగ్రహంముందు పుష్పమాలలు వుంచి శ్రద్ధాంజలి ఘటిస్తున్న ప్రధాని శ్రీ వి.పి. సింగ్, ఆయన సతీమణి శ్రీమతి సీతాకుమారి.

మయన్మార్ ప్రజాప్రతినిధులకు అధికారం అప్పగించండి

న్యూఢిల్లీ, జులై 31: ఎన్నిక అయిన ప్రజాప్రతినిధులకు ఏమాత్రం జాడ లేకుండా అధికారాన్ని శాంతియుతంగా అప్పగించవలసినదిగా మయన్మార్ (అంటే ఇదివరకటి బర్మా) సైనిక అధికార్లకు భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ సలహా సంప్రతింపుల సంఘం సోమవారం విజ్ఞప్తి చేసింది.

విదేశాంగమంత్రి శ్రీ ఇందర్‌కుమార్ గుజ్రాల్ అధ్యక్షతన సమావేశమైన్న యీ సలహా సంప్రతింపుల సంఘం, ఈ సమస్యను ఐ.రా. సమితిలోను, తదితర అంతర్జాతీయ వేదికలలోను లేవనెత్తవలసినదని ఒక తీర్మానం ద్వారా భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

మయన్మార్‌లో మేలో జరిగిన ఎన్నికలలో, ప్రజాస్వామ్య శక్తులు ఘన విజయం సాధించినప్పటికీ సైనికపాలకులు అధికారాన్ని దత్తు చేయటానికి గానీ, వంచుకొనేందుకు గానీ సుముఖంగా లేరనే అభిప్రాయం అంతర్జాతీయ సమాజంలో బలపడుతున్నదని, సభ్యులకు శ్రీ గుజ్రాల్ తెలియజేశారు.

మయన్మార్ ప్రజలు చూపిన ధైర్యస్థయిర్యాలకు, ప్రజాస్వామ్యంలో వారి విశ్వాసాన్ని పునః ప్రకటించినందుకు వారిని పై తీర్మానం అభినందించింది. ప్రజాస్వామ్య ఉద్యమ నాయకులను, నిరవధికంగా నిర్బంధంలో వుంచుతున్నందుకు తీవ్ర కలతను, ఆందోళనను తీర్మానం వ్యక్తం చేసింది.

శ్రీమతి ఆంగ్ సాన్‌సూక్యీ పార్టీ అయిన "నేషనల్ లీగ్‌ఫర్ డెమోక్రసీ" బ్రహ్మాండమైన మెజారిటీ సాధించినందుకు, ఆమెను అభినందిస్తూ నిర్బంధం నుంచి ఆమెను ఇతర నాయకులను తక్షణమే విడుదల చెయ్యాలనీ, తీర్మానం సైనిక పాలకులను విజ్ఞప్తి చేసింది.

మయన్మార్, భారత్‌లో సుదృఢంగా వ్రేళ్ళు పాతుకున్న మంచి ఇరుగు పొరుగు దేశం అనే అంశం తీర్మానం గమనిస్తూ, ఆ దేశ ప్రజలు ప్రజాస్వామ్య స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం సాగిస్తున్న పోరాటానికి సంపూర్ణమైన "గట్టి మద్దతును" వ్యక్తం చేసింది.

లోగడ శ్రీలంకకు భారత సేనలను పంపించడం జరిగిన అంశంలోని యోగ్యతా యోగ్యతలు ఏవయినా, శ్రీలంక ఆంతరంగిక వ్యవహారంలో భారత్ జోక్యం చేసుకునే ప్రశ్న లేదని శ్రీగుజ్రాల్ సమావేశం జరిపిన చర్చలో పునః ప్రకటించారు.

అయితే, తమ ప్రభుత్వం, శ్రీలంక తమిళుల భవితవ్యంపై రాజీవ్- జయవర్ధనే ఒప్పందం, వారి న్యాయమైన ఆకాంక్షల పరిపూర్తికి సుదృఢ ప్రాతిపదికగా ఇంకా కొనసాగగలదనే నమ్ముతున్నదని, విదేశాంగమంత్రి వాక్కొచ్చారు.

అయితే భారత భూభాగం నుంచి ఒక పొరుగు దేశంకి వ్యతిరేకమైన వేర్పాటువాద కార్యకలాపాలను భారత్ ఎప్పటికీ బలపరచజాలదని శ్రీ గుజ్రాల్ స్పష్టం చేశారు.

బాధితులుగా వుంటున్న ప్రజలకు, మానవరాహిత్య సహజమైన సహాయం అందించటానికి భారత్ సాయశక్తులా ప్రయత్నించగలదని కూడావిదేశంగ్ మంత్రి వక్కాణించారు.

శ్రీలంకలో ప్రస్తుత హింసాకాండ బాధిత తమిళ ప్రజలకు, ప్రస్తుతం సాగే దౌరణికి భిన్నంగా, సహాయ శిబిరాలను శ్రీలంకలో ఏర్పాటు చేయగలమని, శ్రీలంక ప్రభుత్వం భారత్‌కు, శరణార్థుల సమస్యలకు బాధ్యత, జవాబుదారీ వహించె అంతర్జాతీయ ఏజెన్సీలకు, వాటి ఇచ్చిందని సభ్యులకు మంత్రి తెల్పారు.

ఓ.ఐ.సి.లో కాశ్మీర్ సమస్య ప్రస్తావన దౌత్యవైఫల్య సూచనకాదు

కెయిరోలో ప్రస్తుతం జరిగే ఇస్లామిక్ మహాసభ వ్యవస్థ- ఓ.ఐ.సి. దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం గురించి చెబుతూ ఓ.ఐ సి. సంపూర్ణ సమావేశాలలో కాశ్మీర్ సమస్యపై చర్చించరాదని నిర్ణయించారని ఈ సలహా సంప్రదింపుల సంఘం సభ్యులకు తెలియజేశారు.

ఆ సమస్య కేవలం మంత్రిత్వ స్థాయి సమావేశాలకే పరిమితం చేయబడుతుందనీ, అటువంటి సమావేశాలలో భారత్ వైఖరి పార్టించే అనేక దేశాలు అరమరికలు లేకుండా సూటిగా వాస్తవ వైఖరిలో పార్టించే అనేక దేశాలు అరమరికలు లేకుండా సూటిగా వాస్తవ వైఖరిలో మాట్లాడటానికి వీలు కాగలదనీ శ్రీగుజ్రాల్ చెప్పారు.

భారత ప్రత్యేక దూతలు సంప్రతించిన ఓ.ఐ.సి. సభ్య దేశాలు అనేకం, భారత వైఖరిపై సదవగాహన వ్యక్తం చేశాయని, సభ్యులకు శ్రీ గుజ్రాల్ చెప్పారు.

ఓ.ఐ.సి.లో కాశ్మీర్ సమస్య ప్రస్తావించబడినంత మాత్రం చేత, భారత దౌత్యనీతి విఫలం అయినట్లు కిజ్ఞాపిని మంత్రి పేర్కొన్నారు.

వెంకయ్యకుటుంబానికి పదివేల పరిహారం

బందరు, జూలై 31(నవవార్త): కృష్ణాజిల్లా చందర్లపాడు మండలం పాతబెల్లంకొండవారిపాలెంలో హత్యకు గురికాబడ్డ వీరవెంకయ్య కుటుంబానికి ఎక్సుగ్రేషియా క్రింద జిల్లా కలెక్టర్ శ్రీ రాజీవ్‌శర్మ రు. 10 వేలు ప్రకటించారు.

శ్రీ వీరవెంకయ్య అనే హరిజనుణ్ణి అగ్రవర్ణాలు హత్యచేసి, హరిజనుల మీద దాడి జరిపినట్లు, పలువురు గాయాలకు లోనయినట్లు వార్త హారకులకు యిదివరకే అందించాం.

పనిచేయని కాంట్రాక్టర్లపై చర్య: మున్సిపల్ కౌన్సిల్ నిర్ణయం

ఏలూరు, జూలై 31 : మున్సిపల్ పనులు రెండుర్లు పొంది సకాలంలో పని ప్రారంభించని కాంట్రాక్టర్లపై చర్య తీసుకోవాలని ఏలూరు మున్సిపల్ కౌన్సిల్ నిర్ణయించింది.

చైర్‌పర్సన్ శ్రీమతి మోతే త్రివుర్రమందరి అధ్యక్షతన సోమవారం సాయంత్రం జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఈమేరకు తీర్మానించారు.

కొందరు కాంట్రాక్టర్లు అగ్రిమెంట్ చేసి మూడు ఏళ్ళు అవుతున్నా పనులు చేయలేదనీ, అలాంటి వారి డిపాజిట్లు పర్‌ఫెట్ చేయాలని ఇన్‌ఛార్జి ఇంజనీర్ శ్రీ ప్రభులింగం చేసిన ప్రతిపాదనను వాయిదా వేస్తూ మొత్తం అలాంటి కంట్రాక్టర్లను పిలిపించి వారితో మాట్లాడి పాటవేయటం చేపట్టకపోతే వారి వైఖరిపై సమీక్ష, తిరిగి పార్టీ పనులు ఇవ్వ... "బ్లాక్ లిస్టు"లో పెట్టాలని పలువురు సభ్యులు సూచించారు.

ఆక్రమణలు తొలగించండి

తమ వార్డులో గత మూడుఏళ్లగా పెరుగుతున్న అక్రమ ఆక్రమణలను తొలగించాలని కౌన్సిలరు శ్రీ రాళ్లపల్లి సూర్యనారాయణ కోరారు.

ఈ ఆక్రమణలు వెంటనే తొలగించకపోతే టౌన్ ప్లానింగ్ శాఖవారిపై చర్య తీసుకోవాలన్నారు.

వెంటనే టెలిఫోన్ వార్జీలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించింది.

రెండుసార్లు ఉత్తరాలు బట్వాడా సౌకర్యం నిలిపివేయరాదని పోస్టల్ శాఖను కోరుతూ కౌన్సిల్ తీర్మానించింది. (వి)

15 మంది అరెస్టు

ఏలూరు, జూలై 31 : ఇక్కడ వనంతమహల్ వద్ద గత వారంలో ఇరువర్గాలమధ్య జరిగిన ఘర్షణ జరిగిన సందర్భంగా 15 మంది మోటారు పని వారలను, పదిమంది రిక్షా కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. (వి)

ప్రణాళికామండలి సమావేశం వాయిదా

ఏలూరు, జూలై 31 : పశ్చిమగోదావరి జిల్లా ప్రణాళిక అభివృద్ధి మండలి సమావేశం 31వ తేదీన జరుగవలసివుండగా, వాయిదా పడినట్లు జిల్లా కలెక్టరు ఓ. ప్రకటనలో తెలిపారు. (వి)

సోవియెట్ ఆర్థికవ్యవస్థ అస్తవ్యస్త స్థితి

మాస్కో, జూలై 31: జనవరి నుంచి జూన్ వరకు సోవియెట్ ఆర్థిక వ్యవస్థ అథః పాతాళానికి పడిపోయినట్లుగా దిగనాసిల్లిపోయింది. కార్మికులు సాధించిన ఉత్పత్తి తగ్గిపోయింది. కాని వారికి ఆ తగ్గిన ఉత్పత్తికే ఎక్కువ రూబుల్స్ చెల్లించవలసిన పరిస్థితి ఏర్పడింది. కాగా, బంగాళాదుంపలు తదితర కొరత వస్తువులకు కార్మికులు పెచ్చు ధరలు చెల్లించవలసి వచ్చింది, అని ఇక్కడ విడుదల అయిన గణాంక వివరాలనుబట్టి తెలియవచ్చింది.

1989 ప్రథమార్థంతో పోల్చగా, కార్మిక ఉత్పాదన 1.5 శాతంతగ్గింది. గిరిజన జాతియ ఉత్పత్తి 1శాతం తగ్గింది.

అయితే, ప్రభుత్వం 9శాతం ఎక్కువగా రూబుల్స్ ముద్రించింది. పారిశ్రామిక, సర్వీస్ కార్మికులకు సగటు వేతనం 236 రూబుల్స్ (అధికారిక రేటు ప్రకారం 407 డాలర్లు) నుంచి 257 రూబుల్స్ (443 డాలర్లు)కు పెరిగింది. ఈ విషయాలు, అధికార వార్తాపత్రికలలో విన్న ప్రచురితం అయిన సంవత్సర ప్రథమార్థ ఆర్థిక నివేదికలో ఉన్నాయి. మాంసం తక్కువగా వుంది. కూరగాయలు సరిగా దొరకడం లేదు. బంగాళాదుంప ధర 10శాతం పెరిగింది. పండ్లవేల 14శాతం, కూరగాయల ధర 9శాతం పెరిగిపోయినై. మొత్తంపై వినిమయదార్లు మౌలిక వస్తువులకు, సర్వీస్‌లకు 14.2 శాతం ఎక్కువగా ఖర్చు చేశారు.

వినిమయదార్ల మార్కెట్‌లో, వారి స్థితిని మరీ జటిలం చేసేట్లుగా ఉత్పత్తి జరిగిన దానితో పోల్చి చూస్తే, కార్మికులకు చెల్లించింది ఎక్కువగా ఉంది అని టాస్ వార్తాసంస్థ తెల్పుతున్నది. వినిమయ వస్తువుల ధరలు సర్వీసే ధరలు పెరగడం కొనసాగుతున్నది. రూబుల్ కొనుగోలు శక్తి తరిగిపోయింది. విదేశీ వాణిజ్యం నిల్వ పరిస్థితి ప్రతికూలంగానే కొనసాగుతున్నది

ఈ సంవత్సరం బడ్జెట్ లోటు, సుమారు 60 బిలియన్ రూబుల్స్ (103 బిలియన్ డాలర్లు) మేరకు ఉంటుందని అంచనా. ప్రభుత్వ కంట్రోల్డ్ ధరలను పెంచవలసి ఉంటుందని అధ్యక్షుడు గోర్బచేవ్, ప్రధాని రిజ్‌కోవ్ గుర్తించారు.

ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వ భారీ కంట్రోలు నుంచి విముక్తం అయ్యేట్లు చేయటానికి ఉత్పత్తులను సక్రమంగా ఉండేట్లు చేయటానికి చర్యలు ప్రారంభించగలమని శ్రీ గోర్బచేవ్, శ్రీ రిజ్‌కోవ్ వాగ్దానం చేశారు.

తనయునిలాతావూతప్పకోకతప్పదా!

నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఒక ప్రభుత్వంకాదు. జనతాదల్ పార్టీ ఒకపార్టీకాదు అన్నాడు దేవీలాల్ ఒక ప్రముఖపాత్రికేయుడు. ఆ మాట అక్షరాలా నిజమని రోజురోజుకీ రుజువౌతున్నది. ఉప ప్రధాని శ్రీ దేవీలాల్ మంత్రివర్గ సహచరులు ఇద్దరిపై చేసిన ఆరోపణలకు సంబంధించి కేంద్రమంత్రి మండలి రాజకీయ వ్యవహారాల సంఘం కానీ, ఆ తరువాత జరిగిన మంత్రిమండలి సమావేశంగానీ ఒక నిర్ణయానికిరాలేకపోయింది. ప్రభుత్వంలో ఒక బాధ్యతగల వ్యక్తి అవినీతికి సంబంధించిన ఆరోపణ బహిరంగంగా చేసినప్పుడు ఆ ఆరోపణలోని నిజానిజాలను క్షణాలపైన తేల్చి నిజమైతే ఆరోపణలకు గురియైన వారినీ, అర్హులైతే ఆరోపణలు చేసినవారినీ పదవినుంచి తప్పించటం ప్రధాని కర్తవ్యం. ఆరోపణలకు గురి అయిన వారూ ఆరోపణలు చేసినవారూ ప్రభుత్వంలో బాధ్యతగల వారు కాబట్టి నిజానిజాలను క్షణాల మీద తేల్చటం సాధ్యంకాదనుకుంటే అవి తేలేవరకూ వారినీ, వీరినికూడా పదవులకు దూరంగా వుంచి దర్యాప్తుకు పూనుకోవటం సమంజసం. ఈ రెంటిలో ఏదీ జరుగనప్పుడు ప్రభుత్వం ప్రతిష్ఠ దిగజారటం తథ్యం. ప్రభుత్వం అస్తవ్యస్తితికి చేరుకున్న తరుణంలోనైతం ప్రధాని తనవేపు సంబంధంలేనట్లు ఈ వ్యవహారాన్ని మంత్రిమండలికి వదిలించి వీరే తేల్చండనటం ఆయన దృష్టిలో ప్రజాస్వామ్యం అయితే కావచ్చు కాని ప్రజల దృష్టిలో అసమర్థతే అవుతుంది. దేవీలాల్‌ను సమర్థించనివారు సైతం "ప్రధానికి చెప్పముకలేదు" అని ఉపప్రధాని అన్న మాటలు నిజమేనని అనుకుంటే ఆశ్చర్యపడాల్సిన అవసరంలేదు.

మేహంలో ఇండిపెండెంట్ అభ్యర్థి అమీర్‌సింగ్ హత్యతో చౌతాలాకు సంబంధంవుందని ఆరోపణ వచ్చింది. ఆయన హత్య చేస్తుండగా చూచినవారులేరు. ఆయనను దోషిగా పేర్కొంటూ యే పోలీస్‌స్టేషన్‌లోనూ ఎలాంటి ఎఫ్.ఐ.ఆర్. దాఖలుకాలేదు. అయినా శ్రీ చౌతాలాను గద్దె దించారు. నిజానిజాలు తేలేవరకు ఆయన తిరిగి గద్దె ఎక్కబోరని ప్రధాని వి.పి.సింగ్ పార్లమెంటులో ప్రకటించారు. ఇదం పెసాలాన్ అన్నారు. తాను పార్లమెంటులో చేసిన ప్రకటనకు విరుద్ధంగా శ్రీ చౌతాలా తిరిగి గద్దె ఎక్కివస్తారు శ్రీ వి.పి.సింగ్ ఆదిలో ఊగిసలాడినా చివరికి ప్రధాని పదవికి రాజీనామా చేసి ఎలాగైతేనేం ప్రతిష్ఠను నిలబెట్టుకున్నానపిపించుకున్నారు. ఆయనలో చేవచావలేదని అభిమానులు సంతోషించారు.

ఇది జరిగిన కొద్ది రోజులకే ఉపప్రధానుల్లో వివాదం సృష్టించారు. ఈ వివాదంలో పాటు మంత్రులపైన ఆరోపణలు వున్నాయి. ఇది చాలదన్నట్లు ఒక పోర్టుఫోలియోకూడా కోటువేసుకుంది. అంతటితో ఆగక ఇన్క్వైరెడ్ పిక్షికిచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని పెన్నెముకలేని మనిషన్నారు. అధికారం పరిష్కారపరిచేటట్లోకి పోవటం తథ్యమన్నారు. అరుణ్ నెహ్రా మాజీ బోఫోర్స్ ముడుపులు భోంచేసినగున్న పిసుగు అన్నారు. ఆరిఫ్ మహమ్మద్‌ఖాన్ లంచాలుమేసి బలిశాడన్నారు. ఐ.కె.గుజ్రాల్‌కు తన వాడని చెప్పుకోవటానికి ఒక్క ఎం.ఎల్.ఎ. లేక ఒక ముప్పైనల్ కౌన్సిలర్ లేక ఒక్క పంచాయతీ నాయకుడైనా లేకన్నారు. అజిత్ సింగ్‌తోనూ అనేక మంది మంత్రులపైన ఆయన విరుచుకుపడ్డారు. ఇందుతో జనతాదల్‌తో పరికొత్త సంక్షోభం తలఎత్తింది.

గత అనుభవంనుంచి పాఠాలు నేర్చుకుని వుంటే ఈ సంక్షోభాన్ని పరిష్కరించటం ప్రధానికి అంత కష్టమేమీకాదు. ప్రభుత్వం పరువును రచ్చకెక్కించిన శ్రీ దేవీలాల్‌ను తప్పుకోమని చెప్పవచ్చు. గిలకోడిలా, వ్యవహరించదలిస్తే దేవీలాల్‌తోపాటు అరుణ్‌నెహ్రా ఆరిఫ్ మహమ్మద్‌ఖాన్‌ను కూడా తప్పుకోమని చెప్పవుండవచ్చు. శ్రీ చౌతాలా విషయంలో అనుసరించిన పద్ధతిపే ఆయన తండ్రి విషయంలోనూ అనుసరించవచ్చు. కాని ప్రధాని ఈ వ్యవహారం యావత్తునూ మంత్రివర్గానికి వదిలేస్తారు.

మంత్రివర్గసమావేశానికి ముందు పార్టీ అధ్యక్షుడు శ్రీ బొమ్మై యధావిధిగా శాంతి ప్రయత్నాలు చేశారు. అనవసరంగా ఆరోపణలు చేసినందుకు అరుణ్ నెహ్రాకూ, ఆరిఫ్ మహమ్మద్‌ఖాన్‌కు దేవీలాల్‌చేత క్షమాపణ చెప్పించటం సంక్షోభాన్ని అధిగమించవచ్చు బొమ్మై తాత్రయం.

రెండుదినాలు ముందుకూ ఒక అడుగు వెనక్కి వేసే రాజకీయం చేపట్టిన శ్రీ దేవీలాల్‌కు క్షమాపణ చెప్పటంద్వారా అంతకష్టమేమీకాదు. "నేను ఎవరినీ ఏమీ అనలేదే. లోకులు అనుకుంటున్న మాటలు చెప్పాను అంతే అనటం ఆయనకు అతితేలిక. గతంలో ఆయన శ్రీ రామకృష్ణహెగ్డేను రైతు ప్రతినిధి అని తడుముకోకుండా ప్రకటించారు. రేపు ఎర్రకోటపై శ్రీ వి.పి.సింగ్ జండా ఎగురవేస్తే "నేనావాడే అన్నాడే. వి.పి సింగ్‌కు మించిన రైతు ప్రతినిధి ఎవరు ఆయన ముత్తాత తాత ముసిముసిమసిరు మాపాలంలో అరకదున్నాడు" అని చెప్పగల గడునరి. ఎటువచ్చీ ఆయన క్షమాపణను అంగీకరించటానికి అందరూ ఇష్టపడ్డా అరుణ్‌నెహ్రా మాత్రం పనిమీరా అన్నారని తెలుస్తున్నది. శ్రీ దేవీలాల్‌ను బర్తరఫ్ చేయని పక్షంలో తాను రాజీనామా చేయటం తథ్యమని ఆయన స్పష్టం చేశారు.

మంత్రివర్గ సమావేశంలో సీనియర్ మంత్రులు అందరూ దేవీలాల్‌పై ఆగ్రహం వెల్లడించినా ఆయనను బర్తరఫ్ చేయమని పట్టబట్టిన వారులేరు. ఎంతసేపటికీ 7వ తేదీన ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశాలలో శ్రీ దేవీలాల్ చేసిన ఆరోపణలను కాంగ్రెస్‌వారు ఒక రచ్చచేస్తే దానివెలా అధిగమించాలనేదే మంత్రివర్గ సభ్యుల తాత్రయంగా కనిపిస్తున్నది. అందువల్లనే ఆదివారంనాటి సమావేశం రెండున్నర గంటలపేపు జరిగినా నిర్ణయమేమీ జరుగలేదు. సమస్య బృహత్తరమైనది కావటంతో మిత్రపక్షాలను సంప్రతించి ఒక నిర్ణయం తీసుకోవాలని మంత్రివర్గ సమావేశం అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది.

సమస్య పాలకపక్షానికి సంబంధించినది. మంత్రిమండలి సమావేశంలో భాగస్వామ్య పక్షాల మంత్రులుకూడా (విదేశాలలో వున్న శ్రీ ఉపేంద్ర మినహా) పాల్గొన్నారు. అంటే ఎలాంటి నిర్ణయం జరిగినా భాగస్వామ్యపక్షాలను అందులో పార్టీలుగా చేయటం జరిగింది. అయితే భాగస్వామ్య పక్షాల బలం అంతా కలిపి లోక్‌సభలో మూడుకు మించలేదు.

అందువల్ల శ్రీ దేవీలాల్‌ను బర్తరఫు చేసే పక్షంలో భాగస్వామ్యపక్షాలబలం వున్నా ఒకటే. లేకున్నా ఒకటే. శ్రీ దేవీలాల్ ఏతాకిగా కనిపించినా సమయం వచ్చేసరికి ఎంతమంది ఆయనను అనుసరిస్తారో తెలియదు. కిందీ పద్ధతిలో రూపొందించిన పార్టీలో పదవిలోని వ్యక్తి అసంతృప్తివర్గంలో చేరే అవకాశం ఎంతైనా వుంది. అందువల్ల ప్రధాని ఏ నిర్ణయం తీసుకున్నా అందుకు మిత్రపక్షాల సంఖ్యాబలం ఎంతైనా అవసరం.

ఈ విషయం ముందుగా గమనించటంవల్లనే కావచ్చు. పార్టీ అధ్యక్షుడు శ్రీ బొమ్మై అటు బి.జె.పి., ఇటు కమ్యూనిస్టులనూ ప్రభుత్వంలో చేరవలసిందిగా వారంరోజులముందే అడివనగా అర్థిస్తున్నారు. ఈ రెండుపక్షాలూ శ్రీ దేవీలాల్‌ను వ్యతిరేకించేపక్షాలే. అందువల్ల ఆ పార్టీలు ఫ్రంట్ ప్రభుత్వంలో చేరితే దేవీలాల్ బెడద వదిలించుకోవచ్చని జనతాదల్ అభిప్రాయంగా కనిపిస్తున్నది.

అయితే ప్రభుత్వంలో చేరాలనే ఉబలాటం ఈ రెండు పార్టీలలోనూ కనిపించటంలేదు. ఫ్రంట్ ప్రభుత్వంలో చేరకూడదనే వైఖరిని మార్చుకోవటానికి తగు కారణం కనిపించటంలేదని బి.జె.పి. ప్రధాన కార్యదర్శి డా.మురళీ మనోహర్‌జోషి స్పష్టం చేశారు.

తాము బయట వున్నా ఫ్రంట్ ప్రభుత్వం సమస్యలు అర్థమౌతూనే వున్నాయని ఆయన అన్నారు. "మేము ప్రభుత్వంలో చేరితే మా విమర్శల నుంచి తప్పించుకోవచ్చనీ, వారి పర్యవసానం మేము బంధరుస్తున్నామనీ జనతాదల్ అనిస్తున్నట్లు కనిపిస్తున్నది. అయితే బి.జె.పి. ఈ ఎరను అరగించదు. పర్యవసానం కావటం మా కిష్టంలేదు" అని ఆయన స్పష్టం చేశారు.

బొమ్మై అన్యోన్యానికి సి.పి.ఎం. కూడా ఇదే పద్ధతిలో సమాధానం చెప్పింది. తమ పార్టీ ఫ్రంట్ ప్రభుత్వాన్ని బయట నుంచి మాత్రమే బలపరచగలదని సత్యనారాయణ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు కలకత్తాలో స్పష్టం చేశారు.

మిత్రపక్షాలు రెండూ తమ వైఖరిని స్పష్టం చేయటంతో జనతాదల్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తానుగానే తీసుకోవలసివుంటుందన్న విషయం విదితమైంది. ఈ పక్షాలు మరో విధంగా వ్యవహరించగలవని ఆశించడం కూడా పొరపాటే అవుతుంది. తమ చేరికతో ఫ్రంట్ ప్రభుత్వం స్థిరంగా వుంటుందన్న నమ్మకం ఏర్పడితే ఈ పక్షాలు తమ వైఖరిని పునరాలోచించుకోవచ్చు. ప్రస్తుత పరిస్థితులలో అలాంటి సూచనలు ఏమీ కనిపించటంలేదు.

(ఆంధ్రపత్రిక న్యూఢిల్లీబ్యూరో)

విద్యుత్కేంద్రాలపై చర్చలకు భూటాన్ వెళ్లిన ఆరిఫ్

న్యూఢిల్లీ, జూలై 31: హిమాలయ సానువుల్లోని రాజ్యమయిన భూటాన్‌కి, మూడు రోజుల అధికార పర్యటన నిమిత్తం ఇంధన, పౌర విమానయానశాఖా మంత్రి శ్రీ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్ సోమవారం బయలుదేరి వెళ్లారు.

శ్రీ ఖాన్ తన పర్యటనలో భాగంగా భూటాన్ రాజు శ్రీ జిగ్మేసింగ్యేవాంగ్ ఛుక్‌తోనూ, మంత్రులతోనూ విద్యుచ్ఛక్తి విమానయాన సర్వీసులపై పరస్పర సహకారాన్ని గురించి చర్చలు జరుపుతారని తెలియవచ్చింది.

ఇప్పటికే భారతదేశం ఛుఖా వద్ద భూటాన్‌కి ఒక అణు విద్యుత్కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందనీ దానిని భూటాన్ అధికారులకు అప్పగించడం జరుగుతుందని తెలుస్తోంది. ఈ కేంద్రం నుండి విద్యుత్తుకొనుగోలు విషయంలో ధరల నిర్ణయం కూడా ఈ చర్చలలో నిర్ధారితమవుతుంది.

భూటాన్‌లో మరో రెండు విద్యుత్కేంద్రాలను నెలకొల్పడంలో తమకు సహకరించవలసిందిగా భారత్‌ను భూటాను కోరింది. దీని విషయంలో కూడా శ్రీ ఖాన్ భూటాన్ అధికారులతోనూ, రాజుతోనూ చర్చలు జరుపుతారు. శ్రీ మొహ్మద్‌ఖాన్ భూటాన్ విమానయాన శాఖా మంత్రితో కూడా చర్చలు జరుపుతారు.

'పారో'లో దిగిన శ్రీ ఆరిఫ్ మహమ్మద్‌ఖాన్ రాజధాని నగరం అయిన థింపూ నగరానికి సరాసరి వెళ్లారు. అక్కడ రాజు శ్రీ జిగ్మే సింగ్యేవాంగ్ ఛుక్‌తో సమావేశంలో పాల్గొని చర్చలు జరుపుతారు.

శ్రీ ఖాన్ ఆగస్టు రెండున తిరిగి భారతదేశానికి వస్తారు. ఈలోగా ఆయన ఒకసారి 'ఛుఖా' అణువిద్యుత్కేంద్రాన్ని సందర్శించి వస్తారు. ఆయనతో పాటు ఇంధన మంత్రిత్వ శాఖ అధికారులు, విదేశాంగశాఖ అధికారులు కూడా ఉన్నారు.

ఏలూరులో దొంగతనాలు

ఏలూరు, జూలై 31 : ఇక్కడ పాతబస్‌స్టాండ్ వద్ద పోలీస్ కంట్రోల్ రూం ప్రక్కనవున్న ఒక మోటార్ పంప్ సెట్లు పాపులో దొంగలు పడి మూడు వేలు రూపాయలు నగదు దొంగిలించారు. మోతేవారి సత్రంవద్ద ఓ ఎలక్ట్రికల్ షాపులో దొంగలుపడి 700 రూపాయలు ఎత్తుకుపోయారు. మరో ఎలక్ట్రికల్ షాపులో కూడా దొంగలు పడ్డారు.

పవర్‌పేట మున్సిపల్ అప్పర్ ప్రయిమరీ స్కూలు కిటికి చువ్వలు దొంగలు ఎత్తుకుపోయారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (వి)

రబీరేపై కోర్టు ఆంక్షలు

న్యూఢిల్లీ, జూలై 31: : లోక్‌సభ సచివాలయంలోని ఇద్దరు అదనపు కార్యదర్శులలో ఎవరినైనా ఒకరిని శాశ్వత ప్రాతిపదికపై సెక్రటరీ జనరల్‌గా స్పీకర్ శ్రీ రబీరే ప్రమోషన్ ఇవ్వకుండా ఢిల్లీ హైకోర్టు సోమవారం నిషేధించింది.

ప్రస్తుతం అదనపు కార్యదర్శులుగా ఉన్న శ్రీ సి. జైన్, శ్రీ కె.సి. రస్తోగిలలో ఎవరో ఒకరికి ప్రమోషన్ ఇవ్వకుండా స్టే మంజూరు చేయాలని కోరుతూ లోక్‌సభ సచివాలయం సంయుక్త కార్యదర్శి శ్రీ జి. ఎల్. బిత్రా దాఖలు చేసుకున్న రిట్ పిటిషన్‌పై జస్టిస్ ఎన్.ఎన్.గోస్వామి, జస్టిస్ ఎన్.పి.జైన్‌లతో కూడిన ధర్మాసనం పైమేరకు ఆదేశాలు జారీ చేసింది.

అయితే అదనపు కార్యదర్శులలో ఒకరిని తాత్కాలికంగా సెక్రటరీ జనరల్‌గా స్పీకర్ ప్రమోట్ చేయవచ్చని న్యాయమూర్తులు పేర్కొన్నారు.

తాను ఈనెల 26వ తేదీన హైకోర్టులో దాఖలు చేసిన మరో పిటిషన్‌ను నిష్ఫలం చేసేందుకే తాను భయపడినట్లు స్పీకర్ శ్రీ రబీరే సెక్రటరీ జనరల్ ఎస్.సి. కాశ్యప్‌ను తొలగించి ఆ స్థానంలో శ్రీ రస్తోగిని నియమించారని శ్రీ బిత్రా తన తాజా పిటిషన్‌లో పేర్కొన్నారు. తాను లోక్‌సభ సచివాలయంలో అందరికంటే ఎక్కువ సర్వీసు గల సంయుక్త కార్యదర్శినని ఆయన పేర్కొన్నారు. తాను సంయుక్త కార్యదర్శి పోస్టులో 1986 జనవరి 1వ తేదీ నుండి పని చేస్తున్నానని, శ్రీ రస్తోగి, శ్రీ జైన్ ఒకటిన్నర సంవత్సరాల తరువాత ఈ పోస్టులోకి వచ్చారని శ్రీ బిత్రా వివరించారు.

తన సీనియారిటీని అలక్ష్యం చేయడం న్యాయవిరుద్ధమైందని దురుద్దేశపూరితమైందని ఆయన ఆరోపించారు.

తిరుపతిలో మురుగునీటి పథకాలఅమలుకు నిర్ణయం

తిరుపతి, జూలై 31 (నవవార్త): తిరుపతి పట్టణంలో మురుగునీటి, మంచినీటి పథకాలు త్వరితగతిన అమలుపరిచేందుకు హైదరాబాద్‌లో రెవెన్యూశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గత శనివారం అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ పథకాలను ఎల్.ఐ.సి. నుండి ఋణసహాయం పొందటం ద్వారా అమలుపరచాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ పథకాల అమలుకు అయ్యే ఖర్చులో మూడవ వంతు ఎల్.ఐ.సి. నుండి రుణంగా తీసుకొని, మిగిలిన ఖర్చును టి. టి. డి., తిరుపతి మునిసిపాలిటీ చెరిసగం భరించాలని నిర్ణయం తీసుకొన్నారు.

ఈ పథకంలో మొదటిదశ అమలుకు రు. 8.5 కోట్ల ఖర్చు కాగలదని అంచనా.

ఈ సమావేశంలో తిరుపతి నుండి శ్రీ ఎం. వి. ఎస్. ప్రసాద్, శ్రీ భాస్కరరావు, శ్రీ బి. వీరయ్య, తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఇ.ఇ. పాల్గొన్నారు.

ఇక్కడికి 14 కిలోమీటర్ల దూరంలోని మల్లెమడుగు నుండి తిరుపతి మునిసిపాలిటీకి రోజుకు 10 లక్షల గ్యాలన్ల నీటి సరఫరా చేయగల పథకాన్ని గురించిన వివరాలను తయారుచేయవలసిందిగా ప్రజారోగ్య శాఖ చీఫ్ ఇంజనీరును సమావేశం కోరింది.

సారాప్యాకెట్ లుతీసుకొని వస్తున్న వ్యక్తి అరెస్టు

తంజావూరుకు చెందిన కందస్వామి అనే వ్యక్తి 93 ప్రభుత్వ సారాప్యాకెట్‌లను తీసుకువస్తుండగా తిరుపతి ఎక్సైజ్ పోలీసులు అరెస్టుచేశారు.

కళాకారునికి సహాయం

ఏలూరు, జూలై 31 : ప్రముఖ రంగస్థల కళాకారుడు శ్రీ జి. సాంబశివరావు నవోయార్థం నిధి వసూలు చేసి ఇవ్వడానికి ఇక్కడ రెండు నృత్యసంస్థలు నిర్ణయించాయి.

పద్మాలయ, కూచిపూడి నృత్య నికేతన్, అమలోద్భవి నృత్య నికేతన్ వారు ఈ నిర్ణయం మేరకు ఆగస్టు 5వ తేదీన ఏలూరు బిషప్ శ్రీ ఎం. జాన్ అధ్యక్షతన ఐ.ఎం.హెచ్. హాలులో జరిగే సమ

విశ్వదర్శనం

చైనాకు స్మగ్లింగ్ !

హాంగ్‌కాంగ్ సమీపంలోని జాలరి గ్రామం "తాయిహో" మహా సందడిగా వుంటోంది. మామూలుగా అయితే సముద్రం మీదకు చేపల వేటకు వెళ్లి తిరిగి వచ్చే జాలర్ల సందడి, వారి సరుకు కొనుగోలు చేయడానికి వచ్చే మారు లేరగాళ్ల సందడి గొప్పగా వుండేది. యిప్పుడా సందడి సన్దుమణిగిపోయి, కొత్త వ్యాపారం తోరు ఎక్కువయింది. ఆ గ్రామంలో కూలడానికి సిద్ధంగా వుండే గిడ్డంగులలోను, సముద్రతీరంలోను చేపల బుట్టలకు బదులు రంగుల టెలివిజన్ సెట్లూ, వీడియో రికార్డర్లు, సిగరెట్ల పెట్టెలు మస్తుగా కన్పిస్తున్నాయి !

అక్కడి ఉప్పేరులలో మామూలు చేపల పడవలకు బదులు అత్యాధునిక కుయిన, అత్యంత వేగంగా పోయే బుల్లెట్‌ప్రూఫ్ మరపడవలు దర్శనమిస్తూ వుంటాయి. యిదంతా ఏమిటో తెలుసా? తాయిహో చేపల వస్తువుల దొంగ రవాణా కేంద్రంగా తయారు అయింది. ప్రతి రోజూ రాత్రి తాయిహో చేపల నుంచి వందలాది మర పడవలు చీకటిలో సముద్రాన్ని చీల్చుకుంటూ దక్షిణ చైనా తీరానికి బయలుదేరి వెడతాయి. వాటిలో ఎయిర్ కండిషనర్లు మొదలు మెర్సీడ్స్ బెంజికార్ల వరకు దొంగ రవాణా అవుతూ వుంటాయి.

హాంగ్‌కాంగ్ నుంచి ప్రతి నెలా కోట్లాది డాలర్ల విలువయిన బ్లాక్ మార్కెట్ వస్తువులు చైనా చేరుతున్నాయని అధికారులు అంచనా వేశారు. యిటీవల హాంగ్‌కాంగ్ పోలీసులు ఒక వైనీస్ పడవను సోదాచేసి రికార్డులను పరిశీలించినప్పుడు ఆ ఒక్క నావ ద్వారానే ఆరు నెలల కాలంలో 56 లక్షల డాలర్ల విలువయిన సరుకు దొంగతనంగా చైనా చేరిందని తేలింది.

రెండుసార్లు కనుక హాంగ్‌కాంగ్ నుంచి దొంగతనంగా ఎలక్ట్రానిక్ వస్తువులను చేరవేయగలిగితే దాదాపు 128 వేల డాలర్లు లాభం వస్తోందట! ఈ మొత్తంతో ముందు అతివేగంగా పోయే మరపడవలను స్మగ్లర్లు కొనుగోలు చేస్తున్నారు. ప్రతి స్మగ్లర్లకు టెలివిజన్‌కు లేదా వి.సి.ఆర్.కు 100 డాలర్లు చొప్పున ముడుతోందట! వీరి మరపడవలు గంటకు 80 నాట్ల వేగంతో కూనుకుపోతాయి. హాంగ్‌కాంగ్ గస్తీ నౌకలు, లేదా మరపడవలు యింత వేగంతో పోనే పోలేవు. ఇవే స్మగ్లర్లకు వరప్రసాదంగా వుంది.

కాగా హాంగ్‌కాంగ్‌నుంచి సరుకులను తీసుకువెళ్లడానికి ఎగుమతి లైసెన్సులు వంటివి అవసరం లేదు ! దీనితో అధికారులకు ఏమీ చేయడానికి వీలుపడడంలేదు "25 మరపడవల్లో 200 వి.సి.ఆర్.లను ఎక్కించారన్న సంగతి మాకు తెలుసు! అవి ఎక్కడకు వెడతాయో కూడా తెలుసు! అయినా చైనా భూభాగం చేరేవరకు వాటిని తీసుకువెళ్లడం నేరం కాదు ! అందువల్లనే మేము చూస్తూ ఊరుకుంటున్నాము" అని హాంగ్‌కాంగ్ ఉన్నత పోలీసు అధికారి ఒకరు చెప్పారు.

చైనాలో అవినీతిపరులయిన అధికారులకు ఈ స్మగ్లింగ్‌తో గట్టి సంబంధాలు వున్నాయని హాంగ్‌కాంగ్ పోలీసులు అభిప్రాయపడుతున్నారు. హాంగ్‌కాంగ్ నుంచి దొంగతనంగా రవాణా అయ్యే సరుకు షాంఘై చేరుకుని అక్కడి నుంచి చైనాలోని వివిధ ప్రాంతాలకు, అటునుంచి రష్యాకు చేరుకుంటోందని వారు అంటున్నారు !

ఈ స్మగ్లింగ్‌ను నిరోధించడానికి బ్రిటన్, చైనాలు గట్టి చర్యలను తీసుకొంటున్నాయి.

స్మగ్లర్లపై అవసరమయితే కాల్పులు జరపవలసిందిగా చైనా ఉత్తర్వులు చేసింది! స్మగ్లర్లు తక్కువ తిన్నారా? మరపడవలకు బుల్లెట్ ప్రూఫ్ కవచాలను అమర్చుకొంటున్నారు !

అర్జెంటీనాలో కలకలం!

అర్జెంటీనా అధ్యక్షుడు కార్లోస్ మెనెమ్ అకస్మాత్తుగా "సెక్స్" ఉదంతంలో చిక్కుకున్నారు. వివిధ పత్రికలలో వెలువడుతున్న వార్తలను బట్టి చూస్తే పొరబాటు అయినిది కాదు! ఆయనను గాఢంగా ప్రేమిస్తున్నానని చెబుతున్న మేరియా జూలియా ఆల్సోగవారేది! మేరియా జూలియా సాధారణ మహిళ కాదు. అర్జెంటీనాలో ఉన్నతాధికారులలో ఒకరు. జాతీయ టెలిఫోన్ కంపెనీకి ఆమె ట్రస్టీగా ఉన్నారు. అర్జెంటీనా ఆర్థిక వ్యవస్థను ప్రయివేటు వ్యవస్థగా మార్చాలన్న మెనెమ్ పథకం అమలులో ఆమె ముఖ్యపాత్ర వహిస్తున్నారు.

అర్జెంటీనాకు చెందిన "నోటీషియాస్" అనే మ్యాగజైన్ తాజా సంచికలో సమ్మోహనకరమయిన ఆమె ఫొటోలు ప్రచురితమయినాయి. శరీరంలోని ఒంపు సొంపులను అవశేషమయినా దాచలేని మింక్‌కోటును మాత్రమే ఆమె ధరించి పోజు ఇచ్చింది. ఈ ఫొటోలు, ఆమె చేసిన వ్యాఖ్యలు దేశంలో పెద్ద సంచలనాన్ని కలుగజేశాయి.

"కార్లోస్ మెనెమ్ అంటే నాకు ఎంతో అభిమానం! ఆయనను నేను ఎంతో గాఢంగా ప్రేమిస్తున్నాను! ఆయనదగ్గర నేర్చుకున్న పాఠాల మూలంగానే ఈ రకంగా పోజులిస్తున్నాను" అని ఆమె చెప్పిన మాటలను మేగజైన్‌వారు ఫొటోల క్రింద ప్రచురించారు.

కడచిన మాసంలో అధ్యక్షుడు మెనెమ్ తన సతిమణి జులేమాను అధికార నివాసం నుంచి సంపివేసిన రోజున మేరియా ఆయనకు ఫోన్‌చేసి పరామర్శించింది. "అధ్యక్షుడు, నేను పరస్పరం అభినందించుకున్నాము. ఆయన అవసరం నాకుంది. నాతో అవసరం ఆయనకు వుంది" అని మేరియా గర్వంగా చెప్పుకున్నది. ఇంతకూ మేరియా వయస్సు ఎంత తెలుసా? 47 సంవత్సరాలు! ఆమె, ఆమె భర్త ఏనాడో విడిపోయారు.

మేరియా ఫొటోలపై అర్జెంటీనా రాజకీయ నాయకురాండ్రు నిశితంగా విమర్శిస్తున్నారు. ఇలా ఫొటోలు తీయించుకుని పత్రికలలో ప్రచురించడం ద్వారా ఎక్కువ ప్రచారం సంపాదించవచ్చునని మేరియా అనుకుంటే ఆమెకు ఎదురుదెబ్బ గట్టిగానే తగులుతుంది అని పార్లమెంటు సభ్యురాలు ఐనెస్ లోపెల్లా అన్నారు.

మెనెమ్, మేరియాల ప్రణయం గురించి పత్రికలు రసవత్తరమయిన శీర్షికలతో వార్తలను ప్రచురిస్తున్నాయి. "జోయాస్‌కూలిస్ - అర్జెంటీనా స్టయిల్" అని ఒక పత్రిక పతాక శీర్షిక పెట్టింది. "రోమ్‌నెమ్ (రోమియో) అండ్ మేరియా జూలియట్" అని మరో పత్రిక వ్రాసింది !

బ్రిటన్‌లో ప్రొఫ్యూమోను రచ్చకెక్కించిన క్రిస్టిన్ కీలర్ ఉదంతం గుర్తుకు వస్తోందా? చరిత్ర నేర్పే పాఠాలను అధికారంలో వున్నవారు నేర్చుకునేదెప్పుడు?

ఇమెల్డా నగల మోజు !

ఫిలిప్పీన్స్ మాజీ నియంత మార్కోస్ సతీమణి ఇమెల్డా మార్కోస్‌కు ఓ వింత పాట్ వుండేది. ప్రపంచంలో అందమైన పాదరక్షలన్నింటినీ ఆమె సేకరించింది. అవి కొన్నివేల జతలు వుండి వుంటాయి. ఆమెకు మరో పాట్ కూడా వుండేదని యిటీవల న్యూయార్క్‌లో విచారణ సమయంలో వెల్లడైంది.

ఇమెల్డాకు పాదరక్షల పిచ్చితో పాటు నగలపిచ్చికూడా వుందట! 1980 నుంచి 1986 వరకు ఆమె 6,671,919 డాలర్ల విలువైన ఆభరణాలను కొనుగోలుచేసింది. ఫిలిప్పీన్స్ కోశాగారం నుంచి ఒకే బ్యాంకి నుంచి సొమ్మును కైంకర్యం చేసి ఈ నగలను ఆమె కొనుగోలు చేసినట్లు కోర్టులో అభియోగం చేసారు.

-వి.ఆర్.

రోడ్ నిర్మాణానికి ఆక్రమణలు అటంకం

పాలకొల్లు, జులై 31:[నవవార్త] : స్థానిక 4వ వార్డులోని చెరువుగట్టు రోడ్డు వేసే పని జరుగుతోందని, ఇప్పటికే సగ భాగం పని పూర్తి అయింది, కాని రోడ్డు ప్రారంభంలోనే శ్రీ కోలా దేవానంద్ ఇల్లు ఉన్నందున, ఆ ఇల్లు రస్తాదేశలో 109 గజాల అడుగుల స్థలం మాత్రమే ఉండాలని రికార్డులో ఉండగా దానిని మించిపోయి పైకి సుమారు సగభాగంలోకి వచ్చి 30 గజాలు పరకు స్థలాన్ని ఆక్రమించి నిర్మించటమే కాకుండా, ఆక్రమణానికి గురి చేసి దౌర్జన్యం చేస్తున్నారని 4వ వార్డు కమిటీ, మరియు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య వారు పాలకొల్లు మున్సిపల్ కమిషనర్‌కు తెలియజేస్తూ పత్రికల వారికి తెలిపారు.

శ్రీ కోలా దేవానంద్, శ్రీమతి కోలా భారతమ్మలు ఇరువురూ ప్రభుత్వ ఉద్యోగులు అయి ఉండి కూడా నిబంధనలకు వ్యతిరేకంగా, అక్రమంగా, అక్రమణకు పాల్పడటమేకాక, రోడ్డువేసే సందర్భంలో అక్రమణను తొలగించుటకు, కూడా అంగీకరించలేదని యువజన సమాఖ్య వారు కమిషనరు కిచ్చిన లేఖలో ఆరోపించారు. ఆ ఇంటిలో అద్దెకు ఉంటున్న వారి బంధువులైన శ్రీ శిడగం సూర్యనారాయణ ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని దౌర్జన్యం చేస్తున్నారని వారు తమ బాధను వెలిబుచ్చారు.

కాబట్టి దీనిని పరిశీలించి ఆ వార్డు ప్రజలు సుమారు 50 కుటుంబాలకు ఉపయోగపడేరోడ్డు ఆక్రమణలు తొలగించి వెంటనే పూర్తిగా రోడ్డు వేయాలని, డ్రైన్స్ కూడా ఏర్పాటు చేయవలసినదిగానూ, వీధిలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, కరెంటు సౌకర్యం కూడా కల్పించవలసినదిగా వారు కోరారు.

బినామీ పేర్లతో భూమిని కాజేసేందుకై ప్రయత్న

దరిశి, జూలై 31 (నవవార్త): దరిశి పంచాయితీ పరిధిలోని వది ఎకరాల పోరంబోకు భూమిని ఇద్దరు వ్యక్తులు కలిసి బినామి పేర్లతో పట్టాలు పొంది, లక్ష రూపాయలకు అమ్ముకోడానికి ప్రయత్నిస్తున్నారని, స్థానిక మాజీ శాసనసభ్యులు శ్రీ నారపరెడ్డి శ్రీరాములు ఆరోపించారు. రెవిన్యూ అధికారులు వారి కొమ్ము కాస్తున్నారని, ఆయన విమర్శించారు. అధికారులు చర్యలు తీసుకొని ఈ పట్టాలను నిలుపుదల చేయాలని, శ్రీ శ్రీరాములు విజ్ఞప్తి చేశారు. కాగా ఆ ఇద్దరు వ్యక్తులు దరిశి పట్టణంలో అనేక చోట్ల ఇండ్లస్థలాలను ఆక్రమించి ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులకు విక్రయించి వేలకు వేలు దండుకుంటున్నారని, శ్రీ శ్రీరాములు ఆరోపించారు. స్థానిక ఆర్. అండ్ బి. అధికారులు చక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని, ఆయన ఆరోపించారు.

బుధవారం
1-8-90

ఉదయం:

6-00:
12-00: కు యు.జి.సి.
7-00: ఉదయం ప్రసారాలు
9-00: టెలిస్కూల్

సాయంత్రం:

5-30: ప్రాగన్‌వాకి- కార్టూన్ చిత్రం
6-00: ఉరుదు కార్యక్రమం
6-30: మహిళా కార్యక్రమం
7-00: సీరియల్
7-30: తెలుగులో వార్తలు
7-45: జాబులు- జవాబులు

జాతీయ కార్యక్రమాలు:

8-05: చిత్రహార్
8-40: సమాచార్
9-00: లాహోకి ఫూల్- సీరియల్
9-30: ఆంగ్లంలో వార్తలు
9-50: మహిళ జీవితంలో ఒక రోజు
10-20: కరంట్ ఎఫైర్స్
10-50: వ్యక్తి సత్యాగ్రహోద్యమంపై ప్రత్యేక కార్యక్రమం
11-15: ముఖ్యాంశాలు

సైన్స్-సైన్స్

గర్భస్థశిశువు ముందు మనం బలాదూర్ !

పుట్టటానికి ముందు తల్లికడుపులో గర్భస్థశిశువు ఎంతో హాయిగా ఉంటుందని ఈ భూమ్మీద పడుతూనే ఎందుకు పడ్డానా అని ఏడుస్తుందని మనవారు అనుకొంటూ వుంటారు. ఏ విధమైన బరువూ, బాధ్యతా లేకుండా ఎంతో ప్రశాంత జీవితాన్ని గర్భస్థ శిశువు అనుభవిస్తూ ఉంటుందని తీరా బయటపడ్డాక ఎంతో ఒత్తిడిని అనుభవించాల్సి వస్తుందని మనం ఊహించుకొంటూ ఉంటాము. నిజానికి ఈ ఊహ సరికాదు. గర్భస్థ శిశువు మనం అనుకొంటున్నంత స్వర్గసుఖాన్ని అనుభవించటంలేదు. మనకన్నా ఎక్కువగా అది శ్రమిస్తోందని ఒక్క క్షణం కూడా విశ్రాంతి తీసుకోవడం లేదని నిజానికా శిశువు అనుభవించే ఒత్తిడిని తొడతొక్కిడిని మనం కూడా భరించలేమని పరిశోధనలు వెల్లడి చేస్తున్నాయి.

ఎవర్ బీజీ!

గర్భస్థ శిశువు స్వేచ్ఛగా నిశ్శబ్దంగా ఉండదు. తల్లి కడుపులో సంచివంటి భాగంలో ఎంతో సౌకర్యంగా ఇమిడి ఉంటుంది. ఆ సంచిలో శిశు సంరక్షణార్థం సంశ్లేషం కోసం ద్రవం ఉంటుంది. ఈ ద్రవం వల్ల పిండానికి ప్రమాదం రాకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు ఉంటాయి. ఈ ద్రవంలో శిశువు స్వేచ్ఛగా ఈదులాడగలదు కూడా! ఈ ఈత 3-4 వారాల నుంచే ప్రారంభమౌతుందని తెలుసుకొంటే ఎంతో విస్మయం కలుగుతుంది. ఈ ఈతను ఆధారంగా చేసుకునే ఫ్రాన్స్, రష్యా వంటి దేశాలలో "అండర్ వాటర్ డెలివరీ"లను ప్రోత్సహిస్తున్నారు. ఇలా చేయడంవల్ల ప్రకృతిలో ఉన్న ఇతర జంతువులకు మల్లే ఈ శిశువులు కూడా స్వచ్ఛందంగా ఈతను నేర్చుకొనే పుడతాయన్నమాట. మామూలు పరిస్థితుల్లో అయితే మనిషి ఈతను నేర్చుకోవలసి ఉంది.

కడుపులోని పిండం మామూలు పిండం కాదు గట్టిపిండం. అది వినగలుగుతుంది. రుచి చూడగలుగుతుంది. గుర్తుపట్టగలుగుతుంది. ఏది తీసుకోవచ్చును, ఏది తీసుకోరాదు అన్న విషయాన్ని ఎంతో విచక్షణతో నిర్ణయించుకోగల శక్తిని కలిగివుంటుంది. ఉత్సాహము, అలసట హాయి దుఃఖము మొదలైన మానవ లక్షణాల వన్నింటిని ప్రదర్శిస్తుంది. తల్లి కడుపులో జరిగే ప్రతిమార్పునూ అనుక్షణం వేయి కళ్లతో కనిపెడ[illegible] ఉంటుంది. మామూలుగా మనం 30 నుంచి 18,000 [illegible]ర్ట్జ్‌ల తరంగ దైర్ఘ్యంలో ఉన్న శబ్ద విన్యాసాన్ని మాత్రమే [illegible]లుగుతాము. ఈ స్థాయికి తగ్గినా ఎక్కువైనా మనం వినలేము. [illegible]తే విచిత్రంగా గర్భస్థ శిశువు అతి తక్కువస్థాయి వరకు రమారమి 16 హెర్ట్జ్‌ల వరకు వినగలుగుతుంది. ఈ లక్షణంలో మానవ పిండం డాల్ఫిన్‌లతో, తిమింగలాలతో ఏకోదర సంబంధ సామ్యాన్ని ప్రదర్శిస్తుంది. శిశువు కుండే వినికిడి శక్తిని పరిశీలించటానికి ఇంగ్లాండ్‌లోని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో ఎన్నో ప్రయోగాలు జరిగినాయి. హైడ్రోఫోన్‌లను ఉపయోగించి గర్భస్థ పిండానికుండే వినికిడి శక్తిని ఖచ్చితంగా అంచనా వేయడం జరిగింది.

కడుపులో ఉన్నప్పటినుంచే పాఠాలు

సాధారణ జీవన వ్యాపారాలను గడపటానికి వీలుగా గర్భస్థ శిశువు తల్లి కడుపులోనుంచే పాఠాలు నేర్చుకుంటుంది. డ్రామా, ఆడటానికి ముందు రంగస్థలనటులు రిహార్సల్ చేస్తూ ఉంటారు. ఈ పిండం కూడా అంతే! ఈ విషయం నిరూపించడానికి సున్నితమైన సునిశితమైన ఎన్నో ప్రయోగాలను నిర్వహించడం జరిగింది. తల్లిదగ్గితే శిశువు అర్థం చేసుకొంటుంది. శిశువు కూడా దగ్గుతుంది. శ్వాసపీల్చడం, భారంగా నిట్టూర్చడం లాంటివికూడా తల్లిని చూచే నేర్చుకొంటుంది. గట్టి శబ్దాలు బయటినుంచి వినవస్తే గర్భంలోని శిశువు ఎంతో ఆసక్తిగా వింటుంది. తల్లి గురకపెట్టినా శిశువు నిద్రపోదు. ఈ విషయం శిశువు యొక్క హృదయస్పందనంలో కలిగే మార్పులను బట్టి నిస్సందేహంగా తెలిసొస్తుంది. తల్లి పొగత్రాగితే శిశువు ఎంతో బాధ పడుతుంది. ఆ ధూమప్రభావం శిశువుపై ఉంటుంది. దానివల్ల శిశువు క్రియాశీలకంగా స్తబ్దమై కదలికలను బాగా తగ్గించివేస్తుంది. శ్వాసక్రియ మోతాదు బాగా తగ్గిపోతుంది. ఇలాగే మద్యం కూడా.

అంతేకాదు తల్లిని కొట్టినా, తిట్టినా, మానసికంగా ఆమెను బాధ పెట్టినా పరోక్షంగా గర్భస్థశిశువు దెబ్బతింటుంది. మనకన్నా ఎక్కువగా శ్రమించి ఆలోచించే ఈ గర్భస్థ శిశువులు ఎంతో సున్నితంగా ఉంటాయి. ఎంత చిన్న మార్పుకైనా అవి ప్రభావితం చేయబడతాయి. దాని వల్ల పరిణామాలు అనూహ్యంగా ఉండవచ్చును. అందువల్లనే గర్భవతులను ఎంతో జాగ్రత్తగా చూచుకోవాలని పెద్దలు సలహా ఇవ్వడం.

-డాక్టర్ బాలు

ఘర్షణలో ఒకనికి గాయాలు

సింగరాయకొండ, జూలై 31 (నవవార్త): ఉలవపాడు మండల కేంద్రంలో గల జి. వి. ఎస్. థియేటర్‌లో సినిమా చూడటానికి వచ్చిన ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణ జరిగి గాయాలయినట్లు తెలియవచ్చింది.

ఉలవపాడు పోలీసువారి కథనం ప్రకారం కేసు పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. ఉలవపాడు పోలీస్ స్టేషన్‌లో పలు కేసులలో ముద్దాయిలుగా నమోదు అయివున్న పాలేటి చిట్టికి మన్నేటిపోటూరు చెందిన ఇరువురు వ్యక్తులకు సినిమాహాలులోని సీట్ల విషయంలో తగాదా జరిగింది. మన్నేటిపోటు వ్యక్తులు సైకిల్ చైన్లతో చిట్టిని కొట్టగా తీవ్రంగా గాయపడ్డాడని పోలీసులు తెలిపారు.

చిట్టిపై గల పలు కేసులలో ఒక కేసు గురించి సమన్లు అందజేయాలానికి వెళ్లిన పోలీసు వారిని ఆ ఇంటిలో వున్న అతని తల్లిదండ్రులు, అన్నదమ్ములు దూషించారని యస్. ఐ. తెలిపారు.

కేసు విషయమై పిలిచి కందుకూరు కోర్టుకు హాజరుపరచగా చిట్టి తండ్రి కొండయ్యకు, డాక్టరుగా పని చేస్తున్న అతని అన్నకు చెరి మూడు వందల రూపాయల జరిమానా మేజిస్ట్రేటు విధించినట్లు ఉలవపాడు ఎస్. ఐ. శ్రీ పి. వెంకట్రామరెడ్డి తెలియజేశారు.

తె. దే. పార్టీ సమావేశం

భీమవరం, జూలై 31: [నవవార్త] : తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం ఇక్కడి త్యాగరాజభవనంలో, జిల్లా కన్వీనర్ శ్రీ జి. రామచంద్రరాజు అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు శ్రీ భూపతిరాజు విజయకుమార్‌రాజు, మాజీ ఎం.ఎల్.ఏ. శ్రీ పి.నరసింహరాజు, నిడదవోలు మున్సిపల్ చైర్మన్ శ్రీ బొబ్బా కృష్ణమూర్తి, శ్రీ రెడ్డినాయుడు, మాజీమంత్రి శ్రీ మరడాని రంగారావు, రాష్ట్ర కార్యదర్శి శ్రీ యర్రా నారాయణస్వామి ప్రసంగిస్తూ పార్టీ పటిష్టతకు తీసుకోవలసిన చర్యల గూర్చి ప్రసంగించారు.

ఉచితంగా మొక్కల పంపిణీ

కొవ్వూరు, జూలై 31: (నవవార్త): కొవ్వూరు, తాళ్లపూడి మండలాల్లో ప్రైవేట్ ప్రాజెక్టు క్రింద ఇండ్లవద్దగల దొడ్లలో పెంచుకోవటానికి గాని (న్యూట్రేషన్ గార్డెన్సు) 2000 వివిధ రకాల మొక్కలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు కోవూరు డివిజన్ పబ్లిక్కులర్‌లో సబ్ అసిస్టెంటు శ్రీ సి.హెచ్.వి. సుబ్బారావు తెలిపారు.

ఒక్కో రైతుకు 50 రూపాయలు ఖరీదు చేసే 10 మొక్కలను 200 మంది రైతులకు వచ్చే ఆగస్టులో పంపిణీ చేస్తారని, యిందులో కొబ్బరి, అరటి, సపోటా, దానిమ్మవంటి మొక్కలుంటాయని శ్రీ సుబ్బారావు తెలిపారు.

ఆకాశవాణి

బుధవారం 1-8-90

ఉదయం:

6-10: భక్తిరంజని
7-00: సూక్తిసుధ
7-30: చెలుకులు
8-30: కె. లక్ష్మీ సూరమ్మ వీణ
11-40: ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం

మధ్యాహ్నం:

12-40: షేక్ సందు సాహెబ్ నాదస్వరం
1-30: గ్రామసీమలు

సాయంత్రం:

5-30: యువవాణి
6-25: పల్లెసీమలు
7-15: పంచసీమలు
8-00: శ్రీమతి అలిగాల మాణిక్యం బృందం జానపద గీతాలు
9-55: పురాణ కాలక్షేపం
10-00: భారత భక్తి- హరికథ

విశాల భారతం

దేవీలాల్‌ను ఏకాకినిచేయగలరా?

ఆగస్టు 15వ ఎర్రకోటపై ఒక రైతు కిడ్డ మువ్వన్నెల జండాను ఎగురవేస్తూ దన్న ప్రతిజ్ఞమాట ఎలా ఉన్నా, ఒక రకమైన అసమ్మతి వాద జండాను మాత్రం ఉపప్రధాని శ్రీ దేవీలాల్ రెపరెపా ఎగురవేస్తున్నారు.

రాజీనామాలు సమర్పించి నంజేశాన్ని సృష్టించిన సాటిమంత్రులు అరుణ్‌నెహ్రూ ప్రభృతులను నిర్దాక్షిణ్యంగా మంత్రివర్గం నుండి తొలగించవలసిందిపోయి, తాను కూడా రాజీనామాకు సిద్ధపడడంద్వారా ప్రధాని శ్రీ వి.పి.సింగ్ చెన్నెముకలేని నాయకుడునా వ్యవహరించాడని ఉపప్రధాని శ్రీ దేవీలాల్ వ్యాఖ్యానించారు.

తను ఒక దేశప్రధానిని, తమ పార్టీలో నవే అనేక పార్టీలు కలిసికట్టుగా ఎన్నుకొన్న నాయకుడిని, రచ్చకీడ్చి చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నాడనే వాస్తవాన్ని శ్రీ దేవీలాల్ మరచిపోజూశారని ఆంగ్ల త్రిక 'ఇండియా టుడే'కి అయన ఇచ్చిన ఇంటర్వ్యూ చెప్పకనే చెబుతోంది.

నిజంగానే శ్రీ వి.పి.సింగ్ చెన్నెముకలేని నాయకుడుకావచ్చు. ఆ విషయాన్ని స్వయంగా వి.పి.సింగే మరోరకమైన పూటలలో పత్రికాగోష్ఠులలోస్వతంత్రంగా చెప్పకోవ ఉండవచ్చు. అయితేమాత్రం! ఒక ఉపప్రధాని స్థాయివ్యక్తి, సాక్షాత్తూ ప్రధానమంత్రిని తమ పార్టీ నాయకుడిని ఇంత అప్రతిష్ఠాకరంగా తిట్టడం 'అసమ్మతి' కాక మరేమవుతుంది.

దేవీలాల్‌కు గురువైన చరణ్‌సింగ్ కూడా ఒకానొకప్పుడు మాజీప్రధాని ఇందిరాగాంధీపై కేసులుపెట్టి విచారణకై మురార్జీదేశాయ్ మంత్రివర్గం 'మగతనం లేకుండా' వ్యవహరిస్తోందని, తానొక్కడే వీరుడిగా వ్యవహరిస్తున్నానని వ్యాఖ్యానించి తీవ్ర వంక్షోభానికి కారణమయ్యారు. ఇప్పుడు దేవీలాల్ ఏకంగా ప్రధానమంత్రిని 'చెన్నెముకలేని నాయకుడి'గా బహిరంగంగా పేర్కొంటున్నారు.

పుత్రవాత్సల్యం కారణంగా పార్టీలో దేవీలాల్ ఒంటరివాడైపోయాడన్న ప్రచారం సర్వత్రా వ్యాపించి ఉన్న దశలో, దేవీలాల్ ఈ విధంగా రచ్చకెక్కి, 'బరితెగింపు'తో కూడిన వ్యాఖ్యలు చేయడం ప్రజలలో తనకుగల బలాన్ని చూపుకునే అని భావింపవలసివస్తోంది.

రాజకీయంగా, తాను ఒంటరివాడినై పోతున్నానని, తనకు గొడుగుపట్టినవారే ఇప్పుడు తనముంచి వేరైపోతున్నారని అయన గ్రహించకపోలేదు. ఇది తన రాజకీయ అస్తిత్వానికి పరీక్షాసమయం అని దేవీలాల్ గుర్తించలేదనుకోవడం పొరపాటు. శత్రువులెవరో, మిత్రులెవరో బాహాటంగా తేల్చుకోవాలనే పట్టుదల దేవీలాల్ వ్యవహారసరళిలో ప్రస్ఫుటమవుతోంది. సరిచూచుకుని, రాజీనామా అధికారంలో కొనసాగాలనే ధోరణి అయనలో కనిపించకపోవడానికి చారిత్రక కారణం 'చెన్నెముకగల నాయకుడు'గా ప్రజలు తనను అంగీకరిస్తారన్న దృఢవిశ్వాసమే.

నిజానికి దేవీలాల్‌ను అఖిలభారత స్థాయి నాయకుడుగా ప్రజల ముందు నిలపడానికి శరద్‌యాదవ్ మొదలుగా అనేకమంది 'తాయా' మద్దతుదారులు కృషి చేశారు. అయితే, శరద్‌యాదవ్, తె.పి.త్యాగి ఇద్దరూ తన తమ్ముడు, తన రాజకీయ ప్రత్యర్థి అయిన రంజిత్‌సింగ్‌కు కూడా సన్నిహితులైనందున, వారిని తగినంత దూరంలోనే ఉంచాలని దేవీలాల్ పెద్దకుమారుడు చౌతాలా అభిప్రాయపడ్డారు. అట్టి ఆజ్ఞాన్ని పాటించడంలో చౌతాలా కృతకృత్యుడయ్యాడు కూడా. క్రమంగా చౌతాలా ఒక్కడే దేవీలాల్‌కు అంతరంగికుడుగా మిగిలే పరిస్థితి ఏర్పడింది. దీనికి దేవీలాల్ ఏమాత్రం చలించలేదు. చంద్రశేఖర్ సాయంతో దేవీలాల్‌ను ప్రధానమంత్రిని చేయాలని చౌతాలా ఎకల యత్నాలు చేయగా వి.పి.సింగ్ నాయకత్వానికి దేవీలాల్‌ని అంగీకరించేటట్లుచేసి శరద్‌యాదవ్, లల్లూ ప్రసాద్ యాదవ్ అపరిమిత శ్రమించారు. అంతకి ఉపప్రధాని పదవైనా దేవీలాల్‌కు దక్కాలని చెప్పి చౌతాలా, అప్పటికే సమాధానపడ్డారు. సింగ్ నాయకత్వాన్ని సమర్థించడం ద్వారా దేవీలాల్ ప్రతిష్ఠ అమాంతం పెరిగింది. అయితే ఆ పెంబరం అట్టే కాలం నిలవలేదు. దేవీలాల్ బందు ప్రీతి అయిన మద్దతుదారులకు, ఎం.పీలకు పైతం భరించ శక్యంగాకపోయింది.

"తాయాకి బందు జన పక్షపాతం తప్ప మరేమీ అక్కర్లేదనుకుంటాను. మేమంతా తనతో కేవలం మూడేళ్ళుగా కలసి పోరాడుతున్న బాధ్యమని, బంధువులే తనకు శాశ్వతమని అయన అనుకుంటున్నారు" అని ఉత్తరప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యుడు శ్రీ బాలేశ్వర్‌యాదవ్ వ్యాఖ్యానించారు. ఒకవేళ దశలో దేవీలాల్ తన కుమారుడు చౌతాలా కోసమైనా రాజీనామా అస్త్రాన్ని సంధించడం అయన మద్దతుదారులనే దిగ్భ్రాంతి గొలిపింది. రాజీనామా తలంపును కనీసం తన మద్దతుదారులతోకూడా అప్పట్లో దేవీలాల్ చర్చించలేదు. వారంతా తనకు తండ్రి వలె తన వలుకుతారని దేవీలాల్ గుడ్డిగా నమ్మారు. జనతాదల్ అధ్యక్షునిగా జైపాల్‌రెడ్డిని నిలబెట్టాలని శరద్‌యాదవ్, అల్లూప్రసాద్‌యాదవ్‌లు పైతం పట్టుపట్టినా వినకుండా చౌతాలా బహిరంగ మద్దతు ప్రకటించారు దేవీలాల్.

పార్టీ కార్యదర్శి పదవిని చౌతాలాకు కట్టబెట్టడానికి వీలుగా శ్రీ బొమ్మై రమణకూర్‌ను ఆ పదవి నుంచి తప్పించారు.

ఇలా అన్ని సందర్భాలలోను, దేవీలాల్ తను అనుకున్నది తాను చేయడమే తప్ప అనుచరుల ఆనోదముద్ర కోసం ఎన్నడూ యత్నించలేదు.

అయితే, చౌతాలాను నిలిపి ముఖ్యమంత్రిని చేయడంలో గట్టి ఎదురుదెబ్బ తగిలిన పరిస్థితిలో అయన తన బలాన్ని తాను కూడదీసుకునే అవసరాన్ని గుర్తించారు.

గతవారంలో శ్రీ దేవీలాల్ శరద్‌యాదవ్‌ను బోలనానికి పిలిచి తన మద్దతుదారులందరూ తనను వదిలేసిపోయారని వాపోయినట్లుగా విశ్వసనీయవర్గాల కథనం. అయితే, "అయ్యా! దేవీలాల్! మీ పుత్రవాత్సల్యమే పార్టీకి, ప్రభుత్వానికి అతీతమే మీ బలానికి కూడా పీఠం తెమ్మన్నవి" అని శ్రీ శరద్‌యాదవ్, దేవీలాల్‌కు పీఠం వమలకుండా చెప్పేశారని ఆ వర్గాలు చెబుతున్నాయి.

తన గ్రామంలో జరుగుతున్న తేజీ వేడుకలకు తనతోసహా పాల్గొనవలసిందిగా దేవీలాల్ శరద్‌యాదవ్‌ను, నితీష్‌కుమార్, తె.పి.త్యాగిలను ఆహ్వానించారు. వారంతా ఆ ఆహ్వానాన్ని ఈ చెవితో విని ఆ చెవితో వదిలేశారు. వారంతా ఏనాడో ప్రధాని పక్షానికి చేరిపోయారు.

జనతాదల్‌లో పూర్వపు లోక్‌దల్(బి) వర్గానికి చెందిన వారంతా తనతో అండగా ఉన్నారని ఇటీవలి వరకు గొప్పగా చెప్పుకున్న దేవీలాల్‌కు ఇప్పుడు గుండె చెదరిపోయింది. అయితే, అయనకు దూరమైన మద్దతుదారులంతా ముక్తకంఠంతో చెబుతున్న విషయం ఒక్కటే. ఒక్క దేవీలాల్ పుత్రవాత్సల్యమే తాము అంగీకరించలేని విషయ

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మవిధములెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938-1972

మళ్లీ మొదటికి?

నక్సలైట్లకు, ప్రభుత్వానికి మధ్య కొద్దిమాసాల క్రితం కుదిరిన వియ్యం మళ్లీ కయ్యంగా మారడం ఆశ్చర్యాన్ని గొలవడం లేదు. కాని ఆవేదన కలిగిస్తున్నది.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అధికారంలోకి రావడంతోనే ఎంతో మేధోమథనం చేసి రూపొందించిన సామరస్యపూర్వక వ్యూహం సత్ఫలితాలనివ్వడం ప్రారంభించింది. ఇంతలోనే అది తీవ్రమైన ఎదురుదెబ్బలకు గురి అయింది. దాని ఫలాలు జన జీవనంలో గట్టిగా ప్రతిఫలించకముందే మళ్లీ ఘర్షణ మొదలయింది. ఎన్‌కౌంటర్లు, కిడ్నాప్‌లు, దహనకాండలు పునః ప్రారంభమయ్యాయి. ఇప్పటికప్పుడే మూడు ఎన్‌కౌంటర్లు జరిగిపోయాయి. నక్సలైట్లు ప్రతీకారబాట పట్టారు. పోలీసులు అణచివేత చర్యలు చేపట్టారు. నక్సలిజానికి శాశ్వత పరిష్కారం సాధ్యం కాదనే అభిప్రాయానికి ఆస్కారం కలుగుతున్నది.

ఆయుధాలు అప్పగించి లొంగిపోయే నక్సలైట్లకు క్షమాభిక్ష ప్రకటించే యోచన సాగుతున్నదని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి సోమవారంనాడు ప్రకటించారు. అమెరికానుంచి తిరిగి వచ్చీ రావడంతోనే ముఖ్యమంత్రి ఈ సమస్య పరిష్కారంపై దృష్టి కేంద్రీకరించారని అవగతమౌతున్నది. అయితే నక్సలిజం పరిష్కారానికి ఆదిలో ఆయన రూపొందించి అమలు చేసిన అపూర్వమైన వ్యూహానికి, ఈ క్షమాభిక్ష యోచనకు పోలికలేదు తేడా కనిపిస్తున్నది. గతంలో తెలుగు దేశం ప్రభుత్వం కూడా ఇటువంటి ప్రకటనలు చేసి ఏపాటి ఫలితాన్నీ సాధించలేకపోయిందన్న చేదు వాస్తవం డాక్టర్ చెన్నారెడ్డికి తెలియనిది కాదు. లొంగిపోయే నక్సలైట్లకు పునరావాసం కల్పించి ఆర్థికంగా ఆదుకొంటామని తెలుగుదేశం ప్రభుత్వం ప్రకటించింది. కాని, దానివల్ల ప్రయోజనం ఏమాత్రమూ కలుగలేదు. నక్సలైట్ల హింసాకాండ తగ్గుముఖం పట్టలేదు. అందుచేత డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వం చేస్తున్న క్షమాభిక్ష యోచనవల్ల కూడా పెద్దగా మేలు కలుగబోదని భావించవచ్చు.

సమస్య పరిష్కారంపట్ల ప్రభుత్వం తొలుత ప్రదర్శించిన నిబద్ధత, నిజాయితీ కొరవడినాయని అనుకోలేముకాని నక్సలైట్లతో ఇచ్చిపుచ్చుకునే ధోరణినుంచి ప్రభుత్వం నెమ్మది నెమ్మదిగా దూరమౌతున్నదనే అభిప్రాయం కలుగక మానదు. ఇది నిస్సందేహంగా నక్సలైట్లకు, పోలీసులకు మధ్య సంఘర్షణాపర్వాన్ని మళ్లీ ఆవిష్కరిస్తుంది. దీనివల్ల ఇరు వర్గాలకు ఎదురయే కష్టనష్టాలు ఎటువంటివి అయినప్పటికే ప్రజలకు మళ్లీ మరిన్ని బాధలు తప్పవన్నది ఖాయం. నక్సలైట్లతో చర్చలకు తాము ఇప్పుడుకూడా సిద్ధంగానే ఉన్నామని, గతంలో మాదిరి పోలీసు అణచివేతకు మళ్లీ ఆస్కారం కలిగించబోమని డాక్టర్ చెన్నారెడ్డి స్పష్టంగా పేర్కొన్నప్పటికే తిరిగి ఆరంభమైన నక్సలైట్ల హింసాకాండ అంతిమంగా పోలీసు అణచివేత చర్యలు ముమ్మరం కావడానికే దోహదపడి ప్రభుత్వానికి నక్సలైట్లకు మధ్య సగం తెరచుకొని ఉన్న తలుపులు తిరిగి మూసుకుపోతాయని చెప్పవచ్చు. ఫలితంగా డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వం ఎంతో చాకచక్యంతో రూపొందించి అమలు చేసిన నూతన సామరస్యపూర్వక వ్యూహం వల్ల ఇంతవరకూ కలిగిన ఫలితాలు వమ్ము అయిపోయి ఆ వైపుగా జరిగిన కృషి అంతా బూడిదలో పోసిన పన్నీరుగా మారడం ఖాయం. అదే జరిగితే డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించలేక పోగా అది మరింత తీవ్ర రూపం ధరించడానికే తోడ్పడిందనే అభిప్రాయానికి చోటు కలుగుతుంది.

డాక్టర్ చెన్నారెడ్డి మొదట్లో నక్సలైట్ల పట్ల సామరస్య ధోరణి ప్రదర్శించి వారిపైన, వారి సానుభూతిపరులపైన నిర్బంధకాండకు, అణచివేత చర్యలకు స్వస్తి చెప్పినందువల్ల పెక్కుమంది నక్సలైట్లు అడవుల్లోనుండి జనంలోకి వచ్చి సంబంధాలు పెంచుకొని తమ ఉద్యమానికి ప్రజా పునాదిని గట్టిపరుచుకున్నారు. అలాగే బెదిరించి భయపెట్టి అమితంగా వసూళ్లు కూడా చేసుకున్నారు. బహుశా అదనంగా ఆయుధాలు కూడా సంపాదించుకొని ఉంటారు.

ప్రభుత్వ నూతన వ్యూహం పరిపూర్ణంగా అమలుకాక నగంలోనే ముగిసిపోవడం వల్ల నక్సలైట్లకే మేలు జరిగిందనుకోవడానికి ఆస్కారం కలుగుతుంది. అందుచేత తొందరపడి నక్సలైట్ల మీద మళ్లీ తుపాకులు ప్రయోగించకుండా, పోలీసు దమనకాండకు, అణచివేతకు ఆదరాబాదరాగా తిరిగి పచ్చజెండా ఊపకుండా ప్రభుత్వం నిదానంగా ఆలోచించి అడుగు వేయవలసిన తరుణం ఇది. అలాగని పెచ్చరిల్లి హింసా విన్యాసం సాగించే నక్సలైట్లపై చర్య తీసుకోకుండా బుజ్జగించాలన్నది మా అభిమతం కాదు. కాని, నక్సలైట్లకు వేద ప్రజానీకంలో గట్టి పునాదులు కల్పించిన గిరిజన, గ్రామీణ ప్రాంతాలలోని పరిస్థితులలో గుణాత్మకమైన మార్పులు తీసుకురావడానికి, తద్వారా నక్సలైట్ల పలుకుబడిని దెబ్బతీయడానికి చిత్తశుద్ధితో చేయవలసిన ప్రయత్నం గట్టిగా చేయకుండా తిరిగి పోలీసులకు పని కల్పించడంవల్ల వ్యవహారం మరింతగా బెడిసికొడుతుందని చెప్పడమే మా ఉద్దేశం.

మోటారు వాహనాలపై జీవితపన్ను

రెండు సంవత్సరాల క్రితం ఒకానొక దుర్ముహూర్తంలో తెలుగుదేశం ప్రభుత్వం మోటారు వాహనాలపై (ద్విచక్ర వాహనాలతో సహా) జీవితపన్ను విధించే నిబంధనను ప్రవేశపెట్టింది. ఈ జీవితపన్ను లారీలకు, అద్దెకు తిరిగే బస్సులకు, టాక్సీలకు వర్తింపచేయలేదు. కాని అన్నిరకాల స్వంత వాహనాలకు వర్తింపచేసింది.

ఈ విషయంలో కొంతమంది కోర్టును ఆశ్రయించడం, ఒక సంవత్సరం తరువాత కోర్టువారు జీవితపన్ను మినూలు చేయడం తప్పులేదని తీర్పునివ్వడం, మన ప్రభుత్వం చంకలు గుద్దుకుని ఆ నిబంధనను అమలు జరుపడం జరిగింది.

కొన్ని పొరుగు రాష్ట్రాలలో ఈ జీవితపన్ను విధానం అమలులో ఉన్నది కదా మన రాష్ట్రంలో ఉంటే అభ్యంతరం ఏమిటనేది అప్పటి ప్రభుత్వవాదన. మన రాష్ట్రంలో పెంపుడుజంతువులకు కిలో బియ్యం పథకం అమలులో ఉందని మిగతా రాష్ట్రాలు ఈ పద్ధతిని ప్రవేశపెట్టాయా! లేదే! అటువంటప్పుడు ఈ జీవితపన్ను విధానాన్ని మిగతా రాష్ట్రాలతో ఎందుకు పోల్చుకోవాలి?

ప్రత్యేకంగా ఈ జీవితపన్ను విధానం ఎంతమంది చిన్న, మధ్య తరగతి కుటుంబీకులకు అశనిపాతంలా తగిలిందో అప్పటి ప్రభుత్వానికి పట్టలేదు.

చిన్నకారులపై జీవితపన్ను విధానం అమలువరచినా ఆక్షేపణలేదు. ఎందుకంటే సాధారణంగా కారు కలిగినవారు సంపన్నులైనా కావాలి లేదా ఆ కారు ఏదో ఒక కంపెనీదో ప్రభుత్వశాఖదో అయివుంటుందనేది సత్యం. సామాన్య, మధ్యతరగతి ప్రజలకు కార్లు వుండనే వుండవు.

ఇక ద్విచక్రవాహనాల విషయానికొస్తే ఇవి వున్నవారిలో దాదాపు 80 శాతం మంది మధ్యతరగతి వారు మిగిలినవారు అంతకు క్రిందిస్థాయి వారు అనేదానికి చేరే నిరూపణ అవసరంలేదు. వీరిలో 90 నుండి 95 శాతం వరకు బ్యాంకుల ద్వారానో, ఫైనాన్సు కంపెనీల ద్వారానో అప్పులు తీసుకొని ద్విచక్ర వాహనాలకు ఖరీదుచేసి, వీటికి అతికష్టం మీద వెలవెలా కిస్తీలు చెల్లిస్తూ కాలం గడుపుతున్నారు వీరిలో చాలామంది చిన్న వ్యాపారులు, పాల వ్యాపారులు కూడా ఉన్నారనే సత్యాన్ని మనం మర్చిపోకూడదు. ఈ ద్విచక్రవాహనాల స్వంతదార్లు ప్రస్తుత పరిస్థితులలో వారి ఉద్యోగ అవసరాలకు, వ్యాపార అవసరాలకు తప్పనిసరై అప్పులద్వారా ఈ వాహనాలకు ఖరీదు చేశారనే నిజాన్ని మనం మరువకూడదు.

ఈ బడుగువర్గాలపైన చేసిన జీవితపన్ను అనే కత్తి చేటు ఎంత కనికరంలేనిదో తెలుసుకోవాలంటే గత సంవత్సరం జీవితపన్ను కట్టలేక వాహనాలను నడుపుతూ వదులుకున్న ఉదంతాలు వున్నాయి గత సంవత్సరం మార్చి 31 తేదీ తరువాత జీవితపన్ను కట్టలేదనే సాకుతో అనేక ద్విచక్ర వాహనాలను పట్టుకొని వేలంచేసి అమ్మివేసిన సంఘటనలు వున్నాయి

ఈ జీవితపన్ను కట్టవలసిన నిబంధన వలన అనేకమంది మధ్యతరగతివారు ద్విచక్ర వాహనాలను ఖరీదు చేయటానికి విముఖత చూపుతున్నారనేది నిస్సందేహం.

అసలు ఈ ద్విచక్ర వాహనాలు వాడేవారిలో ఎక్కువమంది బడుగు, మధ్యతరగతివారు, చిన్నచిన్న వ్యాపారస్తులు. పెరుగుతున్న జీవనవేగాన్ని తట్టుకోవడానికి స్థోమతు ఉన్నా లేకపోయినా ఈ ద్విచక్ర వాహనాలను ఖరీదుచేయటం తప్పనిసరి అవుతోంది. 90 శాతం వాహనాలు నిత్య అవసరాల నిమిత్తం అనగా, వ్యాపార ఉద్యోగాల వ్యవహారాల కోసం ఉపయోగింపబడుతున్నాయే కాని, విలాసార్థం, వినోదార్థం ఉపయోగింపబడేవి బహుకొద్ది అంచెలంచెలుగా పెరిగిపోయిన పెట్రోలు ధరల వలన అసలు ఈ వాహనాలను ఉపయోగించి మనుగడ సాగించడమే మధ్యతరగతి ప్రజలకు చాలా కష్టమైపోతోంది. దీనికితోడు ఒకేసారి జీవితపన్ను కట్టడం అంటే సామాన్య ప్రజలకు ఎంత భారమో గత ప్రభుత్వం గ్రహించక వారిని కడగండ్లపాలు చేసింది.

అసలు చాలామంది వాహనానికి మరమ్మత్తులు వస్తే అవి చేయించుకొనే డబ్బు సమకూడక చాలారోజులు వాహనాన్ని మూలపెట్టే ఉదంతాలు కోకొల్లలు. అటువంటివారు ఒకేసారి జీవితపన్ను కట్టడం సాధ్యమేనా?

ద్విచక్రవాహనానికి రమారమి జీవితపన్ను రు 1200 దాకా ఉంటుంది అదే ప్రతి మూడునెలలకు కట్టే విధానంలో దాదాపు 80 రూపాయలు అయితే సరిపోతుంది. జీవితపన్ను ప్రవేశపెట్టిన తరువాత అది కట్టలేక వాహనాలను కోల్పోయినవారి దీనావస్థ వర్ణనాతీతం.

ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచనచేసి కనీసం ద్విచక్ర వాహనాలపై జీవితపన్ను రద్దుచేస్తే సామాన్య మానవుడికి కొంత కూరట కలిగిస్తుంది. అంతే కాకుండా గత సంవత్సరం ఈ జీవితపన్ను కట్టలేక పోయినవారి దగ్గరనుంచి వాహనాలను ప్రభుత్వ సిబ్బంది స్వాధీనపరుచుకుని కొన్ని నెలల తరువాత వేలంలో విక్రయించారు. అట్టి వాహనాల వివరాలను సేకరించి ఆ అభాగ్యులకు నష్టపరిహారాన్ని అందజేస్తే ఎంతో సముచితంగా ఉంటుంది మన దేశంలో అనేక లక్షలమంది వ్యాపారస్తులు, బడా పారిశ్రామికవేత్తలు సినిమా నటీనటులు తదితరులు పన్నులు ఎగవేస్తూ ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు నష్టాన్ని కలిగిస్తున్నారు. దీనిని అరికట్టడం కొన్ని దశాబ్దాలుగా ప్రభుత్వానికి వీలుపడడంలేదు అదిగాక అనేకమంది అక్రమ మార్గాలద్వారా దనార్జనచేస్తూ ప్రభుత్వానికి దొరకకుండా దర్జాగా జీవితాన్ని సాగిస్తున్నారు. ద్విచక్ర వాహనాలకు జీవితపన్ను కట్టలేదనే చిన్న తప్పుకు మధ్య, అల్పాదాయ వర్గాల ప్రజలను దోషులను చేసి వారి వాహనాలు స్వాధీనం చేసుకొని వేలం చేసే అమ్మటం ఎంతో విచారకరం. వారు అసలు పన్నుకట్టమని చెప్పటంలేదు కదా. ఒకేసారి అంతసొమ్ము కట్టలేమని మొరపెట్టుకుంటున్నారు.

అందువలన ఈ జీవితపన్నును వెంటనే రద్దుచేసి గతంలో నష్టపడిన వారికి పరిహారం చెల్లించినచో గత ప్రభుత్వం చేసిన అక్రమ చర్యను సరిదిద్దినట్లు కాగలదు. దీనివలన ప్రభుత్వానికి ఏమీ నష్టంకూడా లేనప్పుడు తగు చర్యలు వెంటనే తీసుకొంటే ఎంతో బాగుంటుంది.

-యడవిల్లి సూర్యప్రకాశరావు

మంచిమాట

సత్పురుషులు విషయ సుఖముల నుండి వెనుదిరుగుటకు బ్రయత్నింతురు, ఎన్ని విఘ్నము లెదుర్కొన్నను సరేవారు వారి కార్యములను విడువక కొనసాగించుచుందురు.

- ధమ్మపదము

టెన్నిస్‌లో కృష్ణన్‌ల విశిష్టత

భారతదేశానికి చెందిన పదిహేడు సంవత్సరాల లియాండర్ పేస్ ఇటీవల జరిగిన వింబుల్డన్ టెన్నిస్ పోటీలో జూనియర్ వింబుల్డన్ టైటిల్‌ను గెలుచుకొన్న సంగతి తెలిసిందే. అయితే జూనియర్ వింబుల్డన్ టైటిల్‌ను గెలుచుకొన్న తొలి భారతీయుడు రామనాథన్ కృష్ణన్.

ఆ మాటకొస్తే ఆసియా ఖండానికి చెందిన వారిలో మొట్ట మొదటిగా ఈ టైటిల్‌ను సాధించిన మనతకూడా రామనాథన్ కృష్ణన్‌కే చెందుతుంది. 1954లో రామనాథన్ కృష్ణన్ ఈ టైటిల్‌ను గెలుచుకొన్నారు. పదిహేడు సంవత్సరాల తరువాత తిరిగి వింబుల్డన్ జూనియర్ టైటిల్‌ను రామనాథన్ కృష్ణన్ కుమారుడు రమేష్ కృష్ణన్ గెలుచుకోవడం విశేషం. 1971లో రమేష్ కృష్ణన్ అమెరికాకు చెందిన డేవిడ్ సీలర్‌ను 6-0, 6-2 స్కోరులో ఓడించి, ఈ టైటిల్‌ను సాధించి తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకొన్నాడు. అలాగే తండ్రీ కొడుకులు ఒకే అంతర్జాతీయ టెన్నిస్ ఈవెంట్‌లో పాల్గొన్న విశిష్టతకూడా వీరిద్దరికే చెందుతుంది. 1985లో అమెరికాలోని "లాంగ్ వుడ్ అండ్ సౌత్ ఆరెంజ్" టోర్నమెంట్స్‌లో రామనాథన్ కృష్ణన్, రమేష్ కృష్ణన్‌లు ఇద్దరూ పాల్గొన్నారు.

1937లో జన్మించిన రామనాథన్ కృష్ణన్ తన పదకొండవ సంవత్సరంలోనే టెన్నిస్ ఆడడం ప్రారంభించారు. పదమూడో ఏట జాతీయ టెన్నిస్ జూనియర్ ఛాంపియన్ షిప్ టైటిల్‌ను సాధించారు. భారత టెన్నిస్ క్రీడాకారులలో రామనాథన్ కృష్ణన్ ఆడినంత సుదీర్ఘ కాలం మరెవరూ టెన్నిస్ ఆడలేదని చెప్పవచ్చు. ఇప్పటికీ కూడా ఆయన వెటరన్ ఈవెంట్స్‌లో మరుకుగా పాల్గొంటున్నారు.

మన ఆర్థిక వ్యవస్థ అసలు రుగ్మతలు

వర్తమాన దేశాల విదేశీ రుణభారం 1988 నాటికే 1.3 ట్రిలియన్ డాలర్లకు చేరింది. అంటే ఇరవైఐక్షల కోట్ల రూపాయలన్న మాట. అందులో 53 బిలియన్ డాలర్లు అంటే 80 వేల కోట్ల రూపాయల అప్పు భారతదేశానిదేనని పి టి ఐ వార్తా సంస్థ 22.3.89న తెలియజేసింది ఈ అప్పల బొమ్మను చేత బట్టి పరిపాలన మొదలుపెట్టిన ప్రంట్ ప్రభుత్వం పొదుపు చర్యల పేరుతో అనేక ప్రయోగాలు ప్రారంభించింది. పెట్రోలు పొదుపు ప్రయోగం ప్రజల ఆగ్రహాన్ని చవిచూచింది. ఇప్పుడు విదేశీ యాత్రలు, విహారయాత్రల మీద ఆంక్షలు విధించారు. ఏమి విధించినా ఉపవాసం చేసి అన్నం మిగిలించండి అన్న పద్ధతిలో పాలన సాగుతున్నది. లోపభూయిష్టమైన, అశాస్త్రీయమైన రాజకీయ పాలనల వల్ల మన రుణభారం ఈ నాటికి 260 వేల కోట్ల రూపాయలకు చేరింది. ఇది మన జాతీయాదాయంలో సగం ప్రతి భారతీయుడి నెత్తిమీద 3500 రూపాయల అప్పు ఉంది. ఇలాంటి స్థితిలో దేశాన్ని అప్పుల ఊబిలో కూరుకుపోనీయుమను, స్వయం పోషకశక్తిని సమకూర్చిపెడతామని ప్రధాన మంత్రి శ్రీ వి.పి.సింగ్, ఆర్థిక మంత్రి శ్రీ మధుదండావతే బల్లగుద్ది చెబుతున్నారు. కాని వీరు 1990-91 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ స్వరూపం స్వభావం అన్ని విధాలా కాంగ్రెస్ వాళ్ళ పాత బడ్జెట్‌లనే పోలి ఉంది. పెట్రోలు రేటు, రైలు చార్జీలు పెంచటం, రక్షణ వ్యయాన్ని పెంచటం ఉదాహరణలుగా తీసుకోవచ్చు.

వి.పి.సింగ్‌గారు ఆర్థిక మంత్రిగా ఉన్న రోజుల్లో మనదేశం అప్పుల ఊబిలో నుండి బయటపడాలంటే, నాలుగు పనులు చెయ్యాలని సూచించారు. అవి ఏమంటే 1. లోటు బడ్జెట్ పిదానం విరనాడటం. 2 విదేశీ వాణిజ్యంలో లోటును నివారించడం. 3. ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించడం. 4. ఇతర దేశాలకు పెట్టుబడి తరలిపోకుండా చూడటం. జనతాదళ్ ఎన్నికల ప్రణాళికలో కూడా ఈ నాలుగు అంశాలు చోటు చేసుకున్నాయి. కాబట్టి ఈ అంశాల మీద ప్రభుత్వం దృష్టిని సారించవలసిన అవసరం ఉంది

స్వదేశీ, విదేశీ అప్పు అంతకంతకు పెరిగిపోతున్నది. రూపాయి విలువ వేగంగా పడిపోతున్నది. మొత్తం ఆదాయంలో వడ్డీ చెల్లింపులకే మూడోవంతు వెళ్ళిపోతున్నది. ఇంకోరకంగా చెప్పాలంటే చేసిన అప్పుల్లో 54 శాతం వడ్డీ చెల్లింపులకు పోతోంది. నుంకౌలు, పన్నుల ద్వారా వసూలవుతున్న ప్రతి వంద రూపాయల్లో 30 రూపాయలు వడ్డీల కింద ఇచ్చేస్తున్నారు

అభివృద్ధి వ్యయం 30 శాతానికి పడిపోయిందంటే 70 శాతం నిధులు పాలన మీదనే ఖర్చు అవుతున్నాయి. బడ్జెట్‌లో లోటు ద్రవ్య సరఫరాను దెబ్బతిసి ద్రవ్యోల్బణాన్ని పెంచుతోంది. సబ్సిడీలన్నీ ధనికుల గుప్పిటిలోకి వెళ్ళి బడ్జెట్‌లో సింహభాగాన్ని మింగేస్తున్నాయి. బహుళ జాతి సంస్థల్ని, ప్రవాస భారతీయుల్ని విపరీతంగా ఆహ్వానిస్తూ, కొత్త పారిశ్రామిక విధానం విదేశీమారక నిల్వల్ని పెంచుతుందని మధు దండావతేగారు అంటున్నారు ఇది విదేశీయుల దోపిడికి ద్వారాలు తెరవటమే అవుతుంది ఇండియా ప్రధాన సమస్య అభివృద్ధి లేమికాదు గాని ఆదాయ పంపిణీలోని అసమానతలే. విదేశీ రుణం మీద వడ్డీలు కట్టటానికి ఎగుమతులు పెంచాలనే నెపంతో మన ప్రజల నోటికాడ కూడు సైతం ఎగుమతి చేసే పద్ధతి కొనసాగుతోంది. అందుకోసం మనం నిత్యావసర వస్తువుల కొరతను ఎదుర్కొంటూ అధిక ధరలు చెల్లించుతున్నాం. మనమంతా వస్తువుల్ని అధిక ధరలకు కొనడం ద్వారా విదేశీ అప్పు మీద వడ్డీ తీరుస్తున్నాం. అప్పు అసలు తీర్చాలంటే ఇంకా ఎన్నిత్యాగాలు చెయ్యాలో! రూపాయి విలువను రక్షించటానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలూ తీసుకోవటం లేదు. పైగా అప్పు ఇచ్చిన దేశాల కోరిక మేరకు రూపాయి విలువను తగ్గిస్తూపోతున్నది. ప్రస్తుతం రూపాయి విలువ 12 పైసలకు దిగజారింది అంటే ఈ పంచవర్ష ప్రణాళికలన్నీ ఎందుకో అర్థం కావడం లేదు.

ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించాలని అందరూ అరుస్తుంటారేగాని తగ్గించరు. ఈ ప్రణాళికేతర వ్యయంలో 66 శాతం వరకు-రుణాల మీద వడ్డీ, రక్షణ, సబ్సిడీలు అనే మూడు అంశాల మీదే ఖర్చు అవుతోంది. రక్షణ వ్యయం 15 వేల కోట్ల రూపాయలకు పెంచారు. ప్రణాళికేతర వ్యయాన్ని ఒక్క సంవత్సరం ఆపివేస్తే విదేశీ రుణం పూర్తిగా తీరిపోతుంది కాని వర్ధమాన దేశాలన్నీ, అగ్రరాజ్యాలు ఎగదోసే తగాదాలలో చిక్కుకుని ఆయుధాలు కొనుక్కొని బుద్ధిహీనంగా యుద్ధాలు చేసుకుంటున్నాయి. యుద్ధభయంలేని వాతావరణాన్ని సృష్టించుకుని, రక్షణ వ్యయం అసలు లేకుండా చేసుకోవాలి. ఈ ఖర్చు మొత్తం విద్య, ఆరోగ్యం, నిర్మాణాల కోసం వినియోగిస్తే దేశం ఎంతో అభివృద్ధి చెందుతుంది. వస్తున్న ఆదాయంలో 20 శాతం కేంద్రమే ఖర్చు పెట్టుకుంటున్నది. గంటకు 11 కోట్ల రూపాయలు కేంద్రం తన మీదే ఖర్చు చేసుకుంటున్నది. అంటే దాదాపు 60 గ్రామాల వార్షికాదాయం కేంద్రానికి ఒక్క గంటకు ఖర్చు. 1989-90లో కేంద్రం చేసిన ఖర్చు 95 వేల కోట్లు అయితే అందులో అభివృద్ధి ఖర్చు 25 వేల కోట్లు మాత్రమే.

ఎక్సైజ్ మంకం లేకపోతే లీటరు పెట్రోలు రెండు రూపాయలకే దొరికేది. కాని వినియోగదారుడి రక్తాన్ని పీల్చటానికి కేంద్రం సదాకాచుకొని ఉంది. మనకు కొరతగా ఉన్న వస్తువుల్ని ఎగుమతి చేయటం ద్వారా కృత్రిమ కొరతను కేంద్రమే పెంచుతున్నది. అధిక ధరలకు, ఆకలి చావులకు ప్రభుత్వమే తోవ చూపిస్తున్నది. కడుపునిండా తిండికి నోచుకోని జనం కోట్లాది మంది ఉండగా సూపర్ కంప్యూటర్లు దిగుమతి చేసుకుంటాననడం ఎవరి కోసం? సారాయిని ప్రభుత్వం నిషేధించకపోగా, స్వయంగా తానే తయారు చేసి అమ్ముతూ, ఇంత ఆదాయాన్ని వదులుకోవడం ఎలా అని ప్రశ్నిస్తూ ఉందంటే ఈ ప్రభుత్వానికి ప్రజా క్షేమం పట్ల ఎంత శ్రద్ధ ఉందో అర్థం కావడం లేదా? గాంధీజీని స్మరించటం తప్ప ఆయన చెప్పిన మద్యపాన నిషేధానికి ఎన్నడైనా నడుం బిగించిందా ఈ ప్రభుత్వం? కాపిటల్ వస్తువులు అధికంగా దిగుమతి చేసుకుంటూ, వినియోగ వస్తువుల్ని ఎగుమతి చేయటం దారుణం

ప్రతి ఏడాదీ పన్ను వసూళ్ళు 15 శాతం పెరుగుతున్నాయి. అంటే ప్రతి అయిదేళ్ళకు రెట్టింపు అవుతున్నాయి. మనం ఉత్పత్తి ఎంత ఎక్కువ చేస్తే ప్రభుత్వానికి అంత ఎక్కువ ఆదాయం వస్తుంది ప్రతి వస్తువు మీద పన్ను విధించటం ద్వారా ధరలు ఎక్కువౌతాయి. అందుకే ఇండియాలో ఉత్పత్తి ఎంత పెరిగినా ధరలు తగ్గవు. 890 మిలియన్ టన్నుల పెట్రోలు కృష్ణా-గోదావరి బేసిన్‌లో దొరుకుతుంది. అది మొత్తం బయటికి తోడటానికి మన పాలకులకు మనసొప్పదు. వందేళ్ళపాటు దాని మీద చాకిరీ చేయిస్తారు. పెట్రోలు దిగుమతి చేస్తూనే ఉంటారు. దాని మీద పన్నులు వేస్తూనే ఉంటారు. పెట్రోలుకు బదులు ఆల్కాహాలును ఉపయోగించదలిస్తే మనకు విస్తారమైన చెరకు పరిశ్రమ ఉంది, శాస్త్రజ్ఞులూ ఉన్నారు. అయితే మన మేధావుల్ని విదేశాలకు పంపిస్తాముగాని వారిని ఇక్కడ వినియోగించుకోలేము. వాస్తవానికి మనకు స్వయం సమృద్ధి ఉంది. కాని దోపిడీ వర్గాల ప్రయోజనాల రక్షణ కోసం సామాన్యులు బలి అవుతున్నారు. ఎండ విపరీతంగా కాచే మనదేశంలో సౌరవిద్యుత్తు పథకాలు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడ్డాయి. విస్తారమైన వానకురిసే మనదేశంలో మంచినీటికి నోచని గ్రామాలు ఇంకా 1,61,722 ఉన్నాయి. ఇన్నేళ్ళ ప్రణాళికలు, బడ్జెట్‌లు పేదరికాన్ని పారదోలకపోగా, బడా పారిశ్రామికుల బొక్కసాలు నింపాయి. నల్లధనం పేరుకపోయింది. స్విస్ బ్యాంకుల్లోకి మన డబ్బు తరలి వెళ్ళింది అందుకే ఆదాయ పరిమితి చట్టాన్ని తెచ్చి, ఒక ఏడేళ్ళ పాటు ఎగుమతులు-దిగుమతులు రెంటినీ నిషేధించాలి బహుళ జాతి సంస్థల్ని దేశం నుండి వెళ్ళగొట్టాలి. ప్రవాసభారతీయుల పెట్టుబడులు మనకు అక్కరలేదు. మనకు ఉన్నంతలో ముడుచుకోగలిగితే అందరికీ సమృద్ధిగా అన్నీదొరికే రోజు వస్తుంది.

-నూర్‌బాషా రహంతుల్లా

కంప్యూటర్ కబుర్లు

మానవ మస్తిష్కానికి జత

మన మెదడులో 14 ఇక్షల సెల్స్ వుంటాయని, అవే మన హావభావాలను, క్రియలను బయల్పరుస్తుంటాయని అంటారు. సెల్స్‌లో కొన్ని చురుకుదనం కోల్పోతుంటాయి కూడా. మెదడు పనిచేసే తీరు ఎంతో విచిత్రమైనది. దీని ఆధారంగా బ్రిటన్ శాస్త్రవేత్తలు ఎన్నెన్నో పరిశోధనలు చేసి ఒక విమాత్మమైన కంప్యూటర్‌ను రూపొందించారు. నూతన విషయాలను అవగాహన చేసుకొని, వాటిని విశ్లేషించి, స్వతంత్ర నిర్ణయాలను తీసుకోగలిగే సామర్థ్యం కలిగివున్న మెదడుకు దీటుగా యాంత్రికమైన మెదడును సృష్టించి కంప్యూటర్‌కు రూపకల్పన చేసారు. నిర్ణయశక్తికి ఆలంబనయిన 'న్యూరల్ నెట్స్' (మెదడులోని వాడీ వలయాలు)తో సరి సమానమైన వాటిని కంప్యూటర్‌లో అమర్చారు. ఈ కంప్యూటర్ ప్రోటీనుల నిర్మాణాలను ఆకారాలను 95 శాతం నిర్దిష్టంగా సెకన్లవ్యవధిలో తెలుపగలదు నిజానికి మనం వాడే వివిధ ఔషధాలలోని వలురకాల ప్రోటీనుల శక్తి సామర్థ్యం, పనిచేసే తీరు, చేకూర్చే సత్ఫలితాలు ఆయా మందుల తయారీపై ఆధారపడి వుంటాయి. అటువంటి ప్రోటీన్‌ల నిర్మాణం, ఆకారం ఈ కంప్యూటర్ ద్వారా సులువుగా, కాలహరణం లేకుండా తెలుసుకోగలగడంతో వైద్యరంగం సమున్నత శిఖరాలకు చేరి మానవాళికి ఎంతగానో ఉపయోగపడగలదు ప్రోటీనులతో ఔషధాల ఉత్పత్తి చేసేటప్పుడు, వాటివలన సంభవించే సైడ్‌ఎఫెక్ట్స్‌ను ముందుగా తెలుసుకోగలగడం, ప్రోటీనులపై లోతైన పరిశోధనలు చేయగలిగే వీలుకలగడం ఈ కంప్యూటర్‌తో సాధ్యపడగలదు.

-శ్రీవాసవ్య

దేశ ప్రధాని రాజీనామా

ప్రధాని శ్రీ వి. పి సింగ్ జూలై 14వ తేదీ నాడు రాజీనామా చేయుటకు సిద్ధపడినాడు క్రొత్త నాయకుని ఎన్నుకొనుటకు వెంటనే పార్లమెంటరీ పార్టీ సమావేశమునకు ఏర్పాటుచేయవలసినదిగా జనతాదళ్ అధ్యక్షునకు నేషనల్ ఫ్రంట్ అధ్యక్షునకు ఆయన లేఖలు వ్రాసినాడు

తన రాజీనామాను రాష్ట్రపతికి పంపియుండెడివాడననియు, అయితే ఫ్రంట్, జనతాదళ్‌లకు ప్రత్యామ్నాయ నాయకుడు లేకపోయినచో కాంగ్రెస్ తిరిగి అధికారము చేపట్టుటకు తోవ చూపినట్లగుననియు శ్రీ వి. పి. సింగ్ తనరాజీనామా లేఖలో వ్రాసినాడు.

శ్రీవి. పి సింగ్ ప్రధాన మంత్రి పదవికి రాజీనామా చేయునపుడు ఆ రాజీనామాను రాష్ట్రపతికి పంపియుండవలసినది తన పార్టీ అధ్యక్షునకు పంపుట రాజ్యాంగ సమ్మతము కాదని నా అభిప్రాయము

జనతాదళ్ నాయకుడుగా శ్రీ వి పి. సింగ్ ఎన్నికయిన తర్వాత రాష్ట్రపతి ఆయనను ప్రధాన మంత్రిగా వ్యవహరించుటకు ఆహ్వానించి ఈ క్రింది విధముగా ప్రమాణము చేయించినాడు!

"నేను దేవుని మీద ప్రమాణము చేసి చెప్పుచున్నాను. చట్టప్రకారముగా నిర్మింపబడిన భారత రాజ్యాంగమునందు విశ్వాసముంచి దానికి విధేయుడనై విశ్వాసముతోను అంతరాత్మ సాక్షిగాను భారతదేశ ప్రధానిమంత్రిగా నా విధులను నెరవేర్చెదను రాజ్యాంగమును చట్టమును అనుసరించి భయముగాని, అభిమానముగాని ప్రేమగాని ద్వేషముగాని లేకుండ అన్ని రకములైన ప్రజలకు న్యాయము చేసెదను"

పార్లమెంటు సభ్యులలో అధిక సంఖ్యాకుల బలముతో నాయకుడుగా ఎన్నికయగువరకే ఆయన తన పార్టి మనుష్యుడు. ప్రధానమంత్రిగా ప్రమాణము చేసిన తర్వాత రాజ్యా

అమాయకులకు బాసటగా నిలవాలి

కావలి, జూలై 31 [నవవార్త] మోసపోయిన వినియోగదారులకు చట్టపరంగా న్యాయం కలుగజేసే దృక్పథంతో ఏర్పాటు చేయబడిన రిడ్రెసెల్ ఫోరమ్స్ ఎంతో సమర్థవంతంగా పని చేస్తున్నాయని, అయితే ఫోరమ్ పరిధికి రాని అంశాలపై తలెత్తే వివాదాలను కొందరు 'ఫోరమ్'లకు కేసుల రూపంలో దాఖలు చేస్తున్నారని వాటి వల్ల రిడ్రెసిల్ ఫోరమ్'ల విలువయిన కాలం వృధా అవుతుందని నెల్లూరు జిల్లా రిడ్రెసిల్ ఫోరమ్ అధ్యక్షుడు, జిల్లా సెషన్స్ జడ్జి అయిన శ్రీ వి. వీరరాఘవన్ తెలియజేసారు

కావలి వినియోగదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మున్సిఫ్ కోర్టు ఆవరణలో ఏర్పాటు చేయబడిన వినియోగదారుల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ కొరకు ఏర్పాటు చేయబడిన న్యాయస్థానాలను సరైన రీతిలో ఉపయోగపరచుకునేందుకు ప్రజలను చైతన్యవంతం చేసే బాధ్యతను స్వీకరించి వినియోగదారుల సంక్షేమ సంఘాలు గట్టిగా కృషి చేయాలని కోరారు. సమాజంలో నిరుపేదలుగా వున్న వారు, గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న అమాయకులకు సంక్షేమ సంఘాలు బాసటగా నిలవాలని ఆయన హితవు పలికారు

ప్రభుత్వ గుర్తింపును పొందని బి ఇడి. కళాశాలలో చదివే విద్యార్థులు ఆ తరువాత తమను పరీక్షలలో కూర్చునేందుకు ప్రభుత్వం అనుమతించడంలేదని, తమకు న్యాయం చేయాలని క్రెసిల్ కోర్టులో కేసులు దాఖలు అవుతున్నాయని, అయితే 'ఫోరమ్'లు ఇలాంటి కేసులను తమ పరిధిలోకి తీసుకొనే అవకాశం లేదన్నారు. మోసపోయిన తర్వాత న్యాయం కోసం పోరాడే బదులు ముందుగానే మోసాన్ని గ్రహించి వాటికి దూరంగా వుండాలని అన్నారు.

నెల్లూరు వినియోగదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ యం. సుందరాచారి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ అధీనంలో వున్న సంస్థలను ప్రథమంలో 'ఫోరమ్'ల పరిధిలోకి అనుమతించడం జరగలేదని, అయితే వినియోగదారుల సంఘాలు ఈ విషయమై ప్రభుత్వంపై వత్తిడి తీసుకు రావడంతో ప్రస్తుతం ప్రభుత్వ సంస్థలు కూడా జిల్లా కోర్టుల పరిధిలోకి చేర్పబడ్డాయని ఇది సంఘాల విజయమని అన్నారు. కావలి వినియోగదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ జి. ఎంద్రశేఖరరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో కార్యదర్శి శ్రీ డి. అజయ్‌కుమార్ నివేదికను సమర్పించారు. నెల్లూరు జిల్లా పౌరసంబంధ శాఖ అధికారి శ్రీ యం. రామమూర్తి, కావలి తూనికల కొలతల అధికారి, శ్రీ ఎం. రామమూర్తి, కావలి ఆర్.డి.ఓ. శ్రీ జి.ఎస్.కె.గాంధీ, నెల్లూరు పట్టణ వినియోగదారుల కార్యదర్శి శ్రీ సి హెచ్. రమణయ్య మండల తనిఖీ అధికారి శ్రీ కె. అరవింద కుమార్ రెడ్డి తదితరులు ఈ సందర్భంగా ప్రసంగించారు.

గ్రామపంచాయతీ కార్యాలయము

కోరుకొల్లు, కృష్ణాజిల్లా

రె.క.నెం. 110/90, తేది: 30.7.90

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా, కలిదిండి మండలము, కోరుకొల్లు గ్రామ పంచాయితీ కార్య నిర్వహణాధికారిచే ఈ దిగువ వివరములుగల సామానులు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు కార్యనిర్వహణాధికారిచే గాని లేక వారివల్ల అధికారము పొందినవారిచేగాని ది. 13 8.90 సాయంత్రము 4 00 గంటల వరకు స్వీకరించి, అదేరోజు హాజరైన టెండరుదార్లు సమక్షమున సాయంత్రము 4.30లకు టెండర్లు తెరువబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరము	పరావతు
1.	1990-91 సం.నకు స్టేషనరి P.H. ఆర్టికల్స్, P.W. స్కీములకు సామానులు, క్లాసు-IV సిబ్బందికి యూనిఫారం సప్లయి చేయుట.	200/-
2.	తుపానుకు పోయిన ట్యూబులైట్లు స్థానే. 4' ట్యూబులైట్లు, డోములు M. V. లాంపు డోములు, 2అడుగుల బ్రాకెట్లు, డోములు, కెపాసిటరు (క్రొత్తది)	200/-

Note:వస్తువులు వివరములు ఆఫీసు పనిచేయువేళలయందు తెలుసుకొనవచ్చును.

(సం.) ఎ.వి. నరసయ్య,
కార్యనిర్వహణాధికారి.

గుంటూరు మునిసిపాలిటి,
ఇంజనీరింగ్ విభాగము

టెండరు నోటీసు

ఇ.టి.నెం. 19/90, ది. 28-7-90

ఈ ఆఫీసు లోకల్ డిస్ట్రిబ్యూషన్ టెండరు నోటీసులో తెలుపబడిన రు.6,86,600.00 విలువగలిగిన(ఇ.ఎస్.స్కీము) రోడ్ల పనులు, స్కూలు భవనములకు సంభవించిన పనులకు సీలువేసిన టెండర్లు ఆఫీసు వేళలయందు రిజిష్టర్డు కంట్రాక్టర్ల వద్దనుండి ది. 16-8-90 సాయంత్రం 3గంటల వరకు మునిసిపల్ కమీషనర్‌గారిచే గాని లేక వారిచే నియమింపబడిన అధికారిచేగాని టెండర్లు స్వీకరించబడును.

మునిసిపల్ ఇంజనీరు వారి కార్యాలయంలో సదరు పనుల వివరములు తెలుపు లోకల్ డిస్ట్రిబ్యూషన్ టెండరు నోటీసును ఆఫీసు వేళలయందు పొందవచ్చును. సదరు నోటీసును అనుసరించి టెండరు షెడ్యూలు ఖరీదు మరియు ధరావత్తు చెల్లించవగును.

సదరు షెడ్యూల్సు కొరకు లోకల్ డిస్ట్రిబ్యూషన్ టెండరు నోటీసులో చూపించిన విధంగా ఖరీదు డబ్బును మున్సిపల్ ట్రెజరీలో తేది. 10-8-90 మధ్యాహ్నం 1గంట లోపల కట్టిన చలానా రసీదులో అప్లికేషన్ పారంలు తేది. 10-8-90 సాయంత్రం 5గం. వరకు స్వీకరించబడును. ఆ తదుపరి వచ్చిన చలానాలు స్వీకరించబడును. సదరు షెడ్యూలు తేది. 13-8-90 సాయంత్రం 5 గంటల వరకు ఇవ్వబడును.

టెండరు ధరావత్తు సొమ్మును తేది. 16-8-90 మధ్యాహ్నము 1గంట లోపల మునిసిపల్ ట్రెజరీలో చెల్లించవలెను. లేద సదరు మొత్తమును షెడ్యూలు బ్యాంకుకు చెందిన డిమాండ్ డ్రాఫ్టును మునిసిపల్ కమీషనరుగారి పేరిట తీసుకొని టెండరుతో జతపరచవలెను. టెండరు ధరావత్తు సొమ్మును చెక్కుల ద్వారా స్వీకరించబడవు. అట్లు లేనిచో తిరస్కరించబడును.

మునిసిపల్ కౌన్సిలువారుగాని కాంట్రాక్టు కమిటీవారుగాని ఏ కారణము తెలుపకనే అన్ని టెండర్లు గాని లేదా ఏ ఒక్క టెండరునైనా తిరస్కరించు అధికారము కలిగియున్నారు.

(సం.) సి.యస్. రాజశేఖరన్,
కమీషనర్.

VISAKHAPATNAM PORT TRUST

ఇంజనీరింగ్ శాఖ

No.CE/EE(W)/WT/293/1085/dt.16-7-90

టెండరు నోటీసు

జి.జె. హాస్పిటల్ వద్ద రిజిస్ట్రేషన్ బ్లాకు నిర్మించు పనికి అనుభవంగల కంట్రాక్టర్ల నుండి నిర్ణీత పారములో సీల్డు టెండర్లు మ. 2-00 గంటల వరకు కోరబడుచున్నవి.

1.	అంచనావిలువ	:రు.	920850/-
2.	ధరావత్తు సొమ్ము	:రు.	20000/-
3	టెండరు పేపర్లకొరకు అభ్యర్థనలు స్వీకరించు ఆఖరుతేది	:	9-8-1990
4.	టెండరు పేపర్లు జారీచేయు ఆఖరుతేది:		13-8-1990
5.	టెండరు తెరచు తేది, సమయం	:17-8-1990 మ.2-05 తర్వాత	
6.	అర్హత	:	పోర్టు ట్రస్టులో క్లాస్ I/క్లాస్II కంట్రాక్టర్లుగా నమోదైనవారు మరియు యిటువంటి పనుల నిర్వహణ/నిర్మాణములో అనుభవముగలవారు
7.	టెండరు పేపర్ల వెల:		రు. 200/-
8.	పోస్టుద్వారా టెండరు పేపర్ల వెల:		రు.200+రు. 10/-
9	చెల్లింపు పద్ధతి: Remitance to FA&CAO/VPT (Allocation : 385)		Either by cash or D D (Cheque and P.O cannot be accepted)

టెండరు ఫారములు సరఫరాకోసం నగదు రశీదు/డిమాండు డ్రాఫ్టును దాఖలు పరచవలెను.

టెండరర్లు తాజా ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేట్, సాల్వెన్సీ సర్టిఫికేట్ మరియు యిటువంటి పనులలో అనుభవము సర్టిఫికేట్‌ను పరిశీలన నిమిత్తం దరఖాస్తుతో దాఖలు పరచవలెను.

ధరావత్తు సొమ్ము నగదు రశీదు/డిమాండు డ్రాఫ్టు ఒక విడి కవరులో వుంచి, సీల్డు కవర్లలోని టెండరుకు తప్పనిసరిగా జతపర్చవలెను.

టెండరు పేపర్లు చీఫ్ ఇంజనీరు వారి నిర్ణయానుసారం జారీచేయబడును.

(సం.) పి.ఎస్. రావు,
చీఫ్ ఇంజనీరు.



మృతిచెందిన బండ్లవెంకటేశ్వరరావు

బి. వెంకటేశ్వరరావు మృతి

వీరాల, జూలై 31 (నవ వార్త): వేటపాలెం బండ్ల బావయ్య విద్యాసంస్థల కమిటీ అధ్యక్షులు శ్రీ బండ్ల వెంకటేశ్వరరావు (68) శనివారం మధ్యాహ్నం మృతి చెందారు. 1951నుండి ఈయన కళాశాల అధ్యక్షులుగా పనిచేశారు. ఆంధ్రా బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులుగా, స్టేట్ టీమ్ మేనేజర్‌గా వ్యవహరించారు. జాతీయ స్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలలో పాల్గొని అనేక పతకాలు సాధించారు. కొంతకాలం గ్రామ సర్పంచ్‌గా పని చేశారు. వీరి హయాంలో బండ్ల బావయ్య డిగ్రీ కాలేజి స్థాపన, 10 లక్షల రూపాయలతో భవన నిర్మాణం జరిగాయి.

వీరికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు.

కళాశాల కరస్పాండెంట్ బి. బావయ్యశెట్టి, జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ పి. వాగేశ్వరరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. మల్లేశ్వరరావు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

మాయమాటల మోసగానికి కటకటాలే తగినదారి

కందుకూరు, జూలై 31 (నవ వార్త): తాను ఓ రైల్వే ఉద్యోగినని, నిరుద్యోగులకు ఉద్యోగాలు యిప్పిస్తానని పలువురిని నమ్మించి వేలాది రూపాయలు స్వాహా చేస్తున్న ఓ ఘరానా మోసగాడు కటకటాల పాలైన ఉదంతం తెలిసింది.

పోలీసుల కథనం ప్రకారం ప్రకాశం జిల్లా గుడ్లూరు మండలంలోని అడవి రాజాపాలెం గ్రామానికి చెందిన గుండె మడుగుల ఏసురత్నం (25) తాను రైల్వే టి.సి.గా పనిచేస్తున్నట్లు చెప్పుకుంటూ అందుకు ఆధారంగా ఒక నకిలీ గుర్తింపు కార్డును కూడా తయారు చేసుకున్నాడు.

మహిళపై అత్యాచార యత్నం

కావలి, జూలై 31 (నవ వార్త). కావలి డివిజన్‌లోని వింజమూరు మండలం నల్లగోండ్ల గ్రామంలో మంగళవారం ఒక మహిళపై అదే గ్రామానికి చెందిన పెసల చిన్న వీరయ్య లత్యాచార యత్నం చేసినట్లు వింజమూరు పోలీసులకు ఫిర్యాదు అందింది నిందితుడ్ని అరెస్టు చేశామని కేసు దర్యాప్తు చేస్తున్న వింజమూరు ఎస్. ఐ వెంకటేశ్వర్లు తెలిపారు

రెండు లారీల ఢీ: ఇద్దరికి గాయాలు

కావలి, జూలై 31 [నవవార్త] : కావలి సమీపంలోని మద్దూరుపాడు ప్రాంతంలో శనివారం మధ్యాహ్నం నెల్లూరు వైపు వెళ్తున్న లారీని, విజయవాడ వైపు వెళుతున్న లారీ ఢీకొనడంతో లారీ డ్రైవర్ పమూజద్దీన్ (33) తీవ్రంగా గాయపడ్డాడు. అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. అతనితో పాటు ఉన్న లారీ క్లీనర్‌కు లారీలోని కర్రలు పగిలి కళ్ళపై పడడంతో అతని కంటి చూపును ప్రమాదం ఏర్పడింది ప్రమాదంలో గాయపడిన ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా ఉండడంలో అంబులెన్స్‌లో నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పట్టణ రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కృష్ణకిషోర్‌రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పరిసర ప్రాంతాల వారికి, తెలిసిన వారికి ఉద్యోగాలిప్పిస్తానని చెప్పి వేలాది రూపాయలు వసూలు చేసుకొని అందరినీ మోసగించాడు.

ఈ ప్రబుద్ధుని విషయం తెలుసుకున్న కొందరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాపం నకిలీ టి.సి.గారి కథ అడ్డంతిరిగి కటకటాల పాలయ్యాడు.

దీంతో సదరు పెద్ద మనిషి గతంలో ఎత్తిన మరో అవతారం కూడా వెలుగులోనికి వచ్చింది. ఈ మోసగాడు కొద్ది నెలల క్రితం ఏకంగా సినీ నిర్మాతగా అవతారం ఎత్తి, నూతన నటీ నటులు కావాలని ఏప్రిల్ 19వ తేదీన 'ఆంధ్రప్రభ' హైదరాబాద్ ఎడిషన్‌లో పత్రికా ప్రకటన యిచ్చారు.

తన పేరును ఘట్టమనేని విశ్వనాథ్‌చౌదరిగా పేర్కొంటూ తాను జి.బి.కె ఆర్ట్ ప్రొడక్షన్స్ అనే నిర్మాణ సంస్థ పేరుమీద నిర్మించబోయే ఈ చిత్రానికి నూతన నటీనటులు కావాలని, ఆ చిత్రానికి హీరోగా 'భానూచందర్' ఎంపిక అయినట్లు షూటింగ్ హైదరాబాద్‌లో జరుగునని ఆ ప్రకటనలో తెలిపారు.

ఆ విధంగా కూడా పాపం కొందరి నెత్తిన టోపీ పెట్టినట్లు ఆ యువకుడు పోలీసులకు తెలిపాడు. ఏనును గుడ్లూరు యస్.ఐ శ్రీ వరప్రసాద్ దర్యాప్తు చేస్తున్నారు

గృహాల మంజూరు

కందుకూరు, జూలై 31 (నవ వార్త): కందుకూరు మండలానికి గత సంవత్సరం తుఫాన్‌వల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో వక్కాగృహాల నిర్మాణానికి గాను గ్రామీణ శాశ్వత గృహ నిర్మాణపథకం క్రింద ఈ సంవత్సరం 11 గ్రామాలలో 768 శాశ్వత గృహాలు మంజూరైనట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీ జి డేవిడ్ తెలిపారు.

ఇందులో 511 గృహాలు షెడ్యూలు కులములవారికి, 41 గృహాలు షెడ్యూలు తెగలవారికి, 179 గృహాలు వెనుకబడిన తరగతులవారికి, 37 గృహాలు ఆర్థికంగా వెనుకబడినవారికి కేటాయించినట్లుకూడా ఆయన తెలిపారు.

వైరా మండలానికి 'మిడతలదండు' ప్రమాదం

వైరా, జూలై 31 [నవవార్త] : వైరా మండలంలోని కె.జి. సిరిపురం గ్రామ పంచాయితీ పరిధిలోని పుణ్యపురం గ్రామానికి మిడతలదండు చేరిందని, ఆ గ్రామ రైతులు తెలిపారు. మినుము, పెసర పంటలపై ఇవి వాలి తేత ఆకులను తినేస్తున్నాయని వారు తెలిపారు మండలంలోని మిగతా గ్రామాలలో కూడా మిడతలు ఉధృతంగా వ్యాపించే అవకాశం వుందని వారన్నారు. అవి పంటలను ఏ మేరకు ధ్వంసం చేస్తాయో అని వారు భయపడుతున్నారు. మండల కర్షక పరిషత్ అధికారిని ఈ విషయం పై వివరణ కోరగా సస్య రక్షణ చర్యలు సామూహికంగా చేపట్టాలని ఆయన తెలిపారు. మోనోక్రోటోఫాస్, క్వినాల్‌ఫాస్ క్లోరోపైరిఫాస్, ఎండోసల్ఫాన్ మందులను ఒక ఎకరానికి 300 మిల్లి లీటర్లు నుంచి 400 మిల్లి లీటర్లు చొప్పున పిచికారి చేయవచ్చునని వారు చెప్పారు. లేనిపక్షంలో ఎకలాక్స్‌పాడిన్, బి.హెచ్.సి. 10 శాతం పొడిని వల్లి మిడతల బారి నుండి పంటచేలను రక్షించుకోవచ్చునని ఆయన సలహా చెప్పారు.

గిరిజనుల దండకారణ్య రోదన

ఖమ్మం, జూలై 31 (నవవార్త): గోదావరి లోయ పరీవాహక ప్రాంతంలో ప్రబలిన మలేరియా వ్యాధిగ్రస్తులైన గిరిజనుల రోదన ఇప్పటికీ అరణ్య రోదనగానే మిగిలిపోయింది.

పెక్కుగ్రామాలలో కుటుంబాలకు కుటుంబాలు మొత్తం ఈ వ్యాధికి గురి కావటంతో, కూలి పనిచేసుకొనే అవకాశం కూడా లేక ఓవైపు అస్వస్థత, మరో వేపు ఆకలితోగిరిజనులు గిజగిజలాడుతున్నారు.

జిల్లాలోని 15 మండలాలు "మలేరియా"వ్యాధికి గురైనా ఇంతవరకూ చట్టప్రకారం ఈప్రాంతాన్ని "మలేరియా జోన్"గా ప్రకటించడంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం ఎందుకో అర్థంకానీ వేలువురు తలలు బాదుకొంటున్నారు.

ఇటీవల రెండురోజుల పాటు రోడ్లు భవనాల శాఖ మంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డి ఖమ్మం జిల్లాలో మలేరియా ప్రాంతంలో పర్యటించి వెళ్లిన తరువాత కూడా రోగనిరోధక పరిస్థితి అంతమెరుగువడకపోగా, బయ్యారం, ఇల్లందు, గుండాలి, కొత్తగూడెం, మణుగూరు, చండ్రుగుండ మండలాలకు కూడా ఈవ్యాధి వ్యాప్తి చెందింది. ఖమ్మం జిల్లాలోనే కాకుండా ఇక్కడి ఏజన్సీని అనుకొని ఉన్న పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలో కొన్ని గిరిజన మండలాలు, మధ్యప్రదేశ్‌లో బస్తర్ కీకారణ్యాలు, మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లాకు, ఒరిస్సాలోని కొన్ని ప్రాంతాలకు కూడా వ్యాప్తి చెందింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా ఉపేక్షిస్తే మొత్తం దండకారణ్యాన్ని కూడా ఈ వ్యాధి దావానలంలా ఆక్రమించుకొనే ప్రమాద ముందని పరిశీలనలో భావిస్తున్నారు.

సాధారణంగా ఏ సాధారణ రాజకీయ కార్యకర్తో కొట్లాటల్లో చనిపోతే గల్లీ నుండి ఢిల్లీ దాకా సంతాపాలు వ్యక్తం చేసే రాజకీయ నాయకులు ఈవ్యాధి గురించి, దీనివలన సంభవించే ప్రమాదం గురించి పెద్దగా పట్టించుకొన్న పాపాన పోలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి కాని, ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎన్.టి.ఆర్. గాని, రాష్ట్ర ప్రభుత్వ, ప్రధాన కార్యదర్శిగాని మలేరియా వ్యాధి ప్రబలిన ప్రాంతాలలో పర్యటించకపోగా కనీసం చనిపోయిన వందల మందికి ఒక సంతాప ప్రకటన కూడా విడుదల చేయకపోవడం గిరిజన సమస్యల పట్ల వారి కున్న శ్రద్ధను విదితం చేస్తున్నదని పలువురు విమర్శిస్తున్నారు.

కుల, మత ఘర్షణల్లో చనిపోతే, ఇట్టు తగులబెట్టుకుంటే 'ఎక్స్‌గ్రేషియా' ప్రకటించిన ప్రభుత్వం, తమ అధికార్ల

గిరిజనుల రోదన

నిర్లక్ష్యం ఏలన వందలమంది చనిపోతే "ఎక్స్‌గ్రేషియా"కాదు కదా కనీసం ఓ రొట్టెముక్క కూడా గిరిజనులకందించాలనే ప్రయత్నం అనలే లేకపోవడం వల్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

వార్తాపత్రికలలో 15 రోజులపాటు ఫోటోలతో సహా అన్ని పత్రికలూ మలేరియా ప్రమాదం గురించి హెచ్చరించిన, "మలేరియా"లేదని కొట్టిపారేసిన ప్రజలను, ప్రభుత్వాన్ని ప్రక్కదార్లు పట్టించిన వారికి ఏ శిక్ష విధిస్తారో తెలియదు. బహుశా ఓ విన్న బదిలీతో, హోదా తగ్గింపుతో వారిని కాపాడతారనేది ఈ "రెడ్‌టేపిజం" వ్యవస్థలో అందరికీ తెల్సింది. ఇప్పటికీ ఖమ్మం వైద్య, ఆరోగ్య శాఖాధికారి హోదాను ఆర్.ఎం.ఓ. స్థాయికి తగ్గించి ఆయనను ఖమ్మంజిల్లా కేంద్ర ఆసుపత్రికి బదిలీ చేశారు. కాని మలేరియా అధికారిపై మాత్రం చర్య తీసుకోలేదు. వర్షాకాలానికి ముందే డి.డి.టి.ని చల్లి దోమల నివారణకు కృషి చేయవలసిన ఆశాఖ పూర్తిగా విఫలం అయింది.

ఈనెల 13వ తేదిన వ్యాధి నివారణకు నడుంకట్టిన జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్.కె. సిన్హా నిజాయితీ గల అధికారే అయినప్పటికీ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారులు ఆయనను అడుగడుగునా త్రప్పుబ్రోవ పట్టించారనేది సర్వత్రా వెల్లడవుతున్నది. రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడానికి నిజాలతో కూడిన నివేదికలు పంపడానికి బదులు తమ పైవాళ్లల గురించి కట్టుకథలనే ఆరోగ్య శాఖ వారు పంపించారు. నేటికీ గిరిజన ప్రాంతాలను అతలాకుతలం చేస్తున్న ఈ వ్యాధి "మలేరియా" నేనని, ప్రకటించడంతో జరుగుతున్న జాప్యానికి కారణ మేమిటో ఎవరైనా ఊహించగలరు.

"మలేరియా నివారణ పథకం" ద్వారా ప్రతి సంవత్సరం తాము ఖర్చు పెడుతున్న వందల కోట్ల రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయనే, విజిలెన్స్ కేంద్రానికి తెలుస్తుందనే భయంతోనే అధికార్లు ఈ విషయాన్ని త్రొక్కివేయడుతున్నారనేది ఎల్లెడలా, వినిపిస్తున్న విమర్శ.

ఇదిలా ఉండగా ఖమ్మం జిల్లాను "మలేరియా పీడిత ప్రాంతంగా" ప్రకటించాలని సి.పి.ఐ., సి.పి.ఎం., తెలుగుదేశం పార్టీ జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి.

శుక్ర, శనివారాల్లో ఖమ్మంజిల్లా సి.పి.ఐ. సమితి సమావేశమై ఈ మేరకు తీర్మానం చేసినట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీ టి.వి. చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాధి సోకిన ప్రాంతంలో ఆకలి మరణాలు సంభవించకుండా వ్యాధిగ్రస్త కుటుంబాలకు నెలరోజులకూ సరిపడే రేషన్ సప్లయి చేయాలని, దుస్తులు, దుప్పట్లు, పౌష్టికాహార పదార్థాలు అందించాలని, చనిపోయిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని అందించాలని, సి.పి.ఐ. కోరింది.

ఖమ్మం జిల్లాను "మలేరియా జోన్"గా ప్రకటించి బాధితులను ఆదుకోవాలని జిల్లా తెలుగుదేశం పార్టీ కన్వీనర్ శ్రీ పి. కృష్ణప్రసాద్, ప్రచార విభాగం కన్వీనర్ శ్రీ బోళ్ల వెంకటేశ్వర్లు, డి.సి.పి. బ్యాంకు మాజీ అధ్యక్షుడు శ్రీ పి. మధుసూదనరావు, డి. పి. ఎం.ఎస్. మాజీ అధ్యక్షుడు శ్రీ చలసాని లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు.

జిల్లాలో "మలేరియా వ్యాధి" వలన మరణించిన వారి కుటుంబాలకు "ఎక్స్‌గ్రేషియా" చెల్లించాలని అవేర్ లీగల్ సెల్ కన్వీనర్ శ్రీ యం. వెంకటరావు ఒక పత్రికా ప్రకటనలో కోరారు. "అవేర్" వైద్య బృందాలు గిరిజన ప్రాంతాలలో పనిచేస్తున్నాయని "అవేర్" ముఖ్యపాలనాధికారి శ్రీ కె. అప్పలస్వామి ఓ పత్రికా ప్రకటనలో వివరించారు. సి.పి.ఐ, సి.పి.ఎం.కు చెందిన డాక్టర్ల బృందాలు కూడా కొన్ని మండలాల్లో ఈ ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

భార్య వుండగానే రెండవ వివాహం చేసుకున్నవ్యక్తి అరెస్టు

వీరాల, జూలై 31 (నవవార్త): మొదటిభార్యను వదిలివేసి రెండవ వివాహం చేసుకున్న నేరానికి స్థానిక విజిలీపేటకు చెందిన దేవరకొండ సుబ్రాలును, అందుకు ప్రోత్సహించిన నేరానికి అతని తండ్రిని, తాతను సోమవారం నాడు అరెస్టుచేసినట్లు వీరాల ఎస్.ఐ. శ్రీ ఎస్. సాయిబాబా తెలిపారు.

ఓ భార్య మౌనపోరాటం

కావలి, జూలై 31 [నవవార్త] : కావలి మండలంలోని వింజమూరు గ్రామంలో వివాహమై ఆరేళ్లు అయినప్పటికీ కట్నం కారణంగా భర్త, అతని తరపు బంధువుల వేధింపుల్ని భరించలేక ఓ మహిళ ప్రారంభించిన మౌనపోరాటం వింజమూరు పరిసర ప్రాంతాల్లో సంచలనం కలిగించింది. ఈ సంఘటన పూర్వాపరాలు నెల్లూరు జిల్లా కలెక్టరుకు ఆమె పంపిన వినతిపత్రంలో ఇలా ఉన్నాయి.

ఆరేళ్లక్రిందట వింజమూరుకు చెందిన కొలిపాకుల సుబ్రహ్మణ్యం అనే వ్యక్తికి భవానితో వివాహమైంది వివాహ సందర్భంగా భవానీ తల్లిదండ్రులు రు 47 వేలు అతనికి ఇచ్చారు. కాని కొంత కాలం తర్వాత అతను మరో పెళ్ళి చేసుకోడానికి ప్రయత్నించి భార్యను వేధించడం ప్రారంభించాడు. ఈ విధంగా మరో సారి కట్నం పొందవచ్చునన్న ఆశతో అతని తరపు బంధువులు భవానిని వేధింపులకు గురి చేస్తూ వచ్చారు. ఇటీవలే ఆమెను బెదిరించి స్వగ్రామమైన బుచ్చిరెడ్డిపాళెంలో వదలి వెళ్ళారు దీంతో భవానీ, తల్లితో పాటు వింజమూరుకు వచ్చి విచారించగా సుబ్రహ్మణ్యం అప్పులన్నింటిని అమ్ముకొని శ్రీకాళహస్తికి వెళ్ళేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలియవచ్చింది దీంతో భవాని శనివారం ఉదయం ఆరుగంటల నుంచి భర్త ఇంటి ముందు 'మౌనపోరాటం' ప్రారంభించింది తనకు న్యాయం చేయాల్సిందిగా నెల్లూరు జిల్లా కలెక్టర్‌కు డి ఎస్.పి కి పంపిన వినతిపత్రాల్లో కోరింది.

స్తంభించిన ట్రాఫిక్

ఇదిలా ఉండగా స్థానిక ఆర్టీసి మురా వర్కర్స్ యూనియన్, యువజన సంఘం సత్యనారాయణ మహిళా మండలి, బి.జె.పి. కార్యకర్తలు భవాని మౌనపోరాటానికి మద్దతుగా ట్రాఫిక్ స్తంభింపచేయటంతో ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆత్మకూరు నుంచి వచ్చే పోయే బస్సులకు అంతరాయం ఏర్పడింది.

గ్రామస్తులకు చిక్కిన భర్త

ఇంటికి తాళం పెట్టి గతకొద్ది రోజులుగా పరారీలో ఉన్న భవానీ భర్త సుబ్రహ్మణ్యం ఆదివారం సుమారు 12 గంటల సమయంలో కలిగిరి నుంచి నెల్లూరు వెళ్తున్న ఆర్టీసి బస్సులో ఉన్నట్టు తెలుసుకున్న గ్రామస్తులు, వివిధ సంఘాల నాయకులు వెళ్ళి అతన్ని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. తమకు భవానీకు ఇంతవరకు ఫిర్యాదు ఇవ్వలేదని, ఆమె భర్త అని సంశయించకుండా ఫిర్యాదు ఇస్తే అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచగలమని ఎస్.ఐ. స్థానికులకు తెలిపారు. అనంతరం వింజమూరు ఎం ఆర్ ఓ శ్రీ ఎస్.ఎం.డి. వాస్సేన్, వింజమూరు ఎస్.ఐ. శ్రీ పి వెంకటేశ్వర్లు గ్రామస్థుల సమక్షంలో సుబ్రహ్మణ్యం చేత ఇంటి తాళం తీయించి, భవానీని గృహప్రవేశం చేయించారు కాగా జిల్లా కలెక్టర్, ఎస్.పి. తదితర ఉన్నతాధికారులు తగిన చొరవ తీసుకొని భవానీ సమస్యకు శాశ్వతంగా పరిష్కారం చేయాలని వివిధ సంఘాల వారు, గ్రామస్థులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలుని మృతి

వీరాల, జూలై 31 (నవవార్త): ఇక్కడకు సమీపంలోని ఈపురుపాలెం వద్ద ఆదివారం జరిగిన రోడ్డుప్రమాదంలో దండే బ్రహ్మయ్య(9) అనే బాలుడు దుర్మరణంపాలయ్యాడు.

కావూరు నుండి అద్దంకి గ్రామానికి పెళ్ళిబృందాన్ని తీసుకొని వెళుతున్న ప్రైవేటు బస్సును అతివేగంగా నడుపుతున్నందున ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు తెలిపారు. బాలుని తల నుజ్జునుజ్జయిపోయి అక్కడికక్కడే మృతిచెందాడు.

ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ ఈపురుపాలెం పోలీసుస్టేషన్‌లో లొంగిపోయాడు. ఎస్.ఐ. గౌస్‌మొహిద్దిన్ దర్యాప్తు జరుపుతున్నారు.

ఒంగోలుకౌన్సిల్‌లో ఉద్రిక్తత

ఒంగోలు, జూలై 31 (నవ వార్త): 30వ జరిగిన ఒంగోలు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో, అగ్రహారపేశాలతో, కౌన్సిలర్లు కొందరు, బల్లలు చరచటం, పెద్దగా కేకలు వేయటం, మైకులు పీకటంలాంటి సంఘటనలతో సమావేశంలో పలు సందర్భాలలో ఉద్రిక్త వాతావరణం ఏర్పాటైనది. ఎజెండాలోని మొదటి అంశంపై జరిగిన చర్చలో కౌన్సిలర్ శ్రీ యాదాల రాజశేఖర్ మాట్లాడుతూ, స్థానిక మున్సిపల్ హైస్కూల్‌వద్ద నిర్మిస్తున్న వాటర్ ట్యాంకుపైకి వెళ్లే మెట్ల నిర్మాణం పూర్తి కాకముందే కూలిపోవటం జరిగిందని, అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు ప్రధ

వార్డుల అభివృద్ధి స్త్రీలకు అప్పగిస్తాం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 31: మహిళా సంఘాలు ముందుకి వస్తే వివిధ మున్సిపాలిటీల, కార్పొరేషన్ల పరిధిలోని వార్డులను అభివృద్ధి చేసే కార్యక్రమాలను అప్పగించడానికి, అవసరమైన నిధులను కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి ప్రకటించారు.

గాంధీ భవన్‌లో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు ఏర్పాటుచేసిన వన్నాన సభలో ప్రసంగిస్తూ శ్రీ చెన్నారెడ్డి పైవిధంగా ప్రకటించారు. ఆయా మున్సిపాలిటీలతో, కార్పొరేషన్‌లతో సంబంధం లేకుండా ఈ కార్యక్రమాన్ని మహిళా సంఘాలకు అప్పగించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఆయన అన్నారు. కొందరు మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు వచ్చి, పదవులకు సంబంధించి తన చెవిలో గుసగుసలాడుతున్నారని ఆయన పేర్కొంటూ, వారందరికీ ఒక్కటే సలహా ఇస్తున్నా, పదవులపై ఆశని వదలి సేవాభావంపై మనసు మళ్లించండి అని చెప్పారు.

రాయలసీమ, తెలంగాణా ప్రాంతాల్లోని మహిళల్లో నిరక్షరాస్యుల శాతం అధికంగా ఉందని, నిరక్షరాస్యతా నిర్మూలనకు కృషిచేయాలని ఆయన కోరారు. ప్రపంచ బ్యాంకునుండి లభించిన రు. 700 కోట్లలో కొంత మొత్తాన్ని కేటాయిస్తామని, అవసరమైతే ఈ విషయంలో మరింత చురుకుగా వ్యవహరించేందుకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖను ఆదేశిస్తామని ఆయన తెలిపారు.

1978లో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహిళలకు 15 శాతం రిజర్వేషన్‌ను కల్పించారని, శ్రీ రాజీవ్ గాంధి ప్రధానమంత్రి అయాక దానిని 35 శాతానికి పెంచారని ఆయన తెలిపారు. మహిళా కాంగ్రెస్ వాదులంతా కాంగ్రెస్ ఐక్యత కోసం, రాజీవ్ గాంధి నాయకత్వం బలపడేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

మాజీ మంత్రి శ్రీమతి నరోజనీపుల్లారెడ్డి అధ్యక్షత వహించిన ఈ సభలో మంత్రి శ్రీ హనుమంతరావు, శ్రీ కోటపున్నయ్య, శ్రీ శశిధరరెడ్డి, శ్రీమతి సావిత్రి చెన్నారెడ్డి, శ్రీమతి ఉమా వెంకట్రామిరెడ్డి, శ్రీమతి డా. కుతూహలమ్మ ప్రభృతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో మహిళల కమిషన్

న్యూఢిల్లీ, జులై 31: మహిళల కోసం ఏర్పాటు చేయమన్న జాతీయ కమిషన్ మాత్రాల ప్రాతిపదికగా ఆయా రాష్ట్రాలలో మహిళల కోసం ఒక కమిషన్ ఏర్పాటు చేయవలసిందిగా ముఖ్యమంత్రులందరినీ కోరినట్లు కార్మిక, సంక్షేమశాఖ మంత్రి శ్రీ రామ్‌విలాస్ పశ్వాన్ సోమవారం నాడు చెప్పారు.

మహిళా సంస్థలు, మహిళా సంక్షేమానికి అంకితమైన స్వచ్ఛంద, సాంఘిక సంస్థలతో సంప్రదించిన మీదట జాతీయ కమిషన్, రాష్ట్రస్థాయి కమిషన్ పద్ధతులు రూపొందించబడుతూన్నాయని ఆయన ఇక్కడ పత్రికలవారికి చెప్పారు.

దౌనాను విచారించడం, అఫిడవిట్లపై సాక్ష్యం సేకరించడం, వంటి ఒక సివిల్ కోర్టుకు ఉండే అన్ని అధికారాలు ఆ కమిషన్ కలిగి ఉంటుంది. విచారణా సంఘం చట్టం క్రింద గల మాత్రాల మేరకు ఆ కమిషన్ విచారణ కూడా జరుపుతుంది. కమిషన్ సిఫార్సులను పార్లమెంటు లేదా, లెజిస్లేచర్‌లు సమర్పించే కర్తవ్యం కలిగి ఉంటుందని ఆయన చెప్పారు. యీ నెల 28న 'మహిళల కోసం జాతీయ కమిషన్'పై జరిగిన ఒక రోజు జాతీయ సెమినార్ చర్చల వివరాలను శ్రీ పశ్వాన్ తెలిపారు.

కమిషన్ సంఖ్యను 11కు పెంచాలని, మెజారిటీ సభ్యులు మహిళలు ఉండాలని, ఎస్.సి. , ఎస్.టి.లకు చెందిన ఒక్కొక్క ప్రతినిధి ఉండాలని ఆ సెమినార్ సిఫార్సు చేసింది. రాజ్యాంగం, ఇతర చట్టాల క్రింద మహిళలకు కల్పించిన రక్షణలకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించడానికి ఆ కమిషన్‌కు అధికార మియ్యబడుతుందని శ్రీ పశ్వాన్ చెప్పారు.

నక్సల్స్‌చే బ్యాంకు రికార్డులు ధ్వంసం

హైదరాబాద్, జులై 31: పీపుల్స్‌వార్ గ్రూప్‌కు చెందిన నక్సలైట్లు ఆదివారం రాత్రి నిజామాబాద్ జిల్లాలోని కెడ్లిపేట గ్రామంలోగల స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచికి చెందిన రికార్డులను సామగ్రిని ధ్వంసం చేసారు.

తిప్పాపూర్ గ్రామంలో పోలీసుల ఎన్‌కౌంటర్‌కు విరసవగా వారు ఈ చర్యకు పాల్పడినట్లు తెలిసింది. ఈ ఎన్‌కౌంటర్‌లో నలుగురు నక్సలైట్లు మృతి చెందిన విషయం విదితమే.

ఆదిలాబాద్ జిల్లాలోని అనడం గ్రామంలో గల సరస్వతి గ్రామీణ బ్యాంకు బ్రాంచికి పీపుల్స్ వార్ గ్రూప్ కార్యకర్తలు ఆదివారం నిప్పుటించారు.

తావు అలా అనలేదు

న్యూఢిల్లీ, జులై 31: : ప్రధాని శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్‌ను చెన్నుకు కేలేని మనిషిగా తాను అభివర్ణించినట్లు ఏచ్చిన వార్తలను ఉపప్రధాని శ్రీ దేవీలాల్ ఖండించారు.

శ్రీ దేవీలాల్ ఇటువంటి వదాన్ని అసలు వాడనేలేదని, వాస్తవానికి ఆయనకు ఈ పదం అర్థం కూడా తెలియదని ఉపప్రధాని నన్నిహిత వర్గాలు పేర్కొన్నాయి.

బొంబాయికి చెందిన ఒక వారపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీ దేవీలాల్ పై రకమైన వ్యాఖ్యానించినట్లుగా చెప్పబడుతోంది. ఉపప్రధాని వాడినట్లుగా చెప్పబడుతున్న ఈ పదాలను వాస్తవానికి పట్టణవాసులు వాడారని ఆ వర్గాలు పేర్కొన్నాయి.

గుంటూరు జిల్లాలో మలేరియా వ్యాధి

గుంటూరు, జులై 31: [నవవార్త] : గుంటూరు జిల్లాలో సోమవారంనాటికి సుమారు 2,700 మందికి మలేరియా వ్యాధి సోకినట్లు అధికారికంగా తెలిసింది. గుంటూరులోనే రెండు వేల మందికి సోకినట్లు తెలిసింది.

కలుషిత నీరు త్రాగుట వలన ఈ వ్యాధి సోకుతున్నట్లు తెలుస్తోంది. క్షక్కడి కుళాయిలలో బిందెడు నీరు పడితే గ్లాసుడు మట్టి అడుక్కి చేరుతుంది. ఈ విషయమై ప్రజలు ఎంత మొత్తుకున్నా అధికారులు పట్టించుకొనుటలేదు. ఈ వ్యాధిపై సరి అయిన సమాచారం తెలుపుటకు అధికార్లు సుముఖంగాలేరు.

దుకాణదారులకు జరిమానా

పాంకొల్లు, జులై 31: (నవవార్త): నిర్ణీత సమయంకంటె ఎక్కువ సమయం దుకాణాలను తెరచి ఉంచిన, దుకాణ యజమానులను స్థానిక అసిస్టెంట్ లేబర్ ఆఫీసరు శ్రీ డి. భాస్కరరావు పట్టుకొని పాలకొల్లు స్పెషల్ జుడిషియల్ సెకండ్ క్లాసు మెజిస్ట్రేటు ముందు హాజరుపరచారు. మెజిస్ట్రేటు వారికి ఒక్కొక్కరికి రు. 70ల వంతున జరిమానా విధించారు.

'దేవీ'కి ప్రవర్తనానియమావళి

సోమవారంనాడు సెక్రటేరియట్ వద్ద పి.ఐ.టి.యు. ధర్నా సందర్భంగా మహిళా హోంగార్డులు మహిళా కార్యకర్తల చీరలాడదీస్తున్న దృశ్యం.

న్యూఢిల్లీ, జులై 31: ఒక ప్రవర్తనా నియమావళికి తనంతట తానుగా కట్టుబడి ఉండటానికి ఉపప్రధాని శ్రీ దేవీలాల్ సోమవారంనాడు అంగీకరించారు. దీనితో ఆయన చర్యలపై ఆయనను మంత్రి మండలి నుంచి తొలగించాలన్న డిమాండ్‌తో తలెత్తిన నేషనల్ ఫ్రంటు ప్రభుత్వంలో తాజా సంక్షోభం నివారణకు మార్గం సుగమమయ్యింది.

ప్రభుత్వ సమిష్టి పనితీరు గురించి బహిరంగంగా ప్రకటనలు ఇవ్వకుండా ఒక ప్రవర్తనా నియమావళికి కట్టుబడి ఉండటానికి శ్రీ దేవీలాల్ అంగీకరించినట్లు సి.పి.ఐ. నాయకుడు శ్రీ ఎం. ఫరూఖి చెప్పారు. సోమవారంనాడు శ్రీ దేవీలాల్‌ను కలుసుకున్న పలువురు సీనియర్ నాయకులలో శ్రీ ఫరూఖీ కూడా వున్నారు.

ఒక ఫార్ములా రూపొందించబడుతున్నదని, ఈ ఫార్ములా క్రింద తన ఇద్దరు మంత్రివర్గ సహచరులు శ్రీ అరుణ్ నెహ్రూ, శ్రీ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌పై తన ఆరోపణలకు శ్రీ దేవీలాల్ తగిన సవరణలు చేస్తారని, భవిష్యత్‌లో తనంతటతానుగా ఒక ప్రవర్తనా నియమావళికి కట్టుబడి ఉంటారని జనతాదళ్ వర్గాలు తెలిపాయి.

ఇదిలా వుండగా బోఫోర్స్ ముడుపులలో శ్రీ అరుణ్ నెహ్రూకు జోక్యం ఉన్నదన్న ఆరోపణతో కూడిన ఒక ఫోర్టర్రీ లేఖను ఎందుకు తనకు పంపింది వివరించవలసిందిగా కోరుతూ ప్రధాన మంత్రి శ్రీ వి.పి సింగ్ శ్రీ దేవీలాల్‌కు ఒక లేఖ వ్రాశారు.

పార్టీ విస్తృత ప్రయోజనాల దృష్ట్యా తాము సంక్షోభాన్ని పొడావుడి పెట్టాలనుకోవటల్లేదని శ్రీ దేవీలాల్‌ను తొలగించాలని డిమాండ్ చేసిన మంత్రులలో ఒకరు చెప్పారు. అయితే ఆ మంత్రి తన పేరు వెల్లడించవద్దన్నారు.

సమసిపోనున్న దళ్‌లో తాజా సంక్షోభం

అంతకుముందు మంత్రివర్గం నుంచి ఉపప్రధాని శ్రీ దేవీలాల్‌ను తప్పించాలని ప్రధానమంత్రి శ్రీ వి.పి.సింగ్‌పై వచ్చిన ఒత్తిడి దరిమిలా జనతాదళ్‌లోను, నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలో ఏర్పడిన మరో సంక్షోభాన్ని తొలగించేందుకుగాను సోమవారంరాత్రి తీవ్రంగా ప్రయత్నాలు సాగాయి.

అయితే పార్టీలో లేదా ప్రభుత్వంలో సంక్షోభమే లేదని, సమన్వయ సామరస్యంగా పరిష్కరించబడుతుందని జనతాదళ్ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. బొమ్మయ్ పేర్కొన్నారు. ఒక ఫార్ములా రూపొందించబడుతున్నదని, దాని ప్రకారం మంత్రివర్గ సహచరులు శ్రీ అరుణ్ నెహ్రూ, శ్రీ ఆరిఫ్ మహమ్మద్‌ఖాన్‌పై తాను చేసిన ఆరోపణలకు శ్రీ దేవీలాల్ తగిన సవరణలు చేస్తారని పార్టీ వర్గాలు అంటున్నాయి. గౌరవప్రదమైన పరిష్కారానికి శ్రీ దేవీలాల్ బద్ధులై ఉంటారని, సమస్యలను అయన తొందరపెట్టబోరని ఆ వర్గాలు తెలిపాయి.

శ్రీ దేవీలాల్ రాజీనామా సమర్పించారన్న వుహార్లపై వ్యాఖ్యానిస్తూ ఉపప్రధాని రాజీనామా చేసే ప్రశ్న లేదు, ఆయన ఎందుకు రాజీనామా చేయాలి అని ఆయన సన్నిహితుడొకరు చెప్పారు.

తన ప్రవర్తనకు క్షమాపణ చెప్పాలని శ్రీ దేవీలాల్‌పై తగినంత వత్తిడి వచ్చింది. తన అభిప్రాయాలను విచక్షణారహితంగా ప్రకటించడంలో అదుపు కలిగి ఉండాల్సిన అవసరంపై నచ్చ చెప్పేందుకుగాను పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు, సీనియర్ దళ్ నాయకుడు శ్రీ చంద్రశేఖర్, సి.పి.ఐ. నాయకులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా, శ్రీ ఫరూఖి, శ్రీ దేవీలాల్‌ను కలుసుకున్నారు.

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్‌పటేల్ హెలికాప్టర్‌లో పొడావుడిగా ఇక్కడికి వచ్చి శ్రీ బొమ్మయ్‌తో చర్చలు జరిపారు. ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజూపట్నాయక్, బీహార్ ముఖ్యమంత్రి శ్రీ లల్లూ ప్రసాద్ యాదవ్‌లు కూడా ఇక్కడికి చేరుకున్నారు

బి.జె.పి. వామపక్షాల విజ్ఞప్తి

నేషనల్ ఫ్రంట్ పరపతి, సుస్థిరతలకు భంగం కలగకుండా ఉపప్రధాని శ్రీ దేవీలాల్ చర్యల వల్ల ఉత్పన్నమయిన తాజా సంక్షోభాన్ని పరిష్కరించవలసిందిగా ప్రధాన మంత్రి శ్రీ వి.పి సింగ్‌ను వామపక్షాలు, భారతీయ జనతా పార్టీలు సోమవారం రాత్రి కోరాయి. తాజా సంక్షోభంపై చర్చించడానికిగాను ఈ పార్టీల నాయకులను శ్రీ వి.పి. సింగ్ డిన్నర్‌కు ఆహ్వానించారు.

తొంభై నిముషాల పాటు జరిగిన ఆ డిన్నర్ అనంతరం సి.పి.ఐ. నాయకులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా, శ్రీ ఫరూఖి విలేకరులతో మాట్లాడుతూ అది జనతాదళ్ అంతర్గత సమస్య అని, ఆ సమస్య పరిష్కారం ఆ పార్టీకే తాము వదిలివేశామని చెప్పారు. ప్రధానికి తాము కొన్ని సూచనలు చేశామని సి.పి.ఐ. (ఎం) పోలిట్ బ్యూరో సభ్యుడు హరికిషన్ సింగ్ సుర్జీత్ చెప్పారు.

ప్రస్తుత పరిస్థితితో సంబంధం లేకుండా ప్రంటు ప్రభుత్వానికి తమ మద్దతు కొనసాగుతుందని బి.జె.పి. అధ్యక్షుడు శ్రీ ఎల్.కె. అద్వానీ అన్నారు. మంగళవారంనాడు నేషనల్ ఫ్రంట్ ముఖ్యమంత్రుల సమావేశంలో ఆ సమస్య పరిష్కారమౌతుందని ఆయన అన్నారు.

అయితే పరిష్కారం కాలేదు అని బి.జె.పి. నాయకుడు శ్రీ అతల్‌బిహారీ వాజ్‌పేయి వ్యాఖ్యానించారు. ఆ డిన్నర్ సమావేశంలో దళ్ అధ్యక్షుడు శ్రీ ఎస్.ఆర్. బొమ్మయ్ కూడా పాల్గొన్నారు.

ఆగస్టు 7న ప్రారంభంకానున్న పార్లమెంటు వర్షాకాల సమావేశాలలో ఏ పరిస్థితినైనా ఎదుర్కొనడానికిగాను ప్రంటుకు మద్దతు నిస్తున్న వామపక్షాలు, బి.జె.పి.లను కూడకట్టుకోవాలని ప్రధాని కృతనిశ్చయంతో ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

'దేవీ'కి ప్రధాని లేఖ

న్యూఢిల్లీ, జులై 31: రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్‌కు 1987లో తాను వ్రాసినట్లుగా చెప్పబడుతున్న పోర్టరీ లేఖను ఏ విధంగా తనకి పంపింది వివరించవలసిందిగా కోరుతూ ఉప ప్రధాని శ్రీ దేవీలాల్‌కు ప్రధాన మంత్రి శ్రీ వి.పి. సింగ్ సోమవారం నాడు ఒక లేఖ వ్రాశారు.

ఈ పోర్టరీ లేఖ పత్రికలలో ప్రచురించటంతో ఉత్పన్నమయిన వివాదాన్ని, గతరాత్రి కేంద్రమంత్రి మండలిలో చెలరేగిన విమర్శను పరిష్కరించాలని ప్రధాని పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తున్నది.

లేఖలో అంశాలు ఏమిటో తెలియక పోయినప్పటికీ వాణిజ్య మంత్రి శ్రీ అరుణ్ నెహ్రూ, ఇంధన మంత్రి శ్రీ ఆరిఫ్ మహ్మద్ ఖాన్‌లపై శ్రీ దేవీలాల్ చేసిన ఆరోపణల గురించి కూడా ప్రస్తావించినట్లు విశ్వసించబడుతున్నది. ఈ విషయమై ప్రధాని నేడు తన సీనియర్ మంత్రివర్గ సహచరులతో చర్చించి, ఆ తరువాత లేఖ వ్రాయడానికి, నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

హనుమాన్‌జంక్షన్, జులై 31: (నవవార్త): బాపులపాడు మండలం కోడూరుపాడు గ్రామం సమీపంలోని సర్కార్ సైబర్సు ఇండస్ట్రీస్‌లో సోమవారం ఉదయం సంభవించిన అగ్నిప్రమాదంలో దాదాపు 22 లక్షల వరకూ నష్టం వాటిల్లింది.

ఈ అగ్నిప్రమాదంలో 280 మెట్రిక్ టన్నుల జనపనార పూర్తిగా దగ్ధం అయింది. దీనివిలువ రు. 18 లక్షల వరకూ వుంటుందని, జనపనార వున్న గోడౌను కూడా మంటల వల్ల బీటలు తీసి రు. 2 లక్షల విలువ చేసే గోడవును పూర్తిగా దెబ్బతిన్నదని, ఫ్యాక్టరీ యాజమాన్యం తెలిపింది.

రద్దు మిషను వద్ద లేచిన మంటలవల్ల ఈ ప్రమాదం సంభవించి ఉండవచ్చును అని ఫ్యాక్టరీలో కొందరు చెబుతుండగా, మరి కొందరు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగి వుండవచ్చని అభిప్రాయ పడుతున్నారు.

వార్త తెలియగానే గన్నవరం అగ్నిమాపక దళం వారు మంటలను అదుపులోకి తీసుకురావటానికి ప్రయత్నించగా, పరితం లేనందున విజయవాడ నుండి, అగ్నిమాపక యంత్రాలు వచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి.

కృష్ణాజిల్లా అగ్నిమాపక దళాధ్యక్షులు శ్రీ గోపాల కృష్ణ పర్యవేక్షణలో గన్నవరం ఇన్‌ఛార్జి శ్రీ జాన్, విజయవాడ అగ్నిమాపకదళాధికారి శ్రీ రాధాకృష్ణ మంటలను ఆర్పివేశారు.

గత సంవత్సరం ఇదే ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం సంభవించి రు. 4 లక్షల ఆస్తి నష్టం సంభవించిందని ఫ్యాక్టరీ యాజమాన్యం తెలిపింది.

ప్రమాద స్థలాన్ని బాపులపాడు యం.ఆర్.ఓ. శ్రీ సత్యనారాయణ, మాజీమేరు సి.ఐ. శ్రీ సుకుమార్, హనుమాన్‌జంక్షన్, యస్.ఐ. శ్రీ కృపారావు సందర్శించారు.

ఈ అగ్నిప్రమాదం సంభవించిన వుడు కొందరు కార్మికులకు స్వల్పంగా గాయాలు తగిలాయని కార్మికులు తెలిపారు.

బాబ్రీపై పట్టువిడుపులేని వైఖరి

న్యూఢిల్లీ, జులై 31: బాబ్రీ మసీదు-రామజన్మభూమి వివాదంపై అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని సాధించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు సోమవారం విఘాతం ఏర్పడింది. ఈ వివాదాన్ని పరిష్కరించే కృషిలో భాగంగా దేశ వ్యవహారాల శాఖ సోమవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముస్లిం వర్గాలలో ఒకటి హాజరు కాలేదు.

దేశ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ సుబోధ్‌కాంత్ సహాయ్ ఏర్పాటు చేసిన ఈ సమావేశం ఎటువంటి పురోగతిని సాధించలేకపోయింది. తమ తమ వైఖరులను మార్చుకునేందుకు విశ్వ హిందూ పరిషత్, బాబ్రీ మసీదు ఉద్యమం సమన్వయ కమిటీ నిరాకరించాయి. ఈ రెండు సంస్థలు పట్టు విడుపులేని వైఖరి ప్రదర్శించడంతో సోమవారం జరిగిన చర్చలు విఫలమయ్యాయి. అయితే ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు గాను ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు విశ్వ హిందూ పరిషత్, బాబ్రీ మసీదు ఉద్యమం సమన్వయ కమిటీ సమ్మతించాయి.

తమ కార్యవర్గంలోని కొందరు సభ్యులకే ఈ సమావేశానికి ఆహ్వానాలు పంపడంపట్ల నిరసన మాచకంగా అఖిల భారత బాబ్రీమసీదు కార్యాచరణ సమితి ఈ సమావేశాన్ని బహిష్కరించింది. ఈ సమావేశం జరిపేముందు శ్రీ సహాయతో సవివరమైన చర్చలు జరపాలని తమ కమిటీ సూచించిందని, అలాగే తమ కమిటీ కార్యవర్గ సభ్యులందరినీ ఆహ్వానించాలని కోరినట్లు సమితి కన్వీనర్ శ్రీ ఇమామ్ బుకారీ తెలియజేశారు. అయితే తమ విజ్ఞప్తులకు ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో ఈ సమావేశాన్ని బహిష్కరించినట్లు ఆయన వివరించారు.

అయితే సయ్యద్ షహాబుద్దీన్ నాయకత్వంలో బాబ్రీమసీదు ఉద్యమ సమన్వయ కమిటీ (బి.ఎం.ఎం.సి.సి.) శ్రీ సుబోధ్‌కాంత్ సహాయ్‌తో సుమారు 90 నిముషాలసేపు చర్చలు జరిపి వివాద స్పదస్థలంలో అక్టోబర్ 30వ తేదీనుండి రామ మందిరం నిర్మాణానికి ప్రజలను సేకరించాలనే విశ్వ హిందూ పరిషత్ కార్యాచరణ పథకానికి అడ్డుకట్ట వేయాలని మాచించారు.

సేకరి చర్చలలో ముస్లిం లీగ్ అధ్యక్షుడు శ్రీ ఇబ్రహీం సులేమాన్ సేఠ్, జమైయత్ ఇస్లామి ప్రధాన కార్యదర్శి సయ్యద్ యూసఫ్ శ్రీ కమల్ కజ్మి ప్రభృతులు పాల్గొన్నారు. ప్రభుత్వమే ఈ వివాదానికి రాజీ మాత్రాన్ని రూపొందించి ప్రత్యర్థి వర్గాల పరిశీలనకు పెట్టాలని వారు కోరారు.

మన దేశం స్వాతంత్ర్యం సంపాదించుకునే సమయానికి ఉన్న ప్రార్థనా స్థలాలు, జాతీయ కట్టడాల ప్రతిపత్తిని పరిరక్షించేందుకు ప్రభుత్వం పార్లమెంటులో ఒక బిల్లును ప్రవేశపెట్టాలని వారు కోరారు. భారతీయ జనతాపార్టీ మినహా మిగిలిన ఇతర రాజకీయ పార్టీలన్నీ దానికి సుముఖంగా ఉన్నాయని శ్రీ షహాబుద్దీన్ యు.ఎన్.ఐ.కి తెలియజేశారు. ఈ సమస్యపై ప్రజలను విజ్ఞానవంతులను చేసేందుకు ప్రభుత్వం ఎలక్ట్రానిక్ యంత్రాంగాన్ని ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.

విశ్వ హిందూ పరిషత్ కార్యకలాపాల పట్ల ముస్లింలు ఆందోళన చెందుతున్నారని శ్రీ షహాబుద్దీన్ అన్నారు. మందిర నిర్మాణానికి ప్రజలను సమీకరించేందుకు పరిషత్ తన కార్యకర్తలను దేశం నలుమూలలకు పంపిందని దీనివల్ల సంఘర్షణలు జరిగే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శాంతిభద్రతలను పరిరక్షించేందుకు మత సామరస్యాన్ని నెలకొల్పేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

శ్రీ సహాయ్ జమ్మూకాశ్మీరు షాహి ఇమామ్ శ్రీ సయ్యద్ అబ్దుల్లా బుకారీని కూడా చర్చలకు ఆహ్వానించారు. అయితే తాను ఎటువంటి అధికార, ప్రభుత్వస్థాయి చర్చలలో పాల్గొనలేనని శ్రీ బుకారీ పేర్కొన్నారు.

విశ్వ హిందూ పరిషత్ నాయకులతో కేంద్ర మంత్రి సుమారు రెండున్నర గంటలసేపు చర్చలు జరిపారు. అనేక అంశాలు చర్చకు వచ్చాయి. ఈ వ్యవహారాన్ని శాంతియుతంగా అందరికీ ఆమోదయోగ్య రీతిలో పరిష్కరించేందుకు తమ పూర్తి సహకారాన్ని అందించగలమని పరిషత్ ప్రభుత్వానికి హామీ ఇచ్చిందని పరిషత్ ప్రతినిధి యు.ఎన్.ఐ. కి తెలియజేశారు. అయితే అయోధ్యలో శ్రీరామ మందిరం నిర్మాణానికి అక్టోబర్ 30వ శంకుస్థాపన చేసే కార్యక్రమంలో మాత్రం ఎటువంటి మార్పు చేసేందుకు విశ్వ హిందూ పరిషత్ నిరాకరించింది. "మందిర నిర్మాణం అనుకున్న రీతిలో అనుకున్న తేదీన ప్రారంభం అవుతుంది. ఈ విషయంలో ఎటువంటి రాజీపడే ప్రశ్నేలేదు" అని ఆ ప్రతినిధి వివరించారు.

దేశంలో మత సామరస్యాన్ని, శాంతి భద్రతలను విచ్ఛిన్నం చేయాలనే ఉద్దేశ్యం పరిషత్‌కు లేదని ప్రతినిధి బృందం ప్రభుత్వానికి స్పష్టం చేసింది. నాలుగు దశాబ్దాలుగా రగులుతున్న ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం ఒక మార్గాన్ని రూపొందించాలని పరిషత్ ప్రభుత్వాన్ని కోరింది.

ఎం.సి.సి. సభ్యత్వం రుచించనిగవాస్కర్

లండన్, జులై 31: : లార్డ్స్ క్రికెట్ మైదానంలో తనకు జరిగిన అవమానంపట్ల నిరసన సూచకంగా ఎం.సి.సి.లో గౌరవ జీవిత సభ్యత్వం స్వీకరించేందుకు భారత్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ శ్రీ సునీల్ మనోహర్ గవాస్కర్ నిరాకరించారు.

ప్రస్తుతం జరుగుతున్న భారత్-ఇంగ్లండ్ క్రికెట్ సిరీస్‌కు బ్రిటిష్ టెలివిజన్‌లో ఎక్స్‌పర్ట్ కామెంటరీ ఇచ్చేందుకు శ్రీ గవాస్కర్ ఇక్కడకు వచ్చారు. ఎం.సి.సి. గౌరవ సభ్యత్వం నిరాకరించినట్లుగా వచ్చిన వార్తలపై వ్యాఖ్యానించేందుకు గవాస్కర్ అందుబాటులో లేరు. అయితే ఈ ప్రతిపాదనను గవాస్కర్ త్రోసిపుచ్చినట్లు ఎం. సి.సి. కార్యదర్శి లెఫ్టినెంట్ కర్నల్ జాన్ స్టైప్స్ ధృవీకరించిన విషయాన్ని 'టైమ్స్' పత్రిక ప్రచురించింది.

ఈ ప్రతిపాదనను త్రోసిపుచ్చడానికి గల కారణాలను శ్రీ గవాస్కర్ వివరించలేదని, అయితే కొంతమంది ఎం.సి.సి. పెద్దలు అమర్యాదకర ధోరణికి నిరసనగానే గవాస్కర్ దానిని త్రోసిపుచ్చారని ఆయన స్నేహితులు అభిప్రాయపడుతున్నట్లు ఆ పత్రిక పేర్కొంది.

ఎం.సి.సి. ద్విశత వార్షికోత్సవం సందర్భంగా జరిగిన మ్యాచ్‌లో తాను ఆడుతున్న సమయంలో జరిగిన ఒక సంఘటన, గత వారంలో జరిగిన మరో సంఘటన గవాస్కర్‌కు కోపం తెప్పించినట్లు ఆ పత్రిక తెలియజేసింది.

మ్యాచ్ జరుగుతున్న సమయంలో రెస్ట్ ఆఫ్ ది వరల్డ్ జట్టు తరపున ఆడుతున్న గవాస్కర్ తన జట్టు కోచ్ వద్ద నుండి తన జాకెట్‌ను తీసుకునేందుకు బయటకు వెళ్లారు. అయితే ఆ తరువాత ఎంతగా విజ్ఞప్తి చేసుకున్న గవాస్కర్ తిరిగి మైదానంలోకి అడుగుపెట్టేందుకు అనుమతించలేదు. 18 పరుగులతో బ్యాటింగ్ చేస్తున్న గవాస్కర్‌ను ఆ తరువాత ఎట్టకేలకు అనుమతించారు.

ప్రపంచంలో ఇటువంటి కరిన ప్రవర్తనను తాను ఇంతవరకు చూడలేదని ఎం.సి.సి. పెద్దలు పూర్తిగా సహకార రాహిత్య విధానాన్ని అనుసరించలేదని గవాస్కర్ వ్యాఖ్యానించారు.

సర్వారాయ టెక్స్‌టైల్స్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు

బీచ్‌రోడ్, కాకినాడ-533 007

ప్రకటన:

ఈ దిగువ పేర్కొన్న వాటాదార్లు తమ షేరు సర్టిఫికేట్లు పోయినవనియూ,వాటి స్థానే డూప్లికేట్లు ఇప్పించవలసినదిగా కంపెనీని కోరడమైనది. ఈ ప్రకటన వెలువడిన 21 రోజులలోపల మాకు ఎట్టి అభ్యంతరములు వ్రాతపూర్వకముగా చేరని యెడల "డూప్లికేట్ సర్టిఫికేట్లు" జారీ చేయబడును.

వాటాదారుని పేరు	షేరు నంబర్లు		సర్టిఫికేట్ నంబరు	షేర్ల సంఖ్య
శ్రీ కాకర్లపూడి వెంకట రమణయ్యరాజు	91263	నుండి 92262	126	1000
యండమూరు (ప్రిఫరెన్సు)	211435	నుండి 211521	581	87
శ్రీ మీనవిల్లి మునయ్య	2667	నుండి 2668	93	2
పెదురుపాక	66751	నుండి 67750	63	1000
	217634	నుండి 218193	644	560

సర్వారాయ టెక్స్‌టైల్స్ లిమిటెడ్ కొరకు

కాకినాడ, 25-7-1990

ఎమ్. రామకృష్ణ
కంపెనీ కార్యదర్శి.

శ్రీ వైండా వెంకన్న రామకృష్ణయ్య సత్రం

ద్రాక్షారామ, తూర్పుగోదావరి జిల్లా

టెండరు నోటీసు

యీ దిగువ నుదహరించిన పనులు చేయుటకు సీలువేయబడిన టెండర్లు తేది 13-08 -1990 సాయంకాలము గం. 3-00ల లోపు చేరునట్లుగా కోరబడుచున్నవి. దేవాదాయ-ధర్మాదాయ శాఖలో రిజిష్టరు చేయించుకొన్న కాంట్రాక్టరు మాత్రమే టెండరులు వేయుటకు అర్హులు. అదే రోజు సాయంత్రం గం. 3-30నిముషములకు హాజరు అయిన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును.

వరుస నెంబరు	పని వివరము	అంచనా విలువ రు.లో	ధరావత్తు సొమ్ము రు.లో	షెడ్యూలు రేటు రు.లో	పనివీర్తి చేయు కాలం
1.	శ్రీ వైండా వెంకన్న-రామకృష్ణయ్య సత్రం- ద్రాక్షారామలో దుకాణముల సముదాయము	2,76,000	13,800	100	3నెలలు

టెండరు ఫారము కొరకు దరఖాస్తు చేసుకొను ఆఖరు తేదీ: ది. 8-8-90వ గం. 5-00 వి.లు టెండరు ఫారములు సమర్పించుటకు ఆఖరు తేది ది. 13-8-90వ గం. 3-30 వి.లు. వివరములకు ఆఫీసు పనివేళలందు తెలుసుకొనవచ్చును.

ద్రాక్షారామ, ది. 20-7-90

(సం.) వైండా శ్రీ రామకృష్ణమూర్తి,
వంశపారంపర్య ధర్మకర్త.

పట్టాలిచ్చారు స్థలం స్వాధీనపరచలేదు

యర్రగొండపాలెం, జూలై 31: (నవవార్త): మండల కేంద్రమైన పుల్లలచెరువులో తమకు 1985లో ఇళ్లస్థలాల పట్టాలు యిచ్చారే కాని ఇంతవరకు స్థలం స్వాధీనపర్చలేదని పుల్లలచెరువు పౌరజనులు తెలిపారు.

పట్టాలు మంజూరైనా తమకు ఉండటానికి ఇల్లులేనందువల్ల వరాయి పంచన ఉండవలసి వస్తున్నదని వారు వాపోయారు. ఈ విషయాన్ని పుల్లలచెరువు యం. ఆర్.ఓ. శ్రీ పి. పోలరావు దృష్టికి తీసుకొనిపోగా వదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత ఎవ్వరు ఈ స్థలాల గురించి అడగలేదని, అయినప్పటికి వచ్చేనెల మొదటి వారంలో పుల్లలచెరువు యస్.పి.,బి.సి. కాలనీలోని స్థలాలను పట్టాదారులకు స్వాధీనపరుస్తామని ఎం.ఆర్.ఒ. తెలిపారు.

అదే మండలంలోని వరజాముల తండా గిరిజన గ్రామానికి చెందిన దాదాపు 150 మందికి ఇళ్ళ స్థలాల పట్టాలు ఇవ్వడానికి భూమినర్చే యించామని ఆగస్టు 15న వారికి ఇంటిస్థల పట్టాలు యివ్వగలమని యం.ఆర్.ఒ. శ్రీ పోలారావు తెలిపారు.

మంగోలియాలో కమ్యూనిస్టు పార్టీకే మెజారిటీ

ఉలాన్‌బెటోర్, జూలై 31: సోవియెట్ యూనియన్‌లోని మంగోలియాలో పట్టనవళకు మొట్టమొదటిసారిగా జరిగిన స్వేచ్ఛాయుత ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ మెజారిటీస్థానాలనుగెలుపొందిందని పార్టీ అధ్యక్షుడు మంగళవారం తెలియజేశారు. అయితే ప్రభుత్వంలో చేరమని ప్రతిపక్షాలను తమ పార్టీ అహ్వానిస్తుందని పార్టీ అధ్యక్షుడు గొంబోజవ్ ఒకిర్బాట్ తెలిపారు.

ముత్తర 430 సీట్లలో కమ్యూనిస్టు పార్టీ 70శాతం సీట్లు సాధించింది. కమ్యూనిస్టుపార్టీ ఈ ఎన్నికలలో గెలుస్తుందని ముందుగానే అనుకున్నారు. ప్రతి సీటు కోసం అభ్యర్థులను నిలబెట్టే వ్యవధి కొత్తగా ఏర్పడ్డ ఐదు పార్టీలకు లేనందువల్ల కమ్యూనిస్టుపార్టీ గెలుపు తథ్యమని ముందుగానే అనుకున్నారు.

బెలంకొండవారిపాలెంలో వీర వెంకయ్య భార్య అంకమ్మన్ను, కుటుంబ సభ్యులను శ్రీ కత్తి పద్మారావు పరామర్శిస్తున్న చిత్రం.

జీవించే హక్కు కోసం దళితులసమైక్యపోరాటం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూలై 31 : జీవించే హక్కు కోసం, ఆత్మగౌరవం కాపాడుకొనడం కోసం దళితులంతా సమైక్యంగా పోరాటాలకు ఆయత్తం కావాలని రాష్ట్ర దళిత మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ కత్తి పద్మారావు పేర్కొన్నారు.

బెల్లంకొండవారిపాలెంలో భూస్వాములు దాడిలో చనిపోయిన వీరవెంకయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వచ్చిన అనంతరం మంగళవారం పత్రికలవారితో మాట్లాడుతూ కంకిచర్లవద్ద అరులప్పహత్య చేయబడిన సంఘటన మంచి ఇంకా తెప్పరిల్లకముందే ఇప్పుడీ దాడి జరిగిందని ఆయన అన్నారు.

ఇద్దరు కుట్రదారులతో సహా 10 మంది నిందితులు ఈ కేసులో వున్నారని, వారందరి పైన చర్య తీసుకోవాలని ఆయన కోరారు.

హరిజనులకు, రైతులకు మధ్య ఇప్పుడు సంబంధం లేనందున హరిజనుల జీవనోపాధి కోసం తాత్కాలికంగానైనా ఒక పథకాన్ని చేపట్టాలని ఆయన కోరారు.

మొన్నటి ఎన్నికల్లో ఆ గ్రామ భూస్వాములు, హరిజనులు అంతా కాంగ్రెస్‌ను నమ్మకుండిన వారేనని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీలో కారంచేడు, నీరుకొండ వంటి 8 పెద్ద సంచలనాత్మక సంఘటనలు జరగాయని, దానితో దళితులు ఆపార్టీ ఓటమిలో భాగస్వాములయ్యారని ఆయన అన్నారు.

అయితే కాంగ్రెస్ వచ్చాక చిత్తూరు నగరి కాల్పుల్లో ముగ్గురు చనిపోయారని, భీమవరం గూట్లపాడు గ్రామంలో అనంతపురం కొత్తపూలానాండ్లపల్లిలో హరిజన సజీవ దహనం జరిగిందని గతంలో తెలుగుదేశం పార్టీలో హరిజన అత్యాచారాలను ఖండించేవారయినా వుండేవారని, ఇప్పుడు పాలక పక్షము, ప్రతిపక్షము కూడా మౌనంగా వుంటున్నాయని అన్నారు. అన్నిటికంటే చిత్రం కమ్యూనిస్టు పార్టీలకు కూడా హరిజన అత్యాచారాలు పట్టడంలేదని, అప్పాపురం కాల్పుల్లో ఇద్దరు రైతులు చనిపోగా తెలుగుదేశం ఆందోళనకు మార్క్సిస్టు పార్టీ అండగా నిలిచిందని శ్రీ పద్మారావు ఎద్దేవా చేశారు.

అంబేద్కర్ శతజయంత్యుత్సవాలు ఒక వైపు జరుపుతూ, మరో వైపు దళితులపై దాడులు జరుగుతున్నా పట్టించుకొనేవారు లేకుండా పోతున్నారని ఆయన ఆందోళన వెలిబుచ్చారు.

బెల్లంకొండవారి పాలెంలో 90 హరిజన కుటుంబాలున్నాయని, కొద్దిగా వారిలో కొందరు అర్థికంగా మెరుగు పడతూ వుండటంతో భూస్వాములకు కన్నెర్ర అయిందని శ్రీ పద్మారావు అన్నారు.

ఆ గ్రామానికి బస్సు సౌకర్యం లేదని, ఇప్పుడు కరెంటు కూడా తీసేసారని శ్రీ పద్మారావు చెప్పారు.

మంత్రివర్గ నిర్ణయాలు : ప్రథమ రాష్ట్రపతి భావాలు

న్యూఢిల్లీ, జూలై 31 : ప్రథమైన మంత్రివర్గ నిర్ణయాలను పత్రికలకు వెల్లడించేందుకు ముందుగా రాష్ట్రపతికి తెలియపరచబడాలనీ, గవర్నర్‌లను, రాయబారులను రాజకీయ పార్టీల సమావేశాలకు దూరంగా ఉంచాలనే పద్ధతి ప్రదాయాలను నెలకొల్పుటకు, భారత ప్రప్రథమ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ప్రయత్నం చేశారు.

"డాక్టర్ రాజేంద్రప్రసాద్ : లేఖలు, ముఖ్యపత్రాలు" అనే ప్రచురణ 13 వ సంపుటం ప్రతి ఒకదాన్ని ఇక్కడ సోమవారం వాడు రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్‌కు ఆ ప్రచురణ సంకలనకర్త శ్రీ వాల్మీకి చౌదరి బహూకరించారు.

ఆ సంపుటాలలో తూర్పు పాకిస్తాన్‌నుంచి వచ్చిన శరణార్థుల పునరావాసం గురించీ, భారత అధికార భాషగా హిందీ స్థానం గురించీ తొలి రాష్ట్రపతి ఆవేదన కూడా వ్యక్తం అవుతుంది.

సంపుటం ప్రతిని స్వీకరిస్తూ రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్, తమ ప్రసంగంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ తమ డైరీలో రోజూ ఎంతో వివరంగా అనేక అంశాలు వ్రాస్తూ ఉండేవారని తెలిపారు. 580 పుటలు పైగా ఉన్న ఈ సంపుటం 1950 జూలై నుంచి డిసెంబరు వరకు మధ్య కాలానికి సంబంధించిన విశేషాలతో కూడినది.

1950 జూలై 1 న అప్పటి ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూకు డా. రాజేంద్రప్రసాద్ ఒక లేఖలో, ముఖ్యమైన మంత్రివర్గ నిర్ణయాలను గురించి రాష్ట్రపతికి తెలుసుకొనే హక్కును స్పష్టీకరించారు. "ముఖ్యమైన, అత్యవసర మైన మంత్రివర్గ నిర్ణయాలు పత్రికలకు వెల్లడిచేసే ముందుగా, వాకు తెలియపరచాలని శాశ్వత ఆదేశిక ఉత్తర్వులను జారీచేయాలని నా సూచన" అని వ్రాశారు.

"అట్టి ప్రధానమైన వ్యవహారం ఏదయినా చర్చకు రానున్న పక్షంలో నేను చేయతగిన మార్పులు నివయినా వుంటే, నిర్ణయాలు గైకొనబడుటకు ముందే నేను నా సూచనలు చేయుటకు వీలుగా ఆ సమాచారాన్ని వాకు ముందుగానే తెలియజేయటం కూడా మంచిది" అని కూడా డాక్టర్ ప్రసాద్ ఆ లేఖలో వ్రాశారు.

రాయబారి గానీ, గవర్నర్ గానీ కాంగ్రెస్ సమావేశాలకు హాజరుకావటం సముచితం కాదని కూడా రాజెన్‌బాబు వ్రాశారు. ఈ పదవులను నిర్వహించే వ్యక్తులు అధికార పార్టీకి గానీ, మరే ఇతర పార్టీకి గాని చెందినవారుగా గుర్తించబడకుండా నిరోధించటానికి, కాంగ్రెస్ సమావేశాలకు గవర్నర్‌లు, రాయబారులు హాజరయ్యే పద్ధతిని అపివేయటం యుక్తం అని బాబూ రాజేంద్రప్రసాద్ అందులో చెప్పారు. అప్పటి ఉపప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు వ్రాసిన ఒక లేఖలో ప్రథమ రాష్ట్రపతి, రాజ్యాంగ నిర్దేశానికి అనుగుణంగా, హిందీని, భారతీయ అధికార భాషగా చేయవలసిన ఆవశ్యకతను నొక్కివక్కాణించారు. అయితే దానికి ముందు హిందీ, రాజ్యాంగ, న్యాయ పరిపాలనా నిర్వహణ సంబంధమైన ఆంగ్ల పదజాలానికి ప్రామాణికమైన సమానార్థక పదాలను అభివృద్ధి చేయాలని కూడా సూచించారు.

"ఇతర సివిల్ అధికార్ల విషయంలో నిర్వాటు చేయబడిన రీతిగానే, రాయబారులు కూడా ఏ రాజకీయ పార్టీతోనూ క్రియాశీలకంగా సంబంధం కలిగివుండరాదనే సాంప్రదాయాన్ని ఇప్పటినుంచే నిర్వాటుచేసుకోవటం మంచిదని 1950 ఆగస్టు 26 వ ప్రధాని జవహర్‌లాల్‌కు వ్రాసిన లేఖలో రాజెన్‌బాబు పేర్కొన్నారు.

"ఏ గవర్నరు గానీ, తన వర్యద్వారా, తాను దేశంలో ఒక పలానా రాజకీయ పార్టీకి చెందినట్లుగా అనుబంధం కనబడేట్లు వ్యవహరించరాదు" అని రాజెన్‌బాబు వ్రాశారు. ప్రథమ రాష్ట్రపతి తన స్వవిషయమై కూడా, ఆ రీతిగానే వ్రాశారు. "నేను కాంగ్రెస్ వివాదం నుంచి పూర్తిగా విడిగా ఉంటున్నాను. నా ప్రస్తుత స్థానం (తన పదవి అనటానికి తన స్థానం అని రాజెన్‌బాబు వాడారు) ఏ రాజకీయ పార్టీలోను ఆచరణాత్మకమైన పరిగణనీయమైన అనక్తి కలిగి ఉండటానికి వలనవడదు అని నా అభిప్రాయం" అని పేర్కొన్నారు.

దిగుతున్న రాబిన్‌సన్

పోర్ట్ ఆఫ్ స్పెయిన్, జూలై 31 : హామీ బందీగా పట్టుబడిన తరువాత నాలుగు రోజులు సాగిన నాటకానికి తెరదించటానికి ట్రినిడాడ్ టొబాగో ప్రధాని అర్థర్ ఎన్. ఆర్. రాబిన్‌సన్ అధికార పీఠం నుండి దిగడానికి అంగీకరించారు. ప్రభుత్వ ముస్లిం తీవ్రవాదుల ప్రతినిధులు ఈ విషయం వెల్లడించారు.

పార్లమెంట్‌లో 40 మంది బందీలలో తానూ ఒకడుగా బందీ అయిన రాబిన్‌సన్ నిన్న టెలిఫోన్ ద్వారా మాట్లాడుతూ, అతి కష్టంమీద ఈ ఒప్పందం కుదిరిందన్నారు.

వీలయినంత త్వరలో హామీ బందీలను, తిరుగుబాటుదారులను తరలించడానికి చర్యలు తీసుకోవలసిందిగా రక్షణ దళాధిపతి కల్నల్ జోథియోడోర్‌ను ప్రధానమంత్రి ఆదేశించారు.

ఆ తరువాత తిరుగుబాటుదారుల మధ్యవర్తి లాల్ అబ్దుల్లా టెలిఫోన్‌లో మాట్లాడుతూ, ప్రధాని రాబిన్‌సన్ చెప్పిన దానితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను.

పార్లమెంటు భవనం లోపల నుండే న్యాయ, జాతీయ భద్రతా శాఖ మంత్రి సెట్‌విన్ రిచర్డ్సన్ మాట్లాడుతూ, ఈ ఒప్పందం ప్రకారం శ్రీ రాబిన్‌సన్ వెంటనే రాజీనామా చేయాలనీ, 90 రోజులలోగా ఎన్నికలు జరపాలని తెలియజేశారు.

ముస్లిం తీవ్రవాదులకు ప్రభుత్వం క్షమాభిక్ష ప్రకటించిందన్నారు.

పార్లమెంటు సభ్యులందరూ సురక్షితంగా తిరిగి రావాలన్న షరతుపై ఈ ఒప్పందం కుదిరిందని అధికార ప్రతినిధి చెప్పారు.

బ్రహ్మానందరెడ్డి జన్మదినోత్సవం

నరసరావుపేట, జూలై 31: శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 82వ జన్మదినోత్సవం సందర్భంగా శ్రీ కాసు రాఘవమ్మ బ్రహ్మానందరెడ్డి కళాశాలలో కళాశాల కమిటి సభ్యులు డా. షేక్ పరీద్ అధ్యక్షతన సభ జరిగింది. కళాశాల కమిటి అధ్యక్షులు శ్రీ కాకుమాను సూర్యనారాయణరెడ్డి,, శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజకీయ చరిత్ర ఏ రీతిగ అభివృద్ధి పొందినదో వివరించారు. కళాశాలలో వచ్చే సంవత్సరం నుండి వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టే కృషి వివరించారు.

కళాశాల కమిటి ఉపాధ్యక్షులు శ్రీ యన్. కోటిరెడ్డి, శ్రీ మస్తాన్‌రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సుబ్బారెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ నరసారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు. (వి)

వ్యవసాయరుణాలరద్దు

వినుకొండ, జూలై 31: (నవవార్త): సేద్య గ్రామీణ రుణవిమోచన పథకంక్రింద వినుకొండ మండల స్థాయి బ్యాంకర్ల సంయుక్త కన్వీనర్ తమ పరిధిలోని 5 మండలాలు బొల్లాపల్లి మండలం శంపూరు, శావల్యాపురం, నూజండ్ల, వినుకొండ మండలాలలో 7,051 మంది లబ్దిదారులకు రు. 2,50,70,815లు రుణం రద్దుకాగలదని మండలస్థాయి బ్యాంకర్ల సంయుక్త కన్వీనర్, ఆంధ్రా బ్యాంక్ మేనేజర్ శ్రీ యస్. ధనంజయుడు తెలిపారు.

గుజ్జార్ కుటుంబాలకు ఉగ్రవాదుల బెదిరింపు

జమ్ము, జూలై 31: తమతో పాటు చేరి పేర్పాటువాద కార్యకలాపాలలో పాల్గొనవలసినదిగా కాశ్మీర్ లోయలో గుజ్జార్, బకర్వాల్ కుటుంబాలలోని యువకులను పేర్పాటువాదులు బలవంతపెడుతూ బెదిరిస్తున్నారని తెలియవచ్చింది.

ఇది ఇలా ఉండగా శ్రీనగర్ ప్రాంతంలోని అవ్వారీలో ఘర్షణ పడుతున్న రెండు వర్గాల వారిని చెరగొట్టడానికి రక్షక దళాలు జరిపిన కాల్పులలో ఒక వ్యక్తి మరణించగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

గుజ్జార్, బకర్వాల్ కుటుంబాలను తరిమికొడతామని ఉగ్రవాదులు బెదిరిస్తూ ఉండడంతో కాశ్మీర్ లోయలోని సోపియాన్, గుల్మార్గ్ ప్రాంతాలలో రక్షణ వ్యవస్థను కట్టుదిట్టం చేసారు.

దాదాపు ఐదువందల కుటుంబాలు కాశ్మీరీ పేర్పాటువాదుల దాడులకు గురయ్యారని పోలీసులు తెలిపారు.

పేర్పాటువాదులు ఈ గుజ్జార్, బెకర్వాల్ కుటుంబాల నుండి దాదాపు పదిమంది యువకుల్ని పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో శిక్షణ పొందడానికి రావలసిందిగా వత్తిడి తీసుకువస్తున్నారని తెలిసింది. అంతే కాకుండా తమతో కలిసినవారికి ఒక్కొక్కరికి ఆక్ష రూపాయలు ఇస్తామని కూడా వారు ఆశ చూపుతున్నారు.

ఇది ఇలా వుండగా ఆరుగురు ఉగ్రవాదులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఫరూఖ్ అహ్మద్‌ఖాన్ ఈ కాల్పులలో మరణించగా, ఒక మహిళతో సహా ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.

కలకత్తా మేయర్‌గా ఛటర్జీ ఎన్నిక

కలకత్తా, జూలై 31: గతనెలలో జరిగిన కలకత్తా మునిసిపల్ కార్పోరేషన్ ఎన్నికల అనంతరం జరిగిన మొట్టమొదటి సమావేశంలో సి. పి. ఐ (ఎం) అభ్యర్థి శ్రీ ప్రశాంత్ ఛటర్జీ కలకత్తా మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీ మోనిపన్యాల్ డిప్యూటీ మేయర్‌గానూ, శ్రీ ప్రశాంత్‌దాస్ గుప్త వైస్ చైర్మన్‌గానూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అయితే కాంగ్రెస్ (ఐ) సభ్యులు పదవీ ప్రమాణ స్వీకారం చేసినప్పటికీ మొట్టమొదటి కార్పోరేషన్ సమావేశాన్ని వారు బహిష్కరించారు.

కాశ్మీర్ 'సమస్య' కడతేరనిదే శాంతిలేదట

న్యూఢిల్లీ, జూలై 31: కాశ్మీర్ వివాదం పరిష్కారమయ్యే వరకు దక్షిణాసియాలో శాంతి నెలకొనడం అసాధ్యమని పాకిస్తాన్ ప్రధాని శ్రీమతి బేనజీర్ భుట్టో అన్నారు.

ఉద్రిక్త పరిస్థితులకు కారణమవుతున్న మౌలిక సమస్య పరిష్కారం కానిదే శాంతి స్థాపన సాధ్యం కాదని శ్రీమతి బేనజీర్ బ్రిటన్‌కు చెందిన ఒక స్వతంత్ర టెలివిజన్‌కు యిచ్చిన ఇంటర్వ్యూలో స్పష్టం చేసినట్లు రేడియో పాకిస్తాన్ తెలియజేసింది.

కైరో ఇస్లామిక్ సంఘ విదేశాంగ మంత్రుల సమావేశంలో కాశ్మీర్ సమస్యను ప్రస్తావించే విషయం గురించి ప్రశ్నించగా, దక్షిణాసియాలో ఉద్రిక్త పరిస్థితిని రెచ్చగొట్టే ఉద్దేశ్యం పాకిస్తాన్‌కు లేదన్నారు. ఈ ప్రాంతంలో తాము శాంతిని ఆకాంక్షిస్తున్నామనీ, ఈ ప్రాంతంలోని దేశాలు, ప్రజల అభ్యున్నతికీ, సంక్షేమానికి పాటు పడాలన్నదే తమ ఆశయమని ఆమె అన్నారు.

ఇటీవల భారత్, పాకిస్తాన్ విదేశాంగమంత్రుల చర్చల సరళి ప్రయోజనకరంగా ఉందని, పరస్పరం చర్చలు ప్రారంభమయ్యాయని ఆమె అన్నారు.

అంతర్జాతీయ ఒప్పందాలు, ఐక్యరాజ్యసమితి తీర్మానాలు, సిమ్లా ఒప్పందం ప్రకారం కాశ్మీర్ సమస్యకు పరిష్కారం కనుగొనాలని పాకిస్తాన్ కోరుతున్నదని శ్రీమతి భుట్టో పేర్కొన్నారు.

కాశ్మీర్‌లో హింస పట్ల పాక్ ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. కాశ్మీర్ లోయలో హింస ఎంత తీవ్రంగా ప్రజ్వరిల్లితే, పాకిస్తాన్‌లో అంత తీవ్రంగా ప్రతిస్పందన వుంటోందని ఆమె అన్నారు.

సాంప్రదాయక విరోధానికి ఉభయ దేశాలు స్వస్తిపలికి కాశ్మీర్ సమస్య కారణాలను కనుగొని పరిష్కరించాలని శ్రీ బేనజీర్ సూచించారు.

కండక్టర్‌పై ప్రయాణీకుని దౌర్జన్యం

అవనిగడ్డ, జూలై 31: (నవవార్త): స్థానిక రాష్ట్ర రోడ్డురవాణా సంస్థకు చెందిన బస్ కండక్టరుపై పేకమూరు గ్రామంవద్ద ఒక గుర్తుతెలియని వ్యక్తి దౌర్జన్యం జరిపినందుకు నిరసనగా ఆదివారం ఉదయం నుండి బస్సులు రాకపోకలను సిబ్బంది స్థంభింప చేశారు.

మొన్న రాత్రి అవనిగడ్డనుంచి నాగాయలంక వెళ్లే బస్సు పేకమూరు వద్ద ఆగగా నలుగురు ప్రయాణీకులు బస్ ఎక్కారు. వారిలో ఒక ప్రయాణీకుడు పుట్‌బోర్డు వద్దనేవుండగా వెనక్కి వెళ్లమని చెప్పి టిక్కట్టు తీసుకోమని కండక్టరు శ్రీ పి. సుబ్బారావు అడిగాడట. తన దగ్గర డబ్బులు లేవని తీవ్ర స్వరంతో ఆ ప్రయాణీకుడు జవాబుయిచ్చాడు. అనంతరం కండక్టరు బస్‌ఆపి టిక్కెట్టుకు డబ్బులు లేకపోతే దిగిపొమ్మని అనటంతో ఆగ్రహించిన ప్రయాణీకుడు కండక్టరువద్ద వున్న 'నిప్పర్'ను లాక్కొని పోవడంతో కంటి క్రింది భాగాన బలమైన గాయమైంది. అంతేగాక కండక్టరును కొట్టినట్లు ప్రయాణీకులు తెలిపారు. ఆ సమయంలో బస్సు గాజులవారిపాలెంవద్దకు చేరిందని బస్సు ఆగగానే అక్కడ చెట్టుక్రిందవున్న ముగ్గురు ఆ ప్రయాణీకుని తీసుకొని వెళ్లిపోయారు.

వెళ్లే సమయంలో ఆ ప్రయాణీకుడు కండక్టరుదగ్గర లాక్కొన్న నిప్పర్‌ను నిసరడంతో బస్ ముందు భాగాన వున్న గ్లాసు పగిలిపోయిందట. కాగా వెంటనే పేకమూరు గ్రామంలో పికెట్‌లోవున్న పోలీసులకు ఈ విషయం తెలుపగా వారు అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి కండక్టరును తరలించారు. ఈ విషయం తెలుసుకొన్న స్థానిక మజ్దూర్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఆ గ్రామంవద్దకు వెళ్లగా అప్పటికే ఆ ప్రాంతంలో అనేక బస్సులను కార్మికులు ఆపివేశారు.

కార్మికులకు తగు రక్షణ కల్పించాలంటు నిన్న ఉదయం అవనిగడ్డ పురవీధులలో కార్మికులు ప్రదర్శనలు జరిపారు. అనంతరం ఆర్టీసీ మరియు పోలీసు అధికారులు కార్మిక నాయకులు నిన్న మధ్యాహ్నం వరకు చర్చలు కొనసాగించారు. ఈ నేపథ్యంలో నిందితుడిని పోలీసులు గుర్తించి అరెస్టు చేసే వరకు నాగాయలంక వైపు మాత్రం బస్సులను నడపకుండా మిగిలిన రూట్లలో బస్సులను నడపటానికి యూనియన్ నాయకులు ఒప్పందం కుదుర్చుకొన్న మీదట సాయంత్రం 4 గంటలనుండి బస్సులు బయటకు కదిలాయి. ఇదిలా వుండగా గత శుక్రవారం రాత్రి మాచవరం సమీపంలో కండక్టరు బ్యాగు నుంచి దోపిడీ చేసిన సంఘటనతో సహా గతంలో దాదాపు ఇలాంటి కేసులు అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక స్టేషన్‌లో నమోదై వున్నాయనీ, వీటిని కూడ పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. మజ్దూర్ యూనియన్ నాయకులు శ్రీ మండవ ప్రసాద్, శ్రీ మండలి వెంకటేశ్వరరావు, ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు శ్రీ ఎన్. రామచంద్రరావు ప్రభృతులు ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు.

అంబటి అనుచరుల అరెస్టులలోనాహస్తంలేదు: మండలి బుద్ధప్రసాద్

అవనిగడ్డ, జూలై 31: (నవవార్త) : చల్లపల్లిలో కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ కన్వీనర్ శ్రీ అంబటి బ్రాహ్మణయ్య అనుచరులు మారణాయుధాలు కలిగివుండగా పోలీసులు పట్టుకొన్నప్పటికీ, ఆ మారణాయుధాలను తానే పెట్టించినట్లు చేసిన ప్రకటనలను డి.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ మండలి బుద్ధప్రసాద్ ఆదివారం నాడిక్కడ విలేకరుల సమావేశంలో ఖండించారు.

శనివారం ఉదయం తాను అవనిగడ్డ మండల ప్రజాపరిషత్ అధ్యక్షునితో కలసి బందరు వెళుతుండగా శ్రీ బ్రాహ్మణయ్య అనుచరులతో కిక్కిరిసి వున్నజీపు తమ కారును 2 సార్లు ఢాటువెళ్లిందనీ, అయినా వారే తామ తన డ్రయివర్‌తో ఆ జీపును క్రాస్ చెయ్యవద్దని చెప్పి, చల్లపల్లి వెళ్లి, అక్కడ మండలాధ్యక్షుడు శ్రీ లంకా వెంకటరత్నంను తీసుకొని బందరు వెళ్లామేకానీ చల్లపల్లి పోలీసులకు కానీ, కనీసం తన వెంట వున్న శ్రీ వెంకటరత్నంకు కానీ ఈ జీపు విషయం తెలపలేదని శ్రీ ప్రసాద్ అన్నారు.

బ్రాహ్మణయ్య అరెస్ట్ లాంటివి సహించం

గుంటూరు, జూలై 31: రాష్ట్రంలో గత ఎనిమిది నెలల్లో పెరిగిపోయిన దోపిడీలు, మానభంగాలు, రాజకీయ హత్యలు, నక్సలైట్ల వీర విహారాన్ని అదుపుచేయలేని, పోలీస్ వ్యవస్థ శ్రీ బ్రాహ్మణయ్య లాంటి నాయకులను అక్రమ కేసుల ద్వారా ఇబ్బంది పెట్టుటలో తమ శక్తి సామర్థ్యాలు ప్రదర్శిస్తే సహించేది లేదని తె.దే. జిల్లా కన్వీనర్ డాక్టర్ పెదరత్తయ్య, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు శ్రీ అడపా శివప్రసాదరావు, మున్సిపల్ కౌన్సిల్‌లో ప్రతిపక్ష నాయకులు శ్రీ గుజ్జల శేషిరెడ్డి, తె.దే. నాయకులు డా. వెంకట్రాయుడు, శ్రీ దుగ్గిరాల దానారావు, కౌన్సిలర్‌లు శ్రీ పరిశ్చంద్రరావు, శ్రీ నరసింహారావు, శ్రీమతి వెంకటలక్ష్మి ప్రభృతులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

శ్రీ బ్రాహ్మణయ్య అక్రమ నిర్బంధానికి బాధ్యులపై చర్య తీసుకోవాలంటూ ఇలాంటివి పునరావృతం అయితే తదుపరి పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

పెద్దాపురంలో చోరీ

పెద్దాపురం, జూలై 31: (నవవార్త) పెద్దాపురం శివాలయం వీధిలోని శ్రీ రామా రికార్డింగ్ సెంటర్ షాపులో 22వ తేదీ రాత్రి 10 వేల రూపాయల చోరీ జరిగింది.

ఆ రాత్రి షాపు తలుపులు ఎవరో దొంగలు పగులగొట్టి రికార్డింగ్ చేసుకొనే డెక్ వీడియో కేసెట్లు, తదితర అనేక వస్తువులు పోయాయని, రామా రికార్డింగ్ షాపు పాత్రయిటరు శ్రీ రామారావు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దిగువమానేరు ఎత్తిపోతలతో వేలాది ఎకరాలు సస్యశ్యామలం

హైదరాబాద్, నిజామాబాద్ నియోజకవర్గంలోని పాత కరీంనగర్ జిల్లా తాలూకా మెట్ట ప్రాంతం సాగుకు ఏలుగా దిగువమానేరు ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతల పథకాన్ని అనుమతించాలని ఆ నియోజకవర్గంనుంచి ఇండిపెండెంట్‌గా ఎన్నికైన శ్రీ కె.సాయిరెడ్డి అన్నారు. ఈ ఎత్తిపోతల పథకాన్ని చేపడితే సుమారు 70 వేల ఎకరాల కరీంనగర్ జిల్లా ప్రాంతంలో సాగవుతుందని తెలిపారు. అయితే ప్రపంచ బ్యాంకు పేరుతో అధికారులు కుంటిసాకులు చెపుతున్నారని ఆయన అన్నారు. కేవలం వర్షాకాలంలో మాత్రమే ఈ నీరు ఇవ్వాలని అడుగుతున్నామనీ, దీనితో చెరువులు, కుంటలు నింపుకునేందుకు సౌకర్యం కలుగుతుందని చెప్పారు. ఉదాహరణకు చెప్పవలసివస్తే శ్రీరాం సాగర్ ప్రాజెక్టు నీరు బాన్ వెలాకరుకే నిండిపోయిందనీ, అప్పటమంచి మిగులునీరును వదిలివేస్తున్నారనీ, ఇది పూర్తిగా సముద్రంలోకి పోతున్నదనీ తెలిపారు. ఈ వరదనీరును ఉపయోగించుకునేందుకు ఎత్తిపోతల పథకాలు చేపట్టాలనీ, ఇందువల్ల దవళేశ్వరంవద్ద వరద ప్రమాదం కూడా తప్పుతుందనీ అన్నారు. ఈ ఎత్తిపోతల పథకాన్ని అనుమతిస్తానని గతంలో శ్రీ ఎన్.టి. రామారావు ఎన్నోసార్లు చెప్పారనీ జరగలేదనీ, ప్రస్తుత ప్రభుత్వమైనా ఈ విషయాన్ని పరిశీలించాలని కోరారు.

మెట్ట ప్రాంతంలో వ్యవసాయం పూర్తిగా వాన్లపైనే ఆధారపడి వున్నందువల్ల వ్యవసాయ కనెక్షన్ల సంఖ్యను పెంచాలని చెప్పారు. ప్రస్తుత సంవత్సరంలో కనెక్షన్లకు గాకుండా ట్రాన్స్‌ఫార్మర్ల స్థోమతను మెరుగుపరిచే కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తున్నందువల్ల వ్యవసాయ కనెక్షన్లనీ మంజూరీ చేయలేకపోయినట్లనీ తెలిపారు.

ఆగస్ట్ 15న మత సామరస్య దినం

గుంటూరు, జూలై 31: (నవవార్త) : దేశ సమైక్యత సమగ్రతల పరిరక్షణను కాంక్షిస్తూ సామరస్య దినంగా పాటించాలని అఖిల భారతీయ యువజన సమాఖ్య పిలుపునిచ్చింది.

స్థానిక మల్లయ్య లింగంభవన్‌లో జరిగిన ఎ.ఐ.వై.ఎఫ్. జిల్లా సమావేశానికి జిల్లా అధ్యక్షులు శ్రీ టి.వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు.

ఏ.ఐ.వై.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశ భవితవ్యం అయోమయంగా తయారవుతున్నదని మతోన్మాదులు, మత ఉద్రిక్తతలను రెచ్చగొట్టి లబ్ధిపొందే ప్రయత్నం చేస్తున్నారని, ఈ కుట్రను యువత భగ్నం చేయాలని అన్నారు. మతోన్మాదులను ఒంటరివారిగా చేయాలన్నారు.

పని హక్కు, విద్యా హక్కును రాజ్యాంగ ప్రాథమిక హక్కులలో చేర్చాలని కోరుతూ సెప్టెంబర్ 4, 5 తేదీలలో పార్లమెంట్‌వద్ద ఏ.ఐ.వై.ఎఫ్., ఏ.ఐ.వై.ఎఫ్.లు సంయుక్తంగా ధర్నాలు జరుపనున్నామని, సెప్టెంబర్ 6న ఢిల్లీలో గొప్ప యువజన ప్రదర్శన జరుగనున్నదన్నారు.

జిల్లా కార్యదర్శి శ్రీ పి. సాంబశివరావు, జిల్లాలో పెచ్చరిల్లిపోతున్న కుల తత్వం, గూండాయిజంలను ఎదుర్కోవాలని పిలుపిచ్చారు.

పి. ఇ. టి. పోస్టులు భర్తీ చేయాలి

నగరం, జూలై 31 (నవవార్త): గత 5 సంవత్సరాలుగా భర్తీ చేయని పి. ఇ. టి. పోస్టులను వెంటనే భర్తీ చేయాలని గుంటూరు జిల్లా వెనుకబడిన తరగతులు యువజన సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ కె. వి. యస్. యస్. గౌడ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గత ప్రభుత్వం 1985 నుండి వున్న పోస్టులను భర్తీ చేయకుండా ఆపివేసిందని, ఈ ప్రభుత్వమ